సంపద గత వారంరోజుల్లో ఎన్నెన్నో

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

19-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 138 పేజీలు: 16 వెల: 6.50

'కబుర్ల దేవత'కు కేంద్ర బాలసాహిత్య పురస్కారం 2లో

స్కూళ్లలో హిందీ తప్పనిసరి కాదు: మహారాష్ట్ర 5లో

# రైతులకు లాభసాటిగా కొనుగోళ్లు

## పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి

## హెచ్డీబర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

## మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడచజూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు.

ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును ఎపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సిఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల 3, గుంటూరు2, పలనాడు 1, ప్రకాశం 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సిఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సిఎం ఆదేశించారు.

**ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి..**

పామ్ ఆయిల్‌పై సుంకంతగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జిఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సిఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్ధతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.

రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయంకూడా జరిగినట్టు తెలిపారు. >>2



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

# కేంద్రం నుంచి పూర్తి సాయం

## మంత్రి లోకేష్‌కు హామీ ఇచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

## యేడాది కూటమి పాలన సాధించిన ఫలితాలను వివరించిన మంత్రి

## అమిత్‌షాకు 'యువగళం' పుస్తకం అందజేత

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎపి మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం పలువురు మంత్రులను కలిసారు. అందులో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేష్ వివ >>2



బుధవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రులు

# మడమ తిప్పిన జగన్.. మాట తప్పని లోకేష్

## తల్లికి వందనంతో తల్లుల కళ్లలో వెలుగులు : మంత్రి అనగాని

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మంత్రి నారా లోకేష్ సత్తా చాటుకుని తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించుకున్నారని ఆర్థిక శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల క్యాంపెయిన్‌లో వైస్ జగన్ మోహన్ రెడ్డి, జగన్ సతీమణి భారతి రెడ్డి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పారని అన్నారు. భారతి రెడ్డి వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారిందని, తీరా గెలిచాక ఒక్కరికే ఇచ్చి జగన్ మడమ తిప్పారని అన్నారు. 2024 ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం విద్యా శాఖలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. కీలకమైన ఈ శాఖను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అప్పగించారని అన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు జమ చేసి ఇచ్చిన మాట తప్పకుండా హామీ అమలు చేసి లోకేష్ సత్తా చాటారని అన్నారు.

ఇపుడు రాష్ట్రంలో ప్రతి తల్లి కళ్లలో వెలుగులు నింపిన ఘనత లోకేష్‌కు దక్కుతుందని అన్నారు. దీంతో ఖంగుతిన్న వైఎస్సార్సీ నాయకులు లోకేష్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, అయితే డబ్బులు అందుకున్న తల్లులు వాస్తవాలు తెలుసుకుని కూటమి ప్రభుత్వంకు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు స్వామి, బిసి జనార్ధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐ లవ్ పాకిస్థాన్

## భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపించా..

## మోడీ గొప్పవ్యక్తి.. ఆయనతో చాలా విషయాలు మాట్లాడా : ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ మరోసారి ప్రకటించుకున్నారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయంలేదని ఫోన్‌కాల్‌లో ట్రంప్‌నకు ప్రధాని మోడీ స్పష్టంచేసిన గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అదేవిధంగా ప్రధాని మోడీని అద్భుతమైనవ్యక్తిగా ట్రంప్ కొనియాడారు. 'ఐ లవ్ పాకిస్థాన్.. మోడీ >>2

# యుద్ధానికి సిద్ధంకండి

## ట్రంప్‌ను హెచ్చరించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

## ఇజ్రాయెల్‌పై దాడులు ముమ్మరం చేసిన ఇరాన్, 10 చోట్ల హైపర్ సోనిక్ దాడులు

## అమెరికా జోక్యం చేసుకొంటే నష్టం మరింత తీవ్రం

## ఇరాన్ అంతు చూసేదాకా వదలబోమన్న నెతన్యాహు



ఇజ్రాయెల్ లోని హాఫియా ప్రాంతంలో ఇరాన్ మిసైల్ దాడి జరిపిన దృశ్యం



ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని

**టెహ్రాన్, జూన్ 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి బేషరతుగాలొంగిపోవాలని హెచ్చరికలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఖమేనీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాద జియోనిస్ట్ పాలనకు గట్టి సమాధానం చెప్తామని.. వారి పట్ల కనికరం చూపే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బుధవారం తెల్లవారుజామున ఇరాన్ ఇజ్రాయెల్‌పై రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన కొద్దిసేపటికే ఈ పోస్టు పెట్టడం గమనార్హం. ఇజ్రాయెల్‌తో కలిసి టెహ్రాన్ అణుకేంద్రాలపై దాడులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ అధికారి ఇప్పటికే ఉప్పందించారు. టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ ప్రకారం.. మంటపోస్టులో పార్సీ భాషలో 'యుద్ధం ప్రారంభమైంది' అని ఖమేనీ పోస్టుచేశాడు. దానితోపాటు ఖైబర్ చారిత్రాత్మక యుద్ధాన్ని సూచిస్తూ కోటద్వారంలోకి కత్తితోప్రవేశించే వ్యక్తి చిత్రం కూడా ఉంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఆరోరోజుకూడా భీకరపోరు కొనసాగుతోంది.

**రెచ్చిపోయిన ఇరాన్.. 10 చోట్ల హైపర్‌సోనిక్ దాడులు..**

ట్రంప్ కఠిన హెచ్చరికల తర్వాత ఇరాన్ ఇజ్రాయెల్‌లో 10 చోట్ల హైపర్ సోనిక్ క్షిపణులతో దాడులకుతెగబడింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) తాజా దాడిని ఒక ప్రకటనలో ధ్రువీకరించడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బుధవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌లోని 10 లక్ష్యాలపై ఫతాహ్-1 హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు ఐఆర్‌జిసి ధ్రువీకరించింది. 'ఆపరేషన్ హానెస్ట్ ప్రామిస్ 3'లో 11వ దశ కొనసాగుతోందని ప్రభుత్వ టివి చానల్ ద్వారా వెల్లడించింది. ఆక్రమిత భూభాగాల గగనతలంపై పూర్తి నియంత్రణ సాధించామని ప్రకటించుకుంది. యుద్ధం మొదలైందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రకటన తర్వాత టెహ్రాన్ ఈ దాడులు నిర్వహించింది. కాగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు ప్రణాళికలు రచిస్తోంది. ఇరాన్ మీడియా ప్రకారం.. ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలోని ఖోజిర్ >>2

# విజయవాడకు చెవిరెడ్డి

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిమద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన వైఎస్సార్సీ నేత చెవిరెడి భాస్కరరెడ్డిని సిట్ అధికారులు విజయవాడకు తీసుకొచ్చారు. బెంగుళూరులో మంగళవారం ఆయన్ను అరెస్ట్ చేసారు. విజయవాడ సిట్ కార్యాలయంలో విచారణ అనంతరం ఎసిబి కోర్టులో హాజరు పర్చనున్నారు. చెవిరెడ్డితో పాటు అరెస్ట్ అయిన సన్నిహితుడు వెంకటేష్‌నాయుడిని కూడ నగరానికి తీసుకువచ్చారు. వైఎస్సార్సీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసుపై సిట్ అధికారులు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుండి కొల్లగొట్టిన సొత్తులో కొంత మొత్తాన్ని >>2

# 17 మంది ఖైదీల విడుదలకు ఆదేశం

**విజయవాడ.జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కల్గిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కల్గిన ఖైదీల జాబితా రూపొందించింది. దాన్ని హోంశాఖ పరిశీలన అనంతరం మంత్రి వర్గం ఆమోదం తెలి >>2

# మరో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేతలు రవి, అరుణ, అంజు హతం



మృతిచెందిన గాజర్ల రవి (ఫైల్)

**చర్ల ,జూన్ 18, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని దేశవ్యాప్తంగా ఒక వైపు నిరసనలు వెల్లువెత్తుతున్న క్రమంలో మరో వైపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టులు ఈ నెల 20న ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులకు మరో బిగ్‌షాక్ తగిలింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని మారేడుమిల్లి మండలంలోని కింటుకూరు అటవి ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ ఉదయ్ (బిరుసు) స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు (ఏఓబి) సభ్యురాలు కేంద్రకమిటీ కమిటి సభ్యుడు చలపతి భార్య వెంకట లక్ష్మీ చైతన్య ఆలియాస్ అరుణ(రూపే)తో పాటు మరో దళ సభ్యురాలు అంజులు మృతిచెందారు. మారేడుమిల్లి అటవిప్రాంతంలోని కొండ మెదలు చింతకూరు కొయ్యలగూడెం అటవి ప్రాంతంలో మావోయిస్టులు

### బంద్ నేపథ్యంలో అలజడి

సంచరి స్తున్నారన్న సమాచారంతో రంపచోడవరం పోలీసులు గ్రేహాండ్స్ బలగాలు సంయుక్తంగా కూబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో ఇద్దరు అగ్రనేతలతోపాటు మరో దళ సభ్యురాలు మృతిచెందారు. ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో మూడు ఎకె47 రైఫిల్స్‌తోపాటు మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.. మృతదేహాలను రంపచోడవరం వైద్యశాలకు తరలించనున్నారు..

**గాజర్ల రవి..శాంతి చర్చల్లో కీలక నేత**

గాజర్ల రవి ఆలియాస్ గణేష్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం ఆయనపై 25 లక్షల రూపాయల రివార్డు ఉంది. నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఉండి అంచెలంచెలుగా >>2

# అమరావతిలో మరో రెండు కీలక ప్రాజెక్టులు

## కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఉమ్మడి సెక్రటేరియట్

## రూ.2787 కోట్లతో నిర్మించేందుకు కేంద్రం ఆమోదం

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో రెండు కీలకమైన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కోసం ఉమ్మడి కేంద్ర సచివాలయం, అక్కడ పనిచేసే ఉద్యోగులకు గృహసముదాయం నిర్మించాలని నిర్ణయించింది. ఈ రెండు ప్రాజెక్టులను రూ.2,787 కోట్లతో చేపట్టనుంది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ 'ఎక్స్'వేదికగా వెల్లడించారు. వీటిలో ఉమ్మడి కేంద్ర సచివాలయా నికి ( కామన్ సెంట్రల్ సెక్రటేరియట్)కి రూ.1,458 కోట్లు, ఉద్యోగుల నివాస >>2

# రాష్ట్రంలో ఉన్నది రెడ్‌బుక్ రాజ్యాంగమే

## నాగమల్లేశ్వరరావు కుటుంబానికి ఏం సమాధానం చెబుతారు?

## సిఎం చంద్రబాబుకు జగన్ ప్రశ్న



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** రాష్ట్రంలో రోజురోజుకీ దారుణమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, మాజీ సిఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈమేరకు నాగమల్లేశ్వరరావు కుటుంబా నికి జరిగిన అన్యాయమే తార్కాణం అని అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటించారు. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు ఘటనను ప్రస్తావించారు. తొలుత, నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోఅభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదన్నారు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం మాత్రమే నడుస్తోందని అన్నారు. ఇందుకు నిదర్శనమే అనటానికి ఆంక్షలుమచ్చుతునక అని >>2

# జగన్ పర్యటనలో అపశ్రుతి


## కాన్వాయ్‌లో అనుమతికి మించి వాహనాలు

## వాహనం ఢీకొని ఒకరి మృతి

2లో

19-6pg2exHMNWJQE.qxd:19-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయిన దృశ్యం

# కేంద్రం నుంచి పూర్తి సాయం

>> రించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఎపిని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.

**ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ తో మంత్రి లోకేష్ భేటీ!**

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌తో మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి ఉపరాష్ట్రపతి ధన్కడ్ స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై ధన్కడ్ వాకబుచేయగా, రూ.64వేల కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించామని, పనులు వేగంగా పూర్తిచేస్తామని లోకేష్ చెప్పారు. ఈనెల 21వతేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమంతో చరిత్ర సృష్టించబోతోందని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని తాను ఎంచుకున్నానని లోకేష్ చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకొని పోరాడానని ధన్కడ్ అన్నారు. ఈ సందర్భంగా 226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఉపరాష్ట్రపతికి అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను ఉపరాష్ట్రపతి ధన్కడ్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, కేశినేని చిన్ని, పెమ్మసాని చంద్రశేఖర్, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్, శబరి పాల్గొన్నారు.

**కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో లోకేష్ భేటీ**

పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలకు లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఎపిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటిలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఎపికి వస్తున్నాను.

జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేష్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

# లాభసాటిగా కొనుగోళ్లు

>> ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సిఎం సూచించారు. 365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని, అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> ఎదిగి కేంద్రకమిటీ సభ్యుడిగా ఎఒబి కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నారు.వైస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత 2004 అక్టోబర్ నెలలో జరిగిన శాంతిచర్చల్లో రవి కీలకపాత్ర పోషించారు.గణేష్ సోదరులు అశోక్ సారయ్యలు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసారు.సారయ్య గతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా అశోక్ పోలీసులకు లొంగిపోయాడు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా పనిచేస్తున్నట్లు తెలిసింది. గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది..

**ముగిసిన అరుణ శకం..**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి భార్య అరుణ.ఈమెది విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవాణిపాలెం గ్రామానికి చెందినది. నాలుగు దశాబ్దాల ఉద్యమంలో అనేక ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నది.తిరుపతి అలిపిరి ఘాట్ రోడ్డులో అప్పటి ఇప్పటి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై జరిగిన దాడి ఘటనలో విశాఖ జిల్లా మాజీ ఎంఎల్ ఏ కొలారి సర్వేశ్వరరావు పాటు అనేక ఎన్‌కౌంటర్లలో ఈమె ప్రమేయం ఉన్నట్లు చెబుతారు. మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలి ఎఒబి కమిటీ మెంబర్ ప్రస్తుతం పనిచేస్తుంది. అరుణ భర్త మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి జనవరి 20న చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. భర్త మృతిచెందిన ఐదునెలలకే అరుణ మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ మృతిచెందడం గమనార్హం..

# ఐ లవ్ పాకిస్థాన్

>> అద్భుతమైన వ్యక్తి. మంగళవారం రాత్రి ఆయనతో మాట్లాడాను. మేం భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోబోతున్నాం. పాకిస్థాన్-భారత్‌ల మధ్య యుద్ధాన్ని ఆపింది నేనే. పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ చాలా ప్రభావవంతమైన వ్యక్తి. పాకిస్థాన్ వైపు నుంచి మునీర్, భారత్ తరఫున మోడీ తదితరులు యుద్ధానికి తెరదించేందుకు చొరవ చూపారు. రెండు ప్రధాన అణ్వస్త్ర దేశాల మధ్య యుద్ధాన్ని ఆపాను' అని మీడియాతో ట్రంప్ పేర్కొన్నారు.

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తానే ఆపానంటూ ట్రంప్ పదేపదే చెబుతున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేశాయి. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ తొలిసారిగా దీనిపై స్పందించారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడికి ప్రధాని మోడీ స్పష్టంగా చెప్పినట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

# చెవిరెడ్డి

>> గత ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు చేరవేసినట్లు దర్యాప్తులో సిట్ గుర్తించింది.ఈ వ్యవహారంలో కర్త,కర్మ,క్రియగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి వ్యవహరించారు. ఈ ముడుపుల సొమ్మును కలెక్షన్ పాయింట్లకు చేరవేయడంలో ఆయన బాల్యమిత్రుడు,సన్నిహితుడు వెంకటేష్ నాయుడు కీలకపాత్ర పోషించినట్లు తేల్చింది.వీరిద్దరూ బెంగుళూరు నుండి శ్రీలంకకు పారిపోతుండగా విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు మంగళవారం ఉదయం అడ్డుకున్నారు. చెవిరెడ్డి, వెంకటేష్ నాయుడుపై లుకౌట్ సర్క్యులర్‌లు ఉండటంతో వారిద్దరినీ అక్కడే నిర్బంధించి ఆ సమాచారాన్ని సిట్ అధికారులకు తెలిపారు.సిట్ బృందాలు బెంగుళూరు వెళ్ళి మగంగళారి రాత్రి వారిద్దరినీ అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌తో మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన నిందితుల సంఖ్య తొమ్మిదికి చేరింది

# విడుదలకు ఆదేశం

>> పింది. 2025 ఫిబ్రవరి 1 వరకు నిర్ణీత కాలంలో శిక్ష అనుభవిస్తోన్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. జీవిత ఖైదీల మిగిలిన శిక్షను షరతులకు లోబడి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో తెలిపింది. ఖైదీల ముందస్తు విడుదలకు రూ. 50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని షరతు విధించింది. విడుదలైన తర్వాత ఖైదీలు శిక్ష పూర్తయ్యే వరకు పోలీస్ స్టేషన్ ముందు హాజరు కావాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. 3 నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరుకావాలని నిర్దేశించింది. విడుదలైన ఖైదీలు ఏదేని క్రిమినల్ నేరానికి పాల్పడితే తిరిగి అరెస్టు చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం తెలిపింది.

# పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు 30కి పూర్తి: మంత్రి నిమ్మల

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించి పనులను జూన్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకోవడం జరిగిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టులు సలహాదారు ఎమ్. వెంకటేశ్వర రావు, ఇఎన్‌సి నరసింహ మూర్తితో కలిసి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతిపై మంత్రి సమీక్షించడం జరిగిందని తెలిపారు. మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా జూన్ 30 కి నాటికి నీరు అందించాలని ఉద్దేశ్యంతో అందుకు అనుగుణంగా షెడ్యూల్ నిర్ణయించడం జరిగిందన్నారు. ఎనిమిది ప్యాకేజీలతో కూడిన పనులను వేగవంతం చేసే క్రమంలో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా ప్యాజీలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పనుల పురోగతి పై ప్యాకేజీ కింద వివిధ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులు పురోగతి, ప్రస్తుత యదార్ధ స్థితి పై సమీక్షించినట్లు వివరించారు.. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లో వెనుకబడిన ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరణ కోరాలని ఆదేశించామన్నారు. ఇప్పటికే ఆమేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలియ చేయగా, ఏ విధమైన వివరణ కోరడం జరిగింది వాటిని అందచెయ్యాలన్నారు. ఆయా ప్యాకేజీ కింద పనులు చేపట్టడం లో నిర్లక్ష్య వైఖరి ఉంటే, రొటీన్ పద్ధతిలో వివరణ కోరడం సముచితం కాదని తెలిపారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి చెయ్యడం కోసం 20 రోజుల సమయం ఉందని, ఈ 20 రోజులు అత్యంత కీలకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి, నీరు విడుదల చేయాలని లక్ష్యం తో ఉందని, మీరు దృష్టి పెట్టి, సంకల్పంతో ముందుకు అడుగులు వేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మంత్రి తెలిపారు. నిధులు మంజూరు విషయంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారుపోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై అప్డేట్: సమాచారం ఉండాలన్నారు.ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి తెలిపారు.

# 'కబుర్ల దేవత'కు కేంద్ర బాలసాహిత్య పురస్కారం

## సాహిత్య యువ పురస్కారానికి మైరావణ నవల ఎంపిక

**న్యూఢిల్లీ, జూన్ 18:** బాల సాహిత్య, యువ పురస్కారాలను కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించింది. 24 భాషల్లో ఉత్తమ రచనలను ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. తెలుగు భాషకు సంబంధించి గంగిశెట్టి శివ కుమార్ రచించిన 'కబుర్ల దేవత' పుస్తకానికి కేంద్ర బాల సాహిత్య పురస్కారం లభించింది. సాహిత్య యువ పురస్కారానికి ప్రసాద్ సూరి రచించిన మైరావణ నవలఎంపికైంది. భారతీయ భాషల్లో సాహిత్య రంగంలో పలు పుస్తకాలను ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు జ్యూరీ సభ్యులు సిఫారసు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ నేతృత్వంలోని సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు అవార్డు గ్రహీల వివరాలు వెల్లడించింది. ఈ యేడాది డోగ్రీ భాషకు సంబంధించి యువ పురస్కారాన్ని ప్రకటించలేదు.

### వారం - వర్జ్యం

తేది : 19-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
అష్టమి ఉ.11.52
ఉత్తరాభాద్ర రా.11.14
వర్జ్యం ఉ.10.28-11.57
దు.ఉ.9.58-10.50, 2) మ.3.13-4.05
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం:** అనుకోని ఉద్యోగ, విద్యావకాశాలు లభిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ముఖ్యమైన కార్యక్రమాలు నజావుగా పూర్తిచేస్తారు. ఆర్థిక ఇబ్బందులనుండి బయటపడతారు.

**సింహం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. స్వల్ప ధనలాభం.

**కన్య :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**తుల:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వస్తులాభం.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మకరం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**కుంభం :** వివాదాలకు దూరంగా వుండండి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మీనం :** సన్నిహితులను కలిసి మంచి, చెడు పంచుకుంటారు. వృత్తి-వ్యాపారాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మాజీ మంత్రి కాకాణిని వెంటాడుతున్న కోర్టు కేసులు

**నెల్లూరు క్రైమ్, జూన్ 18, ప్రభాతవార్త:** మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కోర్టు కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ ఊరట మాత్రం లభించడంలేదు. తాజాగా బుధవారం ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి సంతకం ఫోర్జరీ చేసి గ్రావెల్ మట్టిని తరలించిన కేసులో 14 రోజులు రిమాండ్ విధిస్తూ జిల్లా రెండవ అదనపు మేజిస్ట్రేట్ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వేపల్లి రిజర్వాయర్‌లో అక్రమ గ్రావెల్ తరలింపులో కాకాణి ఏ 2గా ఉన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జూలై 2వ తేది వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశించారు. అనంతరం కాకాణిని పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. అంతక్రితం ఎస్సీ, ఎస్టీ కేసులో కాకాణి బెయిల్ ఫిటిషన్ విచారణను ఈనెల 20కి ఎస్సీ,ఎస్టీ న్యాయస్థానం వాయిదా వేసింది.

# దౌత్యవేత్తల పునర్నియామకానికి భారత్-కెనడా అంగీకారం

**టొరంటో, జూన్ 18:** నిజ్జర్ హత్యతో దెబ్బతిన్న భారత్-కెనడా మధ్య సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. గత రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇటీవలే కెనడా ఎన్నికల్లో అధికార మార్పు జరగడం.. తాజాగా ప్రధాని మోడీ కెనడా పర్యటనతో మొత్తం మారిపోయింది. ట్రూడో పాలనలో తెగిపోయిన సంబంధాలు ఇప్పుడు మళ్లీ బలపడుతున్నాయి. రెండు దేశాల మధ్య పూర్తి దౌత్య సేవలను తిరిగి ప్రారంభించడానికి ఇరు దేశాలు తాజాగా అంగీకారానికి వచ్చాయి. కెనడాలో జరుగుతున్న జి-7 శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీతో మోడీ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి సంబంధించిన కీలక అంశాలపై ఇరువురూ చర్చించారు.

# జగన్ పర్యటనలో అపశ్రుతి

## కాన్వాయ్‌లో అనుమతికి మించి వాహనాలు

## వాహనం ఢీకొని ఒకరు మృతి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మాజీ సిఎం వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా ఉదయం 9.30 గంటల ప్రాంతంలో 30 నుంచి 35 వాహనాలు కాన్వాయ్ వాహనాలతోపాటు తాడేపల్లి నుంచి బయలుదేరటం జరిగిందని, రెండు రూట్లలో ప్రజలున్నారని, అదే సమయంలో వివిధ ప్రాంతాల నుంచి కాన్వాయ్‌లోకి మరిన్ని వాహనాలు వచ్చాయని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ క్రమంలోనే ఏటుకూరు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరిగిన సంఘటనలో వెంళాయపాలెం, నల్లపాడుకు చెందిన చెల్లి శ్రీనియానాయక్ అనే వ్యక్తి మృతిచెందటం జరిగిందని తెలిపారు. ఎపి 26సి 0001 వాహనం.. ఇది కాన్వాయ్ వాహనం కాదని తెలిపారు. ఇది కేవలం ప్రైవేటు వాహనం అని తెలిపారు. దానికి తగిలి కిందకు పడిపోవటం జరిగిందన్నారు. ఎవరూ పట్టించుకోవటం జరగలేదన్నారు. ఆ తర్వాత హైవే పెట్రోలింగ్ పోలీసులు ఎఎస్ఐ రాజశేఖర్ 108కి ఫోన్ చేయటం జరిగిందన్నారు. క్షతగాత్రుడిని అంబులెన్స్‌ద్వారా గుంటూరు జిజిహెచ్‌కు తరలించటం జరిగిందని తెలిపారు. దీంతో మాజీ సిఎంజగన్ సత్తెనపల్లి పర్యటన కార్యక్రమానికి కాన్వాయ్ వాహనంతో పాటు మరో 3 వాహనాలను అనుమతించటం జరిగిందని తెలిపారు. అయితే మరో 25 నుంచి 30 వాహనాలు కలవటం, ప్రజాసమ్మూహం విపరీతంగా రావటం వలనే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై వారు ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అమరావతిలో మరో రెండు కీలక ప్రాజెక్టులు

>> సముదాయానికి (జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామిడేషన్)కి రూ.1,329 కోట్లు చెల్లించనుంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ చేసిన ఈ ప్రతిపాదనలకు ఆర్థిక శాఖ ఆమోదముద్ర వేసి,ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు ప్రాజెక్టులను కేంద్ర ప్రజాపనుల విభాగం(సిపిడబ్ల్యూడీ) చేపడుతుంది. ఉమ్మడి కేంద్ర సచివాలయ నిర్మాణం కోసం 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రాజధానిలో సిపిడబ్ల్యూడీకి 22.53 ఎకరాలు కేటాయించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఎజిసి) పరిధిలో 5.53 ఎకరాలు,దానికి వెలుపల 17 ఎకరాలు ఇచ్చింది. ఆ తర్వాత అధికారం లోకి వచ్చిన వైఎస్సార్సీ అమరావతిపై కక్షగట్టి ఎక్కడి పనులు అక్కడే నిలిపివేసింది. ఒక పక్క జగన్ ప్రభుత్వం మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు దిగడంతో పాటు దాన్ని సవాల్ చేస్తూ కోర్టులో కేసులు నడుస్తుండటంతో అమరావతిలో నిర్మాణాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కూడ ముందుకు రాలేదు. 2024లో రాష్ట్రంలో కూటమి అధికారం లోకి వచ్చినప్పటి నుంచి తిరిగి ఆ రెండు ప్రాజెక్టుల్ని పట్టాలెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ వచ్చింది. రాజధానిలో భూ కేటాయింపుల సమీక్ష కోసం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సైతం సిపిడబ్ల్యూడీకి 22.53 ఎకరాల కేటాయింపునకు మళ్లీ ఆమోదముద్ర వేసింది. ఇది వరకు కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధానిలో విడివిడిగా స్థలాలు కేటాయించగా,ఇప్పుడు వాటిని రద్దు చేసి,కేంద్ర ప్రభుత్వ విభాగాల కార్యాలయాలన్నింటినీ ఒకే ప్రాంగణం లోకి తెచ్చేలా ఉమ్మడి సెక్రటేరియట్ నిర్మాణం చేపట్టనున్నారు. దీనిపై ఈ ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి విన్నవించారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి పెమ్మసాని వీటి గురించి చర్చిస్తూ వచ్చారు. అన్ని ప్రక్రియలు పూర్తయి ఈ రెండు ప్రాజెక్టులకు అవసరమైన నిధులు సమకూర్చడానికి ఆర్థిక శాఖ మంగళవారం ఆమోదముద్ర వేసింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను మనోహర్‌లాల్ ఖట్టర్ పెమ్మసానికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మనోహర్‌లాల్ ఖట్టర్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రంలో ఉన్నది రెడ్‌బుక్ రాజ్యాంగమే

>> అన్నారు. నాగమల్లేశ్వరరావు రెంటపాళ్ల ఉపసర్పంచ్ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున టిడిపి, జనసేన నేతల తప్పుడు ఆరోపణలతో నాగమల్లేశ్వరరావును పిఎస్‌కు తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ ఘోరంగా అవమానించారని తెలిపారు. టిడిపికి అనుకూల ఫలితాలు రావటంతో నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేశారన్నారు. ఊరు విడిచిపోవాలని ఆయన్ని వేధించారని జగన్ తెలిపారు. లేకుంటే రౌడీ షీట్ తెరుస్తామని ఏకంగా సిఐ బెదిరించారని అన్నారు. జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును విడిచిపెట్టారని, ఆయన సరాసరి గుంటూరులోని తన సోదరుని ఇంటికి వెళ్లటం జరిగిందన్నారు. అక్కడ నుంచి తన తండ్రికి ఫోన్ చేసి పోలీసులు బెదిరించిన తీరును నాగమల్లేశ్వరరావు వివరించారని అన్నారు. పోలీసుల తీరుతోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, తన కొడుకుని కాపాడుకోవటానికి వెంకటేశ్వర్లు తీవ్రంగా యత్నించారని, అయినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇదిలా ఉండగా నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. ఇందుకు సిఎం చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? అంటూ జగన్ నిలదీశారు.

**కమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం:**

రాష్ట్రంలో కొందరు పోలీసులు కుల ఉన్మాదంతో పనిచేస్తున్నారని మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. కమ్మవారు కేవలం చంద్రబాబుకి ఊడిగం చేయటానికి పుట్టారా? అని జగన్ ప్రశ్నించారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. స్థానిక డిఎస్పీ హనుమంతరావు కుల ఉన్మాది అని, కమ్మ పుట్టుక ఎందుకు పుట్టావంటూ లక్ష్మీనారాయణ అనే కార్యకర్తను ఆయన అవమానించారన్నారు. అది భరించలేక సెల్ఫీ వీడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. సిఎం, ఆయన కుమారుడు ఎలాంటి రాజకీయాలు చేస్తున్నారో ఆ వీడియోలో చెప్పారన్నారు. చంద్రబాబూ.. మీకు ఊడిగం చేయటానికి కమ్మవారు పుట్టారా? అని ప్రశ్నించారు.

# యుద్ధానికి సిద్ధంకండి

>> క్షిపణి ఉత్పత్తి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఈ కేంద్రం ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి అత్యంత అవసరమైంది. 2024లో కూడా ఇజ్రాయెల్ దీనిపై దాడి చేసింది.

**లొంగిపోయే ప్రసక్తే లేదు: ఖమేనీ**

తమపై దాడిచేసి ఇజ్రాయెల్ భారీ తప్పిదం చేసిందని, అందుకు శిక్ష తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల వేళ విడియో సందేశం చేసిన ఆయన.. ఇరాన్ లొంగిపోదనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఉద్దేశిస్తూ.. అటువంటి బెదిరింపులకు భయపడమనే విషయం ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. అంతేకాదు అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయం అమెరికన్లు తెలుసుకోవాలన్నారు. ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న పోరులో అమెరికా జోక్యం చేసుకుంటే అది పశ్చిమాసియాలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి కూడా హెచ్చరించారు.

**ఇరాన్‌లో 1,100 లక్ష్యలను ధ్వంసం చేశాం : ఇజ్రాయెల్**

ఇరాన్ అణు ముప్పును తాము ఓ వ్యూహం ప్రకారం అణచివేస్తున్నామని ఇజ్రాయెల్ సాయుధ దళాలు తెలిపాయి. ఇప్పటికే తమ వాయుసేన ఆ దేశంలోని 1,100 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ పేర్కొన్నారు. 'మేము ఓ పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణు ముప్పును నాశనం చేస్తున్నాం. మేము చేసే దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. ఫలితంగా వారి బాలిస్టిక్ క్షిపణులు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి' అని పేర్కొన్నారు. దాడులకు సంబంధించిన విడియోలను కూడా ఇజ్రాయెల్ దళాలు షేర్ చేశాయి. ఇజ్రాయెల్ వాయుసేన విమానాలు గత శుక్రవారం నుంచి ఇరాన్‌పై దాడులు నిర్వహిస్తున్నాయి. పశ్చిమ ఇరాన్, టెహ్రాన్ గగనతలంపై తాము పూర్తిగా పట్టు సాధించినట్లు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 70 ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలను ధ్వంసం చేసినట్లు చెబుతోంది. మరోవైపు ఐడిఎఫ్‌కు చెందిన ఓ భారీ డ్రోన్‌ను కూల్చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ కూడా ధ్రువీకరించింది. ఇరాన్ సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడులతో టెహ్రాన్‌లోని పలు కీలక ప్రాంతాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. తాజాగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇరాన్‌లో 585 మంది మృతి చెందినట్లు మానవహక్కుల సంఘాలు తెలిపాయి. దాదాపు 1,326 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. మృతుల్లో 239 మంది టెహ్రాన్ పౌరులు, 126 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం.

# పన్ను వసూళ్లలో వేధింపులు వద్దు

## - వ్యవస్థలో లొసుగులు వాడుకుని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

**విజయవాడ జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వ్యాపారం చేసి పన్నులు ఎగవేద్దామని అనుకుంటే ఇక కుదరదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్నుల ఎగవేతకు దారులు మూసేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవస్థలో లొసుగులను వాడుకుని ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు రెవెన్యూ టార్గెట్లుకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. అదే సమయంలో పన్ను వసూళ్లలో వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లకు సంబంధించి వారిలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పన్ను చెల్లింపులకు సంబంధించి 2017 నుంచి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సీఎం సూచించారు. ఎగవేత దారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా చేస్తామని సీఎం చెప్పారు. ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం కావటమే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమన్నారు. మరోవైపు 20 2526 ఆర్థిక సంవత్సరానికి రూ.1.24 లక్షల కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఆదాయాన్ని పెంచుకోగలిగితే అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత చేయగలుగుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ, సహా వాణిజ్య పన్నుల వసూళ్లకు సంబంధించి ఆయా జిల్లాల జాయింట్ కమిషనర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. పన్ను వసూళ్లలో మెరుగైన ఫలితాలు సాధించటంపై చిత్తూరు, కర్నూలు, కాకినాడ, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్లను సీఎం అభినందించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తేనే సమస్యలు తొలగుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రక్రియ జరగకపోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శాశ్వతంగా ఇబ్బందుల్లో పడుతుందని చెప్పారు. విశాఖ, విజయవాడ లాంటి నగరాల నుంచి రాష్ట్ర ఆదాయానికి తోడ్పడేలా రెవెన్యూ ఆర్జన పెరిగేలా చూడాలని చంద్రబాబు సూచించారు. గతేడాదితో పోలిస్తే రెవెన్యూ వసూళ్ల పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో 2025 ఏప్రిల్ నెలలో రూ. 906.12 కోట్లు, మే నెలలో రూ.916 కోట్ల మేర వసూళ్లు అయ్యాయని అధికారులు వివరించారు. గతేడాది ఇదే సమయానికి ఏప్రిల్ నెలలో రూ. 663.29 కోట్లు, మే నెలలో రూ.583 కోట్ల మేర ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జీఎస్టీ, వాణిజ్య పన్నుల రాబడి 5.71 శాతం మేర పెరిగాయని స్పష్టం చేశారు. జీఎస్టీ, వాణిజ్య పన్నులకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 43,020 కోట్ల మేరకు వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నూతన మద్యం విధానం ద్వారా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన మద్య విధానం అమలు అనంతరం రాష్ట్రానికి రూ.2,432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. గనుల శాఖలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపగ్రహ సమాచారాన్ని అనుసంధానం చేయాలన్నారు.



ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# న్యాయసేవలో ప్రతిభావంతుడు కృపాసాగర్

## జస్టిస్‌సాగర్ పదవీ విరమణ సందర్భంగా కొనియాడిన సిజె ధీరజ్‌సింగ్ ఠాకూర్



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జస్టిస్ డా. వి.ఆర్.కె.కృపాసాగర్ పదవి విరమణ ప్రసంగిస్తున్న చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

**విజయవాడ, జూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి ఓపిక, సహనం ఉన్న న్యాయమూర్తిగా జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ పేరుతెచ్చుకున్నారని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. కేసుల వాదన విషయంలో ఇరు పార్టీలకు తమ వాదనను స్వేచ్ఛగా వినిపించుకునే అవకాశాన్ని కల్పించి న్యాయమైన, సంతృప్తికరమైన నిర్ణయాన్ని తీసుకోవడంలో వీరికి వీరే సాటన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ డా.వి.ఆర్.కె. కృపాసాగర్ పదవీ విరమణ సందర్భంగా బుధవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ డా.వి.ఆర్.కె.కృపాసాగర్ సేవలను కొనియాడారు. 1994 లో మునిసిఫ్ మెజిస్ట్రేట్‌గా న్యాయ వ్యవస్థలో ప్రస్తానాన్ని ప్రారంభించి న్యాయ సేవలు అందించడంలో మంచి ప్రతిభ కనబరుస్తూ స్వయం కృషితో అంచలంచలుగా ఎదుగుతూ 2022 ఆగస్టు 4 న హైకోర్టు జడ్జిగా నియమించబడ్డారని అభినందించారు. వీరు వ్రాసిన పలు ఆర్టికల్స్ పలు లా జర్నల్స్ లో ప్రచురితమై యువ న్యాయవాదులకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఏ.పి. జ్యూడిషియల్ అకాడమీ బోర్డు గవర్నరుగానే కాకుండా పలు కమిటీల్లో వీరు సభ్యులుగా ఉంటూ న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందజేయడం వీరి ప్రతిభకు నిదర్శనమన్నారు. పరిపాలనా పరంగానే కాకుండా న్యాయవ్యవస్థ పరంగా ప్రముఖ సేవలు వీరు అందజేశారన్నారు. హైకోర్టు జడ్జిగా మూడేళ్ల పాటు సేవలు అందజేసిన వీరు విభిన్న అంశాలను పర్యవేక్షిస్తూ అంకిత భావంతో విధులనల నిర్వహిస్తూ పలు కేసులను కూడా పెద్ద ఎత్తున పరిష్కరించి న్యాయ ఎపరమైన అంశాల, చట్టాలపై వీరికి ఉన్న సమగ్ర అవగాహనను, పట్టును నిరూపించుకున్నారని ప్రశంసించారు. పదవీ విరమణ చేస్తున్న న్యాయమూర్తి డా.వి.ఆర్.కె. కృపాసాగర్ మాట్లాడుతూ న్యాయ అంశాలపై మంచి పట్టుతో అంకిత భావంతో విధులు నిర్వహించే తోటి న్యాయమూర్తులు తనకు మంచి ప్రేరణగా నిలిచారని, వారి స్ఫూర్తి, ప్రేరణతోనే న్యాయ మూర్తిగా తన విధులను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక విలువలు, ఆశయాలు, న్యాయ పరమైన అంశాలను పరిరక్షించే భాద్యత న్యాయమూర్తిపై ఉందన్నారు.

# బాధితురాలు శిరీషకు రూ.5 లక్షల చెక్కు అందించిన నాయకులు

## - కుప్పంలో యాభై సెంట్ల భూమి కేటాయింపు .. పిల్లల చదువుకు చర్యలు!



శిరీషకు 5లక్షల చెక్కు అందజేస్తున్న కడ పి.డి. తదితరులు

**కుప్పం, జూన్ 18 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపల్ పరిధి నారాయణపురంలో చోటు చేసుకున్న ఘటనలో బాధితురాలు శిరీషకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం కుప్పం కడ కార్యాలయంలో ఐదు లక్షల రూపాయల చెక్కును కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తదితరులు అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సంఘటనపై శిరీషతో వారు మాట్లాడారు. నిందితులపై కఠిన చర్యలకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. కుప్పం మున్సిపాలిటీలో శిరీష కుటుంబానికి యాభై సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు పిల్లల చదువుకు తగు చర్యలు తీసుకుంటామని కడ పి.డి. తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు ఈసంఘటనను స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం తరపున అన్ని సహాయ చర్యలు చేపడ్తామన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ శిరీష పట్ల జరిగిన సంఘటన దారుణమన్నారు. చెట్టుకు కట్టేసి దాడి చేయడం శోచనీయమన్నారు. పేదల ఆర్థిక అవసరాలు అదును చూసుకుని ఎక్కువ వడ్డీ వసూలు చేసే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుందన్నారు.

# ఎపిఇఆర్సీలో సభ్యుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ లో సభ్యుని నియామకానికి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు వారి నామినేషన్లు 9-7-2025లోగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, ఇంధన శాఖ , గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ -2 ఎపి సెక్రటేరియట్, వెలగపూడి-522 238 అనే చిరునామాకు పంపాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు. ఇ-మెయిల్ అడ్రస్ టప్సల్-ఇఎన్ఇ01 ఎపి.జీఓవి.ఇన్. అదే విధంగా ఎపిఇఆర్సి సభ్యుని నియామకానికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ, అర్హతలు తదితర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెబ్ సైట్లు .

డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.ఎపి.జీఓవి.ఇన్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎపిఇఆర్సి.జీఓవి.ఇన్ లో అందుబాటులో ఉన్నట్టు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కె.విజయానంద్ తెలియజేశారు.

# యుపిఎస్ ఆప్షన్లపై ముగుస్తున్న గడువు

## రైల్వే కార్మికులు త్వరపడాలని సూచన

**గుంతకల్లు రైల్వే, జూన్ 18,ప్రభాతవార్త** రైల్వే సిబ్బంది ఏకీకృత పెన్షన్ పథకంలో చేరేందుకు తమ తమ ఆప్షన్స్ ఫారాలను ఈనెలాఖరులోగా తాము పనిచేస్తున్న కార్యాలయాల్లో అందచేసేందుకు కొద్దిరోజుల గడువు మాత్రమే మిగిలిఉంది. ఆలస్యం అమృతం విషం అన్న చందంగా దరఖాస్తులు చేసుకోనివారు తమ సువర్ణ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. తద్వారా ఏమాత్రం ప్రయోజనంలేని ఎన్‌పిఎస్‌లోనే కొనసాగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్)పై రెండు దశాబ్దాలుగా కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వ సిబ్బంది ముఖ్యంగా రైల్వేలో జాతీయ స్థాయిలో ఎఫ్ఐఆర్ఎఫ్,ఎన్ఎఫ్ఐఆర్ వంటి జాతీయ స్థాయి ఫెడరేషన్ల ఫలితంగా, చేసిన సుదీర్ఘ పోరాటాల వంటి ఫలితంగా ఎట్టకేలకు దిగివచ్చిన కేంద్రం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి దేశవ్యాప్తంగా ఏకీకృత పెన్షన్ పథకాన్ని(యూపిఎస్) అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా సిబ్బందిచే తమ తమ అభిప్రాయాలను తెలుసుకునేందుకుగాను ఆప్షన్లను కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. రైల్వే కార్మికులకు ఎంతో ఉపయోగకరమైన ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్)వలన జరిగే ప్రయోజనాలను రైల్వే కార్మికులకు వివరించేందుకు రైల్వే కార్మిక లోకంలో ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో కార్మిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక సెమినార్లను,కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ముందుగా గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో బుధవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. రానున్నరోజుల్లో డివిజన్ పరిధిలోని ప్రముఖ స్టేషన్‌లు అయిన యాద్గిర్,క్రిష్ణా,రాయచూరు, మంత్రాలయం,ఆదోని, గుంతకల్లు,తాడిపత్రి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట,కోడూరు,రేణిగుంట,తిరుపతి,వెంకటగిరి, పాకాల,చిత్తూరు,మదనపల్లె,కదిరి,ధర్మవరం,అనంతపురం,డోన్,బుగ్గానిపల్లె,పాణ్యం వంటి స్టేషన్లలో, డిపోలలో ఈ అంశంపై ప్రత్యేక సెమినార్లు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈమేరకు డివిజన్లలోని అన్ని స్టేషన్లలో వివిధ విభాగాలకు చెందిన సంబంధిత సీనియర్ సబార్డినేట్లకు, ఆయా సెక్షన్ల వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న స్టేషన్ ఆపరేటింగ్,కమర్షియల్ విభాగాలతో పాటు ట్రాక్‌మెన్స్,టిఆర్‌డి విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి సమాచారం అందించి వారికి ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్) పథకం ప్రయోజనాలను తెలియపర్చాలన్నారు.

# అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

## ముగ్గురు యువకులు మృతి న- బొండపల్లిలో విషాదం

**బొండపల్లి ( విజయనగరం జిల్లా),జూన్ 18 ప్రభాతవార్త..** విజయనగరం జిల్లా లోని మండల కేంద్రం బొండపల్లి నుంచి చామలవలస వెళ్లే రహదారిలో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటన లో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. బొండపల్లి యాతవీధికి చెందిన పురం సతీష్, నెల్లి రమణ, దత్తి రాజేరు మండలం వంగర గ్రామానికి చెందిన బుత్తల దినేష్ లు ఈ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. మృతులు ముగ్గురు 22 ఏళ్ల వయసు కలిగిన వారే. ఒకేసారి ముగ్గురు యువకులు దుర్మరణం పాలవడంతో గ్రామంలో ముఖ్యంగా యాత వీధిలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రమాద ప్రదేశంలో మృతుల కుటుంబాల ఆక్రందనలతో ఆ ప్రాంతమంతా విషాదం అలముకుంది,

కాగా మృతులలో ఒకరైన సతీష్ కు ఇటీవల వివాహం నిశ్చయమైంది.

ఈ లోగా మృత్యువాత పడటంతో ఆ కుటుంబం బోరున విలపించింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఫాస్టాగ్ వార్షిక పాస్, ఇదో గేమ్ ఛేంజర్ : పవన్ కళ్యాణ్

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:**పాస్‌ల వ్యవస్థను ప్రవేశ పెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్టవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3 వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుందన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన ఎక్స్‌లో చేసిన పోస్టును డిప్యూటీ సీఎం కార్యాలయం రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించింది.

# ఆగిన మున్సిపల్ స్థలం అమ్మకం

## తిరుపతి నగర కౌన్సిల్‌లో వీగిన ప్రతిపాదనలు

**తిరుపతి,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం,స్మార్ట్‌సిటీ తిరుపతినగరంలో ఎంతో కీలకమైన ప్రాంతంలో ఆర్టీసిబస్టాండుకు,రైల్వేస్టేషన్‌కు మధ్యన వందలకోట్ల రూపాయలు విలువైన ఆస్తి అమ్మకానికి పెట్టిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌కు సమావేశంలో ప్రతిఘటన ఎదురైంది. దీంతో విలువైన కోట్లాదిరూపాయలు ఆస్తి అమ్మకం ఆగిపోయింది. రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికాలం తరువాత మూడుపార్టీలకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులతోబాటు నగరపాలకసంస్థ కౌన్సిల్ ఓ డిప్యూటీ మేయర్ స్థలంపై కన్నేశారు. ఈ స్థలాన్ని తమవారికి అప్పనంగా తక్కువ ధరకు కట్టబెట్టేందుకు ఇచ్చిన హామీని నెరవేర్చుకునేలా బుధవారం కౌన్సిల్ సమావేశం ముందుకు వచ్చింది. ఈ విషయం 24గంటలు ముందుగానే తిరుపతిజనంలో చర్చనీయాంశమై సంచలనం రేకెత్తించింది. ఈ విషయంపై "వార్త"లో "మున్సిపల్ కార్పొరేషన్ స్థలం అప్పనంగా దోచేస్తారా!?పాత చాళుక్యలాడ్జి పై కూటమినేతల కన్ను"శీర్షికన కథనం వెలువడింది. దీంతో ఉదయం 7గంటలకల్లా కార్పొరేషన్‌లో వైసిపి బలమున్న కార్పొరేటర్లు దీన్ని అడ్డుకోవాలని ఆ పార్టీ సమన్వయనేత భూమన అభినయ్‌రెడ్డి ఆఘమేగాలపై విప్ జారీచేశారు. దీంతో ఉన్న 47మంది కార్పొరేటర్లలో 42మంది సమావేశానికి హాజరయ్యారు. వీరిలో 41మంది వైసిపి కార్పొరేటర్లు కాగా 34మంది ఆ స్థలాన్ని అమ్మడాన్ని వ్యతిరేకించారు. స్థలం అమ్మాలని కూటమికి మద్దతుగా కేవలం 13మంది కార్పొరేటర్లు ఒక టిడిపి కార్పొరేటర్(ప్రస్తుతం డిప్యూటీ మేయర్)తోబాటు 12మంది అనుకూలంగా వ్యవహరించారు. అయితే కూటమి నేతలకు వ్యతిరేకత రావడంతో ,తిరుపతి జనంలో దీనిపై నిరసనలు వెల్లువెత్తడంతో కార్పొరేషన్ స్థలం పాత చాళుక్యలాడ్జి భవనం ఉన్న 924 అంకణాలు 138కోట్లు రూపాయలు విలువైన ఈ ఖరీదైన స్థలం.ఎంతో ప్రాధాన్యత ఉన్న బస్టాండు ప్రాంతంలో అంకణం ధర 15లక్షలు రూపాయలు పలుకుతోంది. మార్కెట్ విలువ కూడా అంతేగా ఉంది. 924 అంకణాలు 138కోట్లు రూపాయలు విలువైన ఈ ఖరీదైన స్థలాన్ని కూటమినేతలు అంకణం 60వేలరూపాయలుగా నిర్ణయించి ,కేవలం 5.54కోట్ల రూపాయలకే తక్కువ ధరకు తమవారికి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు. జనంలో నుండి తీవ్రవ్యతిరేకత రావడంతో కార్పొరేటర్లు కూడా జనంవైపు నిలబడ్డారు. గత పదేళ్ళలో ఆ స్థలంపై లేని ఆశలు ఇప్పుడు కూటమిపార్టీల పెద్దలు అందినకాడికి అమ్మేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. సరిగ్గా ఆరునెలల క్రిందట 34మంది కార్పొరేటర్ల మద్దతుతో ఒకేఒక టిడిపి కార్పొరేటర్ ఉపమేయర్ పదవిని చేజిక్కించుకున్నా ఇప్పుడు మున్సిపల్ స్థలం అమ్మకం విషయంలో జనంవైపు వైసిపి మొగ్గుచూపడంతో నగరంలో కూటమికి వ్యతిరేకత ఎదురైందనే చెప్పుకుంటున్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

## - రోడ్లు, భవనాల మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**సచివాలయం,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, రైళ్లు, ఎయిర్ పోర్టులు, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అనుసంధానంతో పాటు వాటి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు కలిపి మొత్తంగా 20 కి తగ్గకుండా.. అదే సమయంలో ఖచ్చితంగా 14 ఎయిర్ పోర్టులు ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు.. ఎయిర్ పోర్టుల ళి తయారీకి కన్సల్టెంట్ల ఎంపిక టెండర్ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్.. రాష్ట్రంలోని నాగార్జున సాగర్, ఒంగోలులో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ప్రాజెక్టుల అభివృద్ధి కోసం టెక్నో ఎకనామిక్ ఫీజిబులిటీ స్టడీ రిపోర్ట్ (గినినీళి) తయారీకి కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండర్ ప్రక్రియను చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్టు డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినట్లు మంత్రి తెలిపారు. ఈ రెండు ఎయిర్ పోర్ట్ ల అభివృద్ధిలో భాగంగా ఆయా జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో ఇప్పటికే అనుకూలమైన ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు.. వీటికి సంబంధించి ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (తితి) ముందస్తు సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని కూడా పూర్తి చేసిందని తెలియజేశారు.. ఇప్పటికే అమరావతి, కుప్పం ఎయిర్ పోర్టుల అభివృద్ధికి టెక్నో ఎకనామిక్ ఫీజిబులిటీ స్టడీ రిపోర్ట్ (గినినీళి) తయారీకి కన్సల్టెంట్ ఎంపిక కోసం టెండర్ ప్రక్రియకు ఆమోదం తెలిపామన్నారు...కర్నూలు ఎయిర్ పోర్టులో 2 అభివృద్ధి పనులకు అనుమతి.2025- 26 ఆర్థిక సంవత్సరంలో కర్నూలు విమానాశ్రయం కార్యకలాపాల కోసం 2 పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతిని ఇచ్చిందని తెలిపారు.. 1) రన్‌వేస్ ఎండ్ సేఫ్టీ (ళినిళీతి) సరిదిద్దడానికి, ఇతర నిర్వహణ పనులకు రూ. 3.6 కోట్లు... 2) కర్నూలు ఎయిర్ పోర్టులో టాక్సీవే టు ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (నీగివీ) అందించడం కోసం రూ. 4.433 కోట్లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారుఎయిర్ పోర్టు కన్సల్టెంట్ల ఎంపిక కోసం 12 మందితో కమిటీ ఏర్పాటు.రాష్ట్రంలో ఎయిర్ పోర్టు డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చేపట్టిన విమానాశ్రయ ప్రాజెక్టులకు కన్సల్టెంట్లు మరియు డెవలపర్ల ఎంపిక కోసం వచ్చిన బిడ్‌ల పరిశీలన కోసం ప్రభుత్వం 12 మందితో కూడిన టెక్నికల్ ఎవాల్యుషన్ కమిటీని పునర్ నియమించినట్లు మంత్రి తెలిపారు...రూ. 70.82 కోట్ల ఫైబర్ నెట్ బిల్లుల చెల్లింపులకు అనుమతి.. ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ లో (తిళీళీనీలి) గతంలో 29 సంస్థలకు చెల్లించాల్సిన రూ. 70.82 కోట్లకు బిల్లులు అందజేయడానికి ఆమోదం తెలపడం జరిగింది.వచ్చే నెలలో రాష్ట్ర స్థాయి సాగర మాల సమావేశం. రాష్ట్రంలో సాగరమాల ప్రాజెక్ట్ కింద చేపడుతున్న పనుల పర్యవేక్షణ, అభివృద్ధి, పురోగతి, ప్రాజెక్టుల ప్రతిపాదనలు వంటి పలు అంశాలపై చర్చించేందుకు అధికారులతో రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

# చెవిరెడ్డి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా వైఎస్సార్సీ నేతల ఆందోళనలు

**తిరుపతిరూరల్, జూన్18 ప్రభాతవార్త:**తమ అభిమాన నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి, బెంగళూరు నుంచి విజయవాడకు చిత్తూరు మీదగా సిట్ అధికారులు తీసుకువెళ్తున్నారని తెలిసి చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ఒదోళనకు దిగారు. తిరుపతి 150 రోడ్డుమీదగా వెళ్తారనే సమాచారంతో వైసిపి శ్రేణులు అర్ధరాత్రి నుంచి తెల్లవారేదాక తిరుపతిరూరల్ ఉప్పరపల్లి చెక్‌పోస్టు వద్ద పడిగాపులు గాచారు. చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, తమ్ముడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, బంధుమిత్రులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. పెద్దఎత్తున బైపాస్ రోడ్డుపై బైఠాయించడంతో సమాచారం తెలుసుకున్న సిట్ అధికారులు చెర్లోపల్లి నుంచి జూపార్కు మీదగా అలిపిరి, మంగళం రోడ్డు మీదగా విజయవాడకు తరలించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవలేదని, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, అక్రమంగా చెవిరెడ్డిని లిక్కర్ స్కామ్‌లో ఇరికించారని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రగిరి నియోజకవర్గంలో కులం, మతం, పార్టీ అనే తేడాలు లేకుండా అందరికి సాయం చేసిన గొప్ప మనస్సున్న నాయకుడు చెవిరెడ్డి అని, ఆయన అరెస్ట్ దుర్మార్గమని ఖండించారు. చెవిరెడ్డికి, ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని పార్టీ శ్రేణులు స్పష్టం చేసారు. న్యాయస్థానంలో సిట్ అధికారుల దుర్మార్గం బయటపడుతుందని,కడిగిన ముత్యంలా చెవిరెడ్డి బయటకు వస్తారని తెలిపారు.

# రైతులకు వేరుశనగ, వరి, పచ్చిరొట్ట విత్తనాలు

## - ఖరీఫ్ సాగుకు ప్రారంభమైన పంపిణీ

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ సాగుకు విత్తనాల పంపిణీ ప్రారంభమైంది.వేరుశనగ, జనుము,జీలుగ, పిల్లిపెసర విత్తనాలతో పాటు అన్నీ కలిపిన కిట్స్ డి.కృషిఒ యాప్ ద్వారా రైతులకు రాయితీపై ఇస్తున్నామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 36,817 క్వింటాళ్ళ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచగా...22,139 క్వింటాళ్ళ పంపిణీ జరిగింది. అత్యధికంగా ఏలూరు జిల్లాలో 4,089 క్వింటాళ్ళు,కృష్ణాజిల్లాలో 2,306 క్వింటాళ్ళు,ఎన్టీఆర్ జిల్లాలో 1,972 క్వింటాళ్ళు,విజయనగరం జిల్లాలో 1,493 క్వింటాళ్ళు రైతులకు పంపిణీ చేశారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 1,38,810 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనకాయలు పంపిణీకి సిద్ధం చేయగా ఇప్పటికి 45,449 క్వింటాళ్ళు రైతులకు అందించారు.అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 24,000 క్వింటాళ్ళు,

అనంతపురం జిల్లాలో 10,000 క్వింటాళ్ళు పంపిణీ చేశారు.26 జిల్లాల పరిధిలో 2,28,505 క్వింటాళ్ళ వరి విత్తనాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. 1,27,558 క్వింటాళ్ళు అందుబాటులో ఉంచగా...మంగళవారం వరకు 15,560 క్వింటాళ్ళు పంపిణీ చేశారు. కృష్ణా,అల్లూరి సీతారామరాజు,కాకినాడ,తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలలో పంపిణీ ప్రారంభమైంది.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number : U93000AP2015SGC105535), Email : ccdmc.amaravati@gmail.com
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

E-Procurement –Tender Notice No.03/CE/ADC/Engg/2025-26, Dt.17.06.2025

| Sl.No. | Name of the work | ECV |
|---|---|---|
| 1 | Development of Hardscape works for waterbody and development of park at Nulakpeta Cheruvu, Managalagiri in Managalagiri Tadepalli Municipal Corporation, Guntur District, Andhra Pradesh. | Rs.625.00 lakhs |

The bid can be downloaded on "ap-eprocurement" portal @ tender.apeprocurement.gov.in from 19.06.2025 to 03.07.2025 and due date for submission of Bid on 03.07.2025 bid opening on 03.07.2025.

E-procurement –Tender Notice No.06/HOD/UG&F/ADCL/2025-26, Dt. 11 .06.2025

| Sl.No. | Name of the work | ECV |
|---|---|---|
| 2 | Development of softscape at APTIDCO Park & Nulakpeta lake development park at Mangalaigiri with 12 months Maintenance during 2025-26 | Rs. 203.70 Lakh |

The above bid from Sl.No.2 can be downloaded on "ap-eprocurement" portal from 19.06.2025 to 03.07.2025, 3.00PM and due date for submission of Bid on 03.07.2025 up to 3.30PM, bid opening is on 03.07.2025 @ 4.00PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact: Sri. V.S.Dharmaja, Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512

Sd/- Chairperson & Managing Director, ADCL, Vijayawada

అన్నీ మన మేలు కోసమే అని తలిస్తే, ఎలాంటి క్లిష్టపరిస్థితి కూడా మనసును కలత పెట్టలేదు.

-జెఫర్‌సన్

# అన్నవస్త్రాల కన్నా మిన్నగా!


మూడో ప్రపంచయుద్ధం ముంచుకొస్తున్న ఛాయలు కనపడుతున్నవేళ, ప్రపంచ దేశాలు తమ ఆయుధ సంపత్తిని పెంచుకోవడంలో పరుగులు తీస్తున్నాయి. అణ్వాయుధాలున్న దేశాలే ఇప్పుడు తామే మొనగాళ్లమంటూ కాలరెగరేసే పరిస్థితి ఉంది. గెలుపోటముల దైవాధీనాలైనా ఆయుధాల సంఖ్యలో ఏ మాత్రం వెనుకబడకూడదనే లక్ష్యంతో అగ్రదేశాలు ముందుకు కదులుతున్నాయి. అణ్వాయుధాల్లో అమెరికా,రష్యా తర్వాత చైనా ఏ దేశం వద్ద ఎన్ని అణ్వాయుధాలుంటే అంత గొప్పన్న స్థాయిగా చెప్పుకోగలుగుతున్నాయి. అణ్వస్త్రాలు కావాలా? అన్న వస్త్రాలు కావాలా అన్న దేశీయ నినాదాల నుండి, అన్న వస్త్రాలున్నా లేకున్నా అణ్వాయుధాలు ఉంటే చాలనే స్థాయికి దేశాలు ఆయుధ సంపత్తి కోసం అర్రులు చాస్తున్నాయి. ఇందుకు పాకిస్థాన్ ఓ మంచి ఉదాహరణ. పాక్ గత కొన్నేళ్లుగా కరవు కోరల్లో చిక్కుకొంది. తమ సైన్యానికి నిండా తిండి వనరులు సమాకూరుస్తున్నా లేకున్నా తమకు అణ్వాయుధాలుంటే చాలనే స్థాయికి వెళ్లింది. తమకు అణ్వాయుధాలున్నాయని విర్రవీగినా నిన్నమొన్నటి యుద్ధంలో భారత్ మీద గెలువలేక తోకముడిచింది. సభ్యదేశాల మధ్య నవ్వుల పాలయ్యింది. ఇరాన్, ఇజ్రాయెల్, రష్యా, ఉక్రెయిన్, భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధోన్మాదాన్ని చూస్తున్నాము. తీవ్రంగా క్షిపణిదాడులు చేసుకుంటున్నాయి. తమ దేశంపై ఇజ్రాయెల్ అణ్వస్త్రాలను ప్రయోగిస్తే మా సోదర దేశం పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబు వేస్తుందని ఇరాన్ సీనియర్ అధికారం జనరల్ మోహసీన్ రరజేయా ముందుగా ప్రకటించేశారు. పాకిస్థాన్ పెద్దగా స్పందించకపోయినా వారి మధ్య స్నేహసంబంధాల రీత్యా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించనూవచ్చు. ప్రయోగించకపోనూవచ్చు. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి) నుంచి వైదొలగేందుకు ఇరాన్ వంటి దేశాలు సిద్ధపడ్డాయి. అంటే అణ్వస్త్రాల వినియోగంలో ఎలాంటి ఒత్తిడిలు ఉండరాదనే అర్థం. అమెరికా, రష్యా, యు.కె, ఫ్రాన్స్, చైనా, ఇండియా, పాకిస్థాన్, ఉత్తరకొరియా, ఇజ్రాయెల్ వంటి తొమ్మిది అణ్వాయుధ దేశాల్లో దాదాపు అన్ని దేశాలు 2024లో తమ ఆయుధ సంపత్తిని పెంచుకునే పనిలో పడ్డాయి. ఈ విషయాన్ని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి)తప నివేదికలో పేర్కొంది. అనగా ప్రస్తుతమున్న ఆయుధాలను అప్‌గ్రేడ్ చేసి యుద్ధానికి సన్నద్ధంగా ఉండే స్థాయికి చేరుకున్నట్లు అనుకోవాలి. చైనాకు 600 అణ్వాయుధ వార్‌హెడ్స్ ఉండగా 2035 నాటికి చైనా 1500 అణ్వాయుధాలను సమకూర్చుకోవాలని అనుకుంటున్నట్లు 'సిపి' నివేదిక వెల్లడించింది. ప్రస్తుతమున్న ఆయుధ సంపత్తిని పరిశీలించి చూస్తే జనవరి 2025 నాటికి ప్రపంచదేశాల్లో 12,241 అణ్వాయుధాలుండగా మిలిటరీలో సత్వర ప్రయోగానికి సిద్ధంగా ఉంచినవి 9,614 క్షిపణులు, యుద్ధ విమానాలకు బిగించిన అణువార్ హెడ్‌లు 3,912మాత్రమే. 2100 బాలిస్టిక్ క్షిపణలు ప్రయోగానికి సిద్ధంగా ఉన్నాయి. రష్యా (5459), అమెరికా (5177), చైనా (600), ఫ్రాన్స్ (290) బ్రిటన్ (225), భారత్ (180), పాక్ (170), ఇజ్రాయెల్ (90) ఉత్తర కొరియా(50) అణ్వాయుధాలున్నాయి. అణ్వాయుధ వ్యాప్తినిరోధానికి రెండు దశాబ్దాల క్రితమే ప్రపంచ దేశాల్లో అణ్వస్త్ర నిరోధక కార్యక్రమం ప్రారంభమైనా అణ్వస్త్ర నియంత్రణ నుంచి అణ్వస్త్ర విరమణకు కృషి చేసినా చాలాదేశాలు తమ దేశ భద్రత కోసం అణ్వాయుధాలను సేకరించుకోకుండా, తయారు చేసుకోకుండా నిరోధించడం అంత సాధ్యమైన పనికాదు. కొన్ని అగ్రదేశాల అణ్వాయుధాల జాబితా తేటతెల్లమే. కాగా అమెరికావంటి అగ్రరాజ్యం తన వద్దమాత్రమే అణ్వాయుధాలుండాలి, ఇరాన్ వంటి దేశాల వద్ద అణ్వాయుధాలుండరాదనే ఆంక్షలు పెడ్తున్నట్లు ఆ నేపథ్యంలో ఇరాన్ మీద ఇజ్రాయెల్ క్షిపణులతో తెగబడినట్లు తెలిసిందే. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిరోధించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆదేశంపై దాడులు ప్రారంభించి ప్రస్తుతానికి నతాంజ్ యురేనియం శుద్ధి కర్మాగారాన్ని మాత్రమే దెబ్బతీయగలిగింది. ఇరాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలకమైన 'ఫోర్డో' అణు కేంద్రం ఛాయలకైనా వెళ్లలేకపోయింది. అది అణుదుర్భేధ్యంగా ఉంటుందని చెబుతున్నారు. నిజానికి ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు ఉన్నట్లే అర్థమవుతోంది. ఇరాన్ వద్ద ఎలాంటి అణ్వాయుధం ఉండరాదని ట్రంప్ అభిలషిస్తున్నందునే ఇజ్రాయెల్‌దూకుడు ఎక్కువగా ఉంది. భారీ ఎత్తున అణ్వస్త్రాలు కలిగి ఉన్న అమెరికా మరోచిన్నదేశం ఎలాంటి అణు కార్యక్రమాలు చేపట్టరాదని ఆంక్షలు విధించడం ఏమాత్రం సమర్థనీయంగా లేదు. ఇరాన్ దాడికి రాకుంటే...అనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాటలు వింటుంటే అదొక ప్రమాదకర పెత్తందారీ వ్యవహారమే అనుకోవాలి. ఇరాన్ అణ్వాయుధ తయారీకి అతిచేరువలో ఉందని ట్రంప్ బాగా విశ్వసిస్తున్నారు. అందుకేనేమో ఎలాగైనా ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నారు. సోమవారం కెనడాలో జరుగుతున్న జి7దేశాల సమావేశం నుంచి అత్యవసరంగా వెనుదిరిగారు. నిజానికి ఇరాన్ మూడేళ్లకు కానీఅణుబాంబు తయారుచేసుకోలేదని ఇప్పటికిప్పుడు అణ్వాయుధాలు తయారు చేసేసామర్థ్యం ఇరాన్‌కు లేదని అమెరికా నిఘా సంస్థ తేటతెల్లం చేసినా ట్రంప్, నెతన్యాహులు కలిసి ఇరాన్ పనిపట్టాలనే చూస్తున్నారు. ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఘర్షణలు ఉగ్రరూపందాలిస్తే స్పందించేందుకు వీలుగా అమెరికా యుద్ధనౌకలు, సైనికవిమానాలకు మోహరించింది. దీనికర్థమేమిటో కాలమే నిర్ణయిస్తుంది.

అంతులేని కోరికలుండడమే పెద్ద దోషం, ఇతరుల గురించి చెడుగా చెప్పడమే పెద్ద పాపం. సత్యంగా ప్రవర్తించటమే నిజమైన తపస్సు.



గురజాడ అప్పారావు

అదును తెలిసి వ్యవహరించటమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



## వరుస హెలికాప్టర్ ప్రమాదాలు

గతంలో జరిగిన అనేక ఘటనల నుంచి అవసరమైన పాఠాలునేర్చుకోకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం. వీటికి కారణాలు స్పష్టంగా ఉన్నాయి. పాతదైన హెలికాప్టర్లు, అనుభవ లేని సిబ్బంది, తగిన పర్యవేక్షణ లేకపోవడం, నిర్వహణ ప్రమాణాలకు తూట్లు పడటం, వాతావరణ సూచనలను నిర్లక్ష్యం చేయడం మొదలైనవి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా హెలికాప్టర్ రవాణాకు సంబంధించి ఒక సమగ్ర భద్రతా విధానాన్ని రూపొందించాలి. ప్రతి హెలికాప్టర్‌కు నిర్వహణ ఆడిట్లు తప్పనిసరిగా చేయాలి. విమాన నిబంధనలు పాటిస్తున్నాయా? సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది? వాతావరణ పరిస్థితులపై వారికేంత అవగాహన ఉంది? ఇవన్నీ నిర్ధారించే విధంగా వ్యవస్థను పటిష్టం చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పింఛన్లు పెంచండి

బిజెపి ప్రభుత్వం కేంద్రంలో పరిపాలన మొదలుపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఇ.పి.ఎస్. 95 స్కీము ద్వారా పదవీ విరమణ చేసిన వారికి 2014 నుండి ఈనాటికీ కదలని మెదలని వెయ్యి రూపాయల ఫించన్ను కనీసం 7500కు పెంచమని గతదశాబ్దం పైగానేషనల్ ఏజిటేషన్ కమిటీ ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినా ఇంతవరకు చలనం లేదు. పదేళ్ళ క్రితమే అనేక కమిటీలు కనీస ఫించన్నుమూడు వేలకుపెంచాలని సిఫారసులు చేసాయి. ఇంకో నాలుగైదేళ్ళు ఇలానే కాలాయాపన చేస్తూ గడిపేస్తే ఆ తరువాత వికసించినా ఆనంద పడేవారేవరూ మిగిలి ఉండకపోవచ్చు.

- డా.ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## గురుకుల లెక్చరర్స్ మనవి

గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో లెక్చరర్‌పోస్టులు భర్తీచేయడం జరిగింది. కొన్ని చోట్ల సబ్జెక్ట్ లెక్చరర్స్ ఉన్నారు కానీ సామాజిక శాస్త్రాలు అయిన ఆర్ట్స్ గ్రూపులు సబ్జెక్టులు కోర్సులు పెట్టడం లేదు. ఈవిధంగా మహిళా లెక్చరర్స్, వికలాంగులైన లెక్చరర్స్, సబ్జెక్టులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరికి జనరల్‌నాలెడ్జి క్లాసులు బోధించే చూడాలి.

- రాపాక రవీందర్, జనగాం

## నవభారత నిర్మాణం జన గణనతో శ్రీకారం

నూట నలభైఆరు కోట్ల మంది ప్రజలతో, ప్రపంచ జనాభాలో మొదటిస్థానంలో ఉన్న భారతదేశం, జనాభా లెక్కల ప్రక్రియకు శ్రీకారంచుట్టింది. అందుకుగాను కేంద్రం అధికారిక నోటిఫికేషన్ విడుదలచేసింది. దానిప్రకారం దేశంలో రెండు విడతల్లో గణన జరిగి 2027 మార్చి ఒకటవ తారీఖుకి కొత్త అధికారిక లెక్కలు పూర్తవుతాయి. దశాబ్దానికి ఒకసారి జరగాల్సిన గణన ఈసారి కోవిడ్ పరిస్థితుల కారణంగా సమయానికి జరగక, ఏడేళ్ల ఆలస్యంగా జరగబోతోంది. ఈ గణన దేశ రాజకీయ, శాసన, పాలన ముఖచిత్రాల్ని మార్చబోతోంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగి2029ఎన్నికలకు దేశం సిద్ధపడుతుంది. ఈసారి స్వతంత్ర భారత దేశం లో మొదటి సారిగా జనాభా లెక్కల్లో కుల గణన కూడా జరగబోతోంది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రంలోని పట్టా కలిగిన బీడు భూములను సాగు చేయడానికి ఉపాధి హామీ ద్వారా అవకాశం ఉంది. అయితే భూమి చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం ఉత్తర తెలంగాణలోనే కాదు దేశంలోనే వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించిన శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకంతో పాటు కరీంనగర్‌లో నిర్మించిన లోయర్ మానేరు డ్యాం ,అప్పర్ మానేరు లాంటి ప్రాజెక్ట్స్‌తో పాటు కాళేశ్వరం ద్వారా నిర్మించిన గొలుసుకట్టు డ్యాంలు తెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి. వీటితో పాటు గొలుసు కట్టు చెరువులు అదనం వీటి అన్నింటి మూలంగా భూమి అభివృద్ధి చేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వీటితో పాటు రైతు బంధు లాంటి పథకాల ద్వారా సదరు రైతులు బాగుపడే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## పెరిగిపోతున్న పబ్లిక్ న్యూసెన్స్‌లు

మన పురాణకాలంలో ప్రజలను పీడించిన నరకాసురుడనే రాక్షసుని శ్రీకృష్ణుడు వధించిన సందర్భంలో ఆ రాక్షసుని పీడ విరగడై పోయిందనీ, చెడుపై మంచి సాధించిన విజయంగా ప్రజలంతా భావించి దీపావళి పండుగ చేసుకోవటం ఆనవాయితీగా మారిందని పెద్దలు చెబుతారు. ఐతే ఈ రోజుల్లో ఆ దీపావళి టపాసుల వినియోగం నానాటికి పెరిగిపోతూ ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ముప్పుగా తయారైంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే కీలకం!

**కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ బిసివర్గాల్లో ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బిసి జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు, సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవ సరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొనగలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బిసిల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బిసి రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజికన్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి అవసరం. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయ సాధనలో సమగ్రమైన నైతికత ప్రధానం.**



రామ కిష్టయ్య సంగన భట్ల

తెలంగాణలో స్థానిక సంస్థలఎన్నికలు సమీపిస్తున్న వేళ, బిసి రిజర్వేషన్ల అంశం రాజకీయ, న్యాయ, సామాజిక వేదికలన్నింటినీ కలకలం రేపుతోంది. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానంది. ఇప్పుడు కార్యరూపం దాల్చే దశకు వచ్చినపుడు అనేక ప్రశ్నలు, సందేహాలు, అడ్డంకులు ఆ హామీ విషయంలో తలెత్తడంతో ప్రశ్నార్థకంగా మారింది. బిసి రిజర్వేషన్ల అంశం మరోసారి సమగ్ర చర్చకు దారి తీసింది. ఈ హామీ సామాజిక న్యాయ పరిరక్షణలో కొత్త ఒరవడి తీసుకురాగలదా? లేక మరొకసారి రాజకీయ వాగ్దానంగా మిగిలిపోతుందా? అన్న ప్రశ్నలు ప్రజాస్వామ్య పరిరక్షక వర్గాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. భారత రాజ్యాంగం 73వ, 74వ సవరణల ద్వారా దేశంలో ప్రజాపాలన వికేంద్రీకరణ దిశగా పదునెక్కింది. గ్రామపంచాయతీ నుండి మహానగర పాలక సంస్థల వరకు ఎన్నికల ద్వారా ఏర్పడే స్థానిక సంస్థలకు సముచితంగా ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోవడంలో సామాజిక న్యాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ, బిసి, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని పటిష్టపరచాలన్న ఆవశ్యకతను రాజ్యాంగమే గుర్తించింది. అయితే ఈ రిజర్వేషన్ల అమలులో అనేక అనిర్దిష్ట పరిణామాలు, న్యాయ సవాళ్లు, రాజకీయ ప్రయత్నాలు ఎదురవుతున్నాయి. ఇందులో ముఖ్యంగా బిసి రిజర్వేషన్ల అంశం అత్యంత సంక్లిష్టంగా మారింది. రాష్ట్రానికీ రాష్ట్రానికి బిసి వర్గీకరణలో భిన్నత ఉంటుంది. బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎటువంటి స్థితిలో ఉన్నారన్నదానిపై సమగ్ర అధ్యయనం చేయకుండానే వాటికి కోటాల ఖరారు ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక తీర్పుల్లో బిసిలకు రిజర్వేషన్ అమలులో మూడు ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఒకటి శాస్త్రీయంగా సేకరించిన డేటా ఆధారంగా బిసిల వెనుకబడిన స్థితిని నిర్ధారించాలి. రెండు రిజర్వేషన్ల ప్రభావం ప్రజాస్వామ్య సమతుల్యతపై ఎలా ఉంటుందో పరిశీలించాలి. మూడవది మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదు. ఈ నిబంధనలమధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42శాతం బిసి రిజర్వేషన్ హామీ రాజ్యాంగ బద్ధతకు అనుగుణమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంఖ్య సుమారు 50శాతం వరకు ఉన్నదని కొన్ని సర్వేలు సూచించినా, రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయంగా ధృవీకరించిన డేటా ఇప్పటికీ అందుబాటులో లేదు. 2010లో సుప్రీంకోర్టు మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఇచ్చిన తీర్పులో, లెక్కించ తగిన డాటా లేకుండా రిజర్వేషన్లు ఇవ్వడం సబబు కాదని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆధారంగా ఇటీవలే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బిసి రిజర్వేషన్లపై ఎన్నికల ప్రక్రియ నిలిపివేయబడ్డ సందర్భాలు ఉన్నాయి. అదే




బాటలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బిసి రిజర్వేషన్ల గడిచిన అనుసరణల్లో సైతం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలుకు ముందు ఆయా న్యాయ మార్గదర్శకాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటు బిసివర్గాలు మాత్రం 42 శాతం హామీ అమలుపై స్పష్టత కోరుతున్నాయి. దశాబ్దాలుగా స్థానిక సంస్థల రాజకీయాల్లో బిసి వర్గాల అధికార ప్రాతినిధ్యం పెరిగినప్పటికీ, వాటిలోనూ కొన్ని వర్గాలకే పదేపదే అవకాశాలు లభిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. బిసిల్లోని వివిధ ఉపవర్గాలకు న్యాయం జరగాలంటే, రిజర్వేషన్లలో శ్రేణీకరణ అవసరమని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రోహిణీ కమిషన్ నివేదిక ప్రకారం, బిసిల్లో 15 శాతం వర్గాలే దాదాపు 80శాతం రిజర్వేషన్‌ను వినియోగిస్తున్నాయని తేలింది. ఈ వాస్తవాల నేపథ్యంలో బిసి రిజర్వేషన్ పెంపునే కాకుండా, ఆ రిజర్వేషన్ పంపిణీ పద్ధతి పట్ల కూడా స్పష్టత అవసరమైంది. ఇంకా మరో సమస్య ఏమిటంటే, బిసి రిజర్వేషన్ల అమలును స్థానిక రాజకీయ నాయకులు, పార్టీలు నియంత్రిస్తున్న విధానం. వాస్తవంగా సామాజికంగా వెనుకబడిన వారికి అవకాశం రావాల్సిన చోట, పార్టీ అధినేతల బంధువులు, అనుచరులు, అదే వర్గానికి చెందినవారే పదే పదే పదవులను అధిష్టిస్తున్నారు. దీనివలన అసలు రిజర్వేషన్ ఉద్దేశానికి విరుద్ధంగా సామాజిక సమతుల్యత దెబ్బ తింటోంది. ఇక కాంగ్రెస్ హామీపై వస్తున్న విమర్శల్లో ఒకటి ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి స్పష్టమైన అమలుయోచన లేకపోవడమే. బిసి రిజర్వేషన్ 42శాతం చట్టంగా అమలవ్వాలంటే అసెంబ్లీలో చట్టం చేయడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న మహిళా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తంగా 50 శాతం మించకుండా ఉండాలన్న రాజ్యాంగ పరిమితిని దృష్టిలో ఉంచుకోవాలి. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మించలేము. అటువంటి పరిస్థితిలో బిసిలకు అదనంగా రిజర్వేషన్ ఇవ్వాలంటే, కేంద్ర రాజ్యాంగ సవరణల సహకారం కూడా అవసరమవుతుంది. బిసి రిజర్వేషన్ల అంశం కేవలం అంకెలగారడీ కాదనే విషయాన్ని గుర్తించాలి. ఇది శతాబ్దాల నాటి అసమానతల పరిహారయత్నం. ప్రజాస్వామ్యంలో ప్రాతినిధ్యం కేవలం ఓట్ల మీద ఆధారపడి ఉండకూడదు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రిజర్వేషన్ లక్ష్యం. కానీ ఆ లక్ష్యాన్ని ఆచరణలో అమలు చేయాలంటే, సమగ్ర డేటా, శాస్త్రీయ పద్ధతులు, పారదర్శక విధానాలు, రాజకీయ సంకల్పం అవసరం. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ బిసివర్గాల్లో ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బిసి జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు, సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవసరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొన గలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బిసిల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బిసి రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజికన్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి అవసరం. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా చట్టం, కార్యాచరణ రూపొందించి, సామాజిక న్యాయ సాధనలో సమగ్రమైన నైతికత ప్రధానం. ●

# నేల తల్లిని కాపాడుకోవడం ఎలా?

డి. మోహన రావు

దాదాపు 800 కోట్ల మంది ప్రజల ఆకలి తీర్చి, భద్రత కల్పించి, ఆరోగ్యాన్ని కాపాడి, జీవనోపాధిని ప్రసాదించే శక్తి సారవంతమైన నేలలకే ఉంది. మనకు జీవనాధారమైన ఈ నేల తల్లికి ఇప్పుడు ప్రమాదం పొంచి ఉంది. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, మన స్వయం కృతాపరాధం వల్ల ఈ నేలల్లో తీవ్ర మార్పులు చోటు చేసుకొని నేలలు ఎడారిగా మారి, కరువులు విలయతాండవం చేసే అవకాశాలున్నాయి. ఎడారీకరణ, కరువులు నేడు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద పర్యావరణ సవాళ్లు. ఐక్యరాజ్యసమితి సమాచారం ప్రకారం, గత దశాబ్దంలో ఎడారీకరణ తీవ్రత 35 రెట్లు పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు సుమారు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల విస్తీర్ణంలో సారవంతమైన భూమి క్షీణిస్తోంది. 2040 నాటికి 25శాతం మంది పిల్లలు నీటి కొరతను ఎదుర్కోవాల్సి వస్తుందని, 2050 నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం మంది కరవులకు గురవుతా రని నివేదికలు చెబుతున్నాయి. మన దేశ భూభాగంలో దాదాపు 32శాతం క్షీణించింది, 25శాతం ఎడారీకరణకు గురవుతోంది. 2015 నుండి 2019 మధ్యలో మనదేశంలో 30.51 మిలియన్ హెక్టార్ల నేల క్షీణించింది. 2019 నాటికి 9.45 శాతానికి పెరిగింది. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కాంబాట్ డెసర్టిఫికేషన్ నివేదిక ప్రకారం, మనదేశ భూభా గంలో 36.8శాతం కరువు ప్రభావిత ప్రాంతంగాఉంది. 85.44 కోట్లు (83.85శాతం) భారత జనాభా కరువు పరిస్థితులకు గురయ్యారని ఈ నివేదిక పేర్కొంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, ప్రతీ సంవత్సరం 12మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం కరవులు, ఎడారీకరణ కారణంగా నష్టపోతోంది. దీనివల్ల నిమిషానికి ఇరవై మిలియన్ టన్నుల ధాన్యం కోల్పోయినట్లే నని అంచనా. రాష్ట్రాల వారీగా చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో 14.35 శాతం, తెలంగాణలో 31.40 శాతం భూములు నిరుపయోగంగా మారాయి. రాజస్థాన్‌లో 21.23 మిలియన్ హెక్టార్లభూమి ఎడారిగా మారింది. అహ్మదాబాద్‌లోనిభారత స్పేస్ అప్లికేషన్ సెంటర్ రూపొందించిన 'ఎడారీకరణ, భూసార క్షీణత అట్లాస్' ప్రకారం దేశంలో భూసార క్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది. దేశంలోని మొత్తం 29రాష్ట్రాలకు గాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం గణనీయంగా పెరిగింది. మిజోరాంలో ఎడారీకరణ వేగంగా పెరుగుతోంది. నేల కోత లేదా క్షీణత ముఖ్యంగా వర్షపు తుఫానుల వల్ల సంభవిస్తుంది. వర్షపాతం రిల్ కోత, గల్లీ కోత, షీట్ కోత, స్ప్లాష్ కోత వంటి అనేక రకాల నేల కోతలకు దారితీస్తుంది. మానవ కార్యకలాపాలు మరొక ప్రధాన కారణం. ముఖ్యంగా సహజ వృక్షసంపదను తొలగించడం, సున్నితమైన భూముల్లో నిరంతరం సాగు చేయడం, నీటిని సమర్థవంతంగా వినియోగించుకోకపోవడం, పశువులు పచ్చిక బయళ్లను పూర్తిగా మేసివేయడం వల్ల నేల బహిర్గతమైకోతకు గురవుతుంది. అటవీనిర్మూలన, పట్టణ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వెలికితీత పరిశ్రమలు, రసాయనిక ఎరువుల అధిక వినియోగం, అక్రమ మైనింగ్, పారిశ్రామిక కాలుష్యం నేలక్షీణతకు దోహదపడుతున్నాయి. 2050నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతుల మంది కరవులకు లోనవుతారు. కరువు కారణంగా 2050 నాటికి 21.6కోట్లమంది ప్రజలు వలస వెళ్లవలసి వస్తుంది. ఇది కేవలం నీటికొరత, ఆహార అభద్రతకే దారితీయదు, అనారోగ్యాలతో పాటు పేదరికం, నిరుద్యోగానికి కూడా దారి తీస్తుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించి భారతదేశం తనజాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగాఅడుగులు వేస్తోంది. 2030 నాటికి భూసారం క్షీణించిన 26మిలియన్ హెక్టార్ల భూమిని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గుజరాత్‌లోనిబన్నీ ప్రాంతంలోగల 'రాన్ ఆఫ్ కచ్'లో చేపట్టిన భూమి పునరుద్ధరణ విజయవంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. సాధారణ అడవులతో పాటు మడఅడవులను కూడా కాపాడాలి. కొత్తగా మొక్కలను పెంచాలి. వర్షపునీరు నదులు, సముద్రాలలో వృధాకాకుండా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టాలి. నీటి వనరులను సంరక్షించాలి. భూసారపరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతోపాటుగా వ్యవసాయ భూములలో నిర్మాణాలుచేపట్టరాదు. పట్టణాలలో అధిక అంతస్తులగృహాలను నివారించాలి. ఈ సమస్యను మనం తీవ్రంగా పరిగణించాలి. ●

# పాఠశాల విద్యావ్యవస్థే జాతీయ సమైక్యతకు పునాది

దాడిశెట్టి శ్యామ్ కుమార్

దేశంలో మానవజాతిని కలవరపెడుతున్న హింసాత్మక సంఘటనలు అనాలోచిత మూర్ఖపు అనాగరిక దుశ్చర్యలు, మానవీయ సంబంధాల మధ్య పెరిగిపోతున్న అగాధం, మంచులా కరిగిపోతున్న ఆత్మీయతలు, మితిమీరిన హింస ప్రవృత్తి, అంతర్గతంగా దేశభద్రతకు విఘాతం కలిగించే స్వార్థపూరిత దేశద్రోహులు ఇలా చెప్పుకుంటూ పోతుంటే అనేకం. ఇటీవల కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం పర్యాటక ప్రదేశంలో జరిగిన నీచమైన మతోన్మాద ఉగ్రవాదం దేశాన్ని కలవర పెట్టింది. హింసాత్మక సంఘటనకు పాల్పడేపరాయి దేశ ఉగ్రవాదులకు సహకరించేటువంటి స్వదేశీయ దుర్మార్గులు కొందరు స్థానికులై దేశభక్తి, మానవీయ విలువలు కోల్పోయి, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం అహేతుకమైన చర్యగా అభివర్ణించవచ్చు. భారతదేశంలో పుట్టి పెరిగి దేశ అభివృద్ధిని కాంక్షించే ఆలోచనలు వీడి పరాయి దేశపు చెప్పుచేతల్లో దేశ రహస్యాలను తీసుకెళుతున్న వ్యక్తులు చదువుకున్నవాళ్లే కావడం శోచనీయం. ఈ క్రమంలో భారత దేశంలో దేశభక్తి జాతీయ సమైక్యత వాదం ఆవశ్యకత ఏమైపోతున్నట్టు అనే సందేహాలు కలగకమానవు. తరం మారుతున్నా భారతజాతి స్వరం ఐక్యతరాగం స్వదేశం మీదఉన్న మమకారం ఎన్నటికీ వీడొద్దనే భావన కలిగిన ఆశావాదులు లేకపోలేదు. నేటి బాలలు రేపటి భారత పౌరులుగా భారత సమాజ నవనిర్మాణానికి పునాదులుగా, మానవతా విలువలను మానవీయ కోణాలను విద్యతోపాటు దేశభక్తిని సమాంతరంగా నేర్పించాల్సిన ఆవశ్యకత ఈ తరం విద్యాబోధకుల మీదనే ఆధారపడి ఉంది అనడంలో అతిశక్తి లేదు. భారత జాతీయ సమైక్యత వాదాన్ని దేశభక్తిని విద్యార్థి దశ నుండే విద్యార్థుల మనసు అంచుల్లోకి చొచ్చుకుపోయేలా సమాజంలో ఆదర్శవంతమైన భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో నిపుణులుగా నేర్పులుగా బోధకులే కీలకపాత్ర పోషిస్తారనే వాదనలు బలంగా వినిపిస్తుంటాయి. పాఠశాలల్లో విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన దేశభక్తి సమైక్యతవాదం లౌకికవాదానికి లోబడి భారత సమాజంలో చట్టాలు సమాజంపై బాధ్యత విలువలను గుర్తించే విధంగా, జీవన విధానాలను విద్యార్థి దశ నుండే అనుసరించే విధంగా ఉపాధ్యాయులు తర్ఫీదూ ఇవ్వడానికి పాఠశాలలు కేంద్ర బిందువుగా ఉండి తీరాల్సిందే. దేశ భవిష్యత్తు భారత నవ నిర్మాణంకు పటిష్టమైన పునాదులుగా నేటి విద్యార్థులను తిరుగులేని భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిందే. అందుకే దేశం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా దేశ భద్రతకు నిబద్ధత కలిగిన దేశభక్తులుగా తయారు చేయడానికి సమైక్యతవాద భావానికి బీజం పడేది పాఠశాల స్థాయిలోనే. కాబట్టి విద్యా వ్యవస్థలు దేశ సమాజ నవనిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయనే వాదనలు బలంగా వినిపిస్తుంటాయి. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఉగ్రముఖలకు సహకరించిన కొందరు వ్యక్తులు స్వదేశంలోని పుట్టి పెరిగిన వారు కావడం గమనార్హం. దేశ ద్రోహానికి పాల్పడుతున్న



ఇలాంటి వారి జాబితా చూస్తే అసహ్యం వేస్తుంది. జాతీయ భద్రతను పణంగా పెట్టి ఉగ్రవాదులకు సహకరిస్తున్న వ్యక్తులు బాల్య దశ నుండి సరైన దిశ నిర్దేశం లేక మానవీయ కోణంలో ఆలోచించే ధోరణి తగ్గిపోవడం, హానికరమైన కనికరం లేని కఠినత్వ మనస్తత్వాలతో కొందరు క్రూరంగామారి దేశభక్తి జాతీయ సమైక్యత వాదాన్ని మరిచి క్షమించరాని దోషులుగా మిగిలిపోతున్నారు. జరిగే నష్టం జరిగిన తర్వాత ఏమి తమకు సంబంధం లేదన్నట్లుగా సమాజంలో చలామణి కావడానికి ప్రయత్నిస్తుండడం క్షమించరాని నేరమేఅవుతుందని విశ్లేషకులలో అభిప్రాయం లేకపోలేదు. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థుల జీవనగమనంలో విద్యతోపాటు భవిష్యత్తు సమాజ నిర్దేశికత ఆలోచన విధానాలను ప్రతిబింబించేలా ప్రేరణగా నిలుస్తారు. ప్రాథమిక పాఠశాల బాల్యదశలో విద్యార్థుల ఆలోచన విధానానికి బీజం పడుతుంది. పరిసరాల్లో జరుగుతున్న విషయాలపై ఆసక్తి ఈ దశలోనే పెరుగుతుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఆవశ్యకత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉంటుంది. ఈ దశలోనే విద్యతోపాటు విద్యార్థుల మనసులో మానవతా విలువలు మానవతాకోణంలో ఆలోచన విధానాలు దేశభక్తి జాతీయ సమైక్యత నైతిక విలువలతో కూడిన జీవన విధా నాలపై అవగాహన కల్పించవలసిందే. నేర ప్రవృత్తిని నిరోధించే విధంగా హింసకు తావులేని ఆదర్శవంతమైన జీవన విధానాలను జీవనగమ్యాన్ని నేర్పించాల్సిన బాధ్యత బోధకులపై ఉంటుందన్న భిన్న వాదన లేకపోలేదు. విద్యావ్యవస్థలో నేర్చుకున్నటువంటి సభ్యత సంస్కారం సరైన భావనతో ఉండే ఆలోచనలకు ఆస్కారం ఉంటుంది. సమాజంలో సరైన దిశా నిర్దేశం లేక కొన్నిసార్లు అనాలోచిత నిర్ణయాలతో కొందరు ప్రభావితం అవుతుంటారనే భిన్నవాదనలు సమాజంలో లేకపోలేదు. ఇలాంటి ధోరణి అరికట్టడానికి కేంద్ర బిందువుగా పాఠశాల విద్యావ్యవస్థ ప్రత్యేకత సంతరించుకోవాలి. విద్యావ్యవస్థలో నాణ్యమైన విద్యతోపాటు మానవీయ కోణంలో విలువైన జీవన విధానాలను విద్యార్థుల మనసులో నింపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాల్యంనుండి మంచి దేశ పౌరులుగా తయారు చేయడానికి వీలైతే ఉపాధ్యాయులు పోలీసు వ్యవస్థలు సమన్వయంగా, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన జీవన విధానాలను ప్రతిబింబించేలా పూర్తిస్థాయిలో మనసులో పదిలపరిచే సన్నివేశాలతో తరచుగా సమావేశాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేసుకుంటూపోతే, దేశ భావిభారత పౌరులుగా హింసకు తావులేని ఆదర్శవంతమైన జీవన ప్రమాణాలు కలిగిన ఆలోచన ధోరణి ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు అందుకో దానికి ఆస్కారం ఉంటుందేమో. మంచి ఆదర్శవంతమైన వ్యక్తిత్వానికి పదునుపెట్టే విధంగా పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించే విధానానికి ఉపాధ్యాయులు ప్రేరణగా నిలుస్తారనే భావన సమాజంలో దృఢంగా వినిపిస్తుంటుంది. బోధకులు విద్యార్థుల్లో బాల్య దశనుండే నేర ప్రవృత్తి కలిగిన ఆలోచనలను పూర్తిగా తొలగించేందుకు ప్రయత్నించాలి. అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి వాటి అనర్థాలను తెలియజేయాలి. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సరైన దిశ నిర్దేశాన్ని విద్యార్థులకు చేయాలి. ఏదేమైనప్పటికీ ఉపాధ్యాయులు విషయ బోధనతో సమాంతరంగా విద్యార్థులకు పటిష్టమైన దేశభక్తి దేశ సమగ్రత జాతీయ సమైక్యత భావనలపై తిరుగులేని మనస్తత్వం విద్యార్థులకు కలిగించేలా, నేర ప్రవృత్తి చెడలవాట్లకు బానిసలు కాకుండా సమగ్రమైన జీవన విధానాన్ని కొనసాగించడానికి విద్యార్థులకు మంచి సంధానకర్తలుగా వ్యవహరిస్తూ, సమాజంలో బాధ్యతగల భారతదేశ బావి పౌరులుగా తీర్చిదిద్దడానికి కేంద్ర బిందువుగా ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు అనడంలో సంశయం లేదు. ●

19-6Pg5.qxd:19-6Pg5.qxd 1/1/02 6:14 AM Page 1



# ఎవరి మధ్యవర్తిత్వం అక్కర్లేదు..



## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు స్పష్టంచేసిన ప్రధాని మోడీ

### జి-7 సదస్సు నేపథ్యంలో ఫోన్‌లో మాట్లాడుకున్న ఇరువురు నేతలు

**న్యూఢిల్లీ, జూన్ 18:** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలుకొట్టింది. ఈ విషయాన్ని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జి-7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌నకు జమ్మూ కాశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోడీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకువచ్చిందని ట్రంప్‌నకు ప్రధాని మోడీ గుర్తు చేశారు. మంగళవారం రాత్రి ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు.

ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోడీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. ఆ క్రమంలో జమ్మూకాశ్మీర్ విషయంలో మూడో పక్షం, మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌నకు మోడీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్‌మధ్య పలు దఫాలుగా చర్చలుజరిపి.. ఇరుదేశాలమధ్య యుద్ధాన్ని తానే నిలువరించానంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోడీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోడీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనంచేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలకనిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్‌పేరిట భారత్‌సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. తర్వాత పాక్‌సైతం భారత్ భూభాగంలోకి క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.



# స్కూళ్లలో హిందీ తప్పనిసరి కాదు

## మహారాష్ట్ర సర్కారు వెనకడుగు

**ముంబై, జూన్ 18:** ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి చదివే పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. తప్పనిసరి అనే పదాన్ని నోటిఫికేషన్ నుంచి తొలగించింది. ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

బుధవారం మహారాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. అందులో 'తప్పనిసరి' అనే పదాన్ని తొలగించింది. హిందీకి బదులు మరో భాషను ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అయితే, ఆ భాష నేర్చుకోవాలనే తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. అప్పుడే ఆ సబ్జెక్టు పాఠశాలలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆ భాషకు సంబంధించిన ఉపాధ్యాయుడి నియామకం కుదరకపోతే ఆన్‌లైన్ ద్వారా తరగతులు జరుగుతాయని వెల్లడించింది.

జాతీయ విద్యా విధానం (ఎన్‌ఇపి)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ద్విభాషా సూత్రానికి కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె స్పష్టం చేసింది.

ఈ క్రమంలోనే హిందీని తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనిపై 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన' (ఎంఎన్‌ఎస్) అధ్యక్షుడు రాజ్‌ఠాక్రేతోపాటు ఉద్ధవ్‌ఠాక్రే నుంచి కూడా తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో దీనిపై పోరాడేందుకు ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

# డ్రగ్స్ విక్రయిస్తున్న 8 మంది అరెస్టు

**హైదరాబాద్ జూన్ 18 ప్రభాతవార్త:** బెంగూళూరు నుంచి తక్కువ ధరలకు డ్రగ్స్ తీసుక రావడం ఎక్కువ ధరలకు ఎండిఎంఎ డ్రగ్స్‌ను అమ్మకాలు జరుపుతున్న ముఠా సభ్యులతోపాటు కొనుగోలు దారులను ఎస్‌టిఎఫ్‌బి టీమ్ సిబ్బంది పట్టుకున్నారు. వరాల దీక్షిత్, కొండబొయిన వరణ్ తేజ్ ఇద్దరు కలిసి బెంగూళూరు నుంచి తక్కువ ధరలకు ఎండిఎంఐ డ్రగ్స్‌ను తీసుకు వచ్చి, ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుపుతుండగా ఎస్‌టిఎఫ్‌బి టీం సిఐ భిక్షా రెడ్డి, ఎస్ఐ బాలరాజు, సంధ్య సిబ్బంది కలిసి 6.34 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. డ్రగ్స్‌ను కొనుగోలు చేయడానికి వచ్చిన భాషాపాగ ప్రవీణ్‌రాజ్, ఎండి అస్లామ్ హుస్సెన్, సంగ ప్రేమ్ సాయిలు కొనుగోలు సమయంలో పట్టుకున్నారు. వీరి వద్ద ఉన్న రెండు బైక్‌లను, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న డ్రగ్స్‌ను, నిందితులను అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

**1.248 కేజీల గంజాయి పట్టివేత**

ధూల్‌పేట్ బలరామ్ గల్లీలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరనకు ఎస్‌టి ఎఫ్‌ఎ టీమ్ సిబ్బంది 1.248 కేజీల గంజా యిని పట్టుకున్నారు. ధూల్‌పేట్‌కు చెందిన నలుగురుపై కేసు నమోదు చేసినట్లు టీమ్ నంద్యాల అంజి రెడ్డి తెలిపారు. దుర్గేష్ సింగ్, గూలాబ్‌సింగ్, కాళీబాయిలను అరెస్టు చేశారు. రాజుసింగ్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# ట్రంప్‌తో ఏం మాట్లాడారో మోడీ అఖిలపక్షానికి చెప్పాలి

## కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్



**న్యూఢిల్లీ, జూన్ 18:** అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఏం మాట్లాడారో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వివరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మూడు దేశాల పర్యటలన ముగించుకుని తిరిగి రాగానే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్ సైనికాధిపతి అసిమ్ మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యం ఇవ్వడం భారత్ దౌత్య వ్యూహానికి పెద్ద దెబ్బ. పహల్గాం దాడికి ముందు రెచ్చగొట్టేలా ప్రకటనలు చేసిన మునీర్‌కు ట్రంప్ ఆతిథ్యంపై భారత్ అసంతృప్తిని టెలిఫోన్ సంభాషణలో మోడీ చెప్పి ఉండాల్సింది. కార్గిల్ యుద్ధం తర్వాత రివ్యూ కమిటీ ఏర్పాటు చేసినట్లే పహల్గాంపై కూడా రివ్యూ కమిటీ ఏర్పాటు చేయాలి. అప్పట్లో కార్గిల్ యుద్ధం ముగిశాక ఏర్పాటు చేసిన రివ్యూ కమిటీకి ప్రస్తుత విదేశాంగ మంత్రి జైశంకర్ తండ్రి కె.సుబ్రమణ్యమ్ నేతృత్వం వహించారు. వాణిజ్య ఒప్పందం పేరుతో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చినట్లు అమెరికా అధ్యక్షుడు చేస్తున్న వ్యాఖ్యలను పార్లమెంట్‌లో ఖండించాలి' అని రమేశ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

'ట్రంప్‌తో పాక్ సైన్యాధిపతి మునీర్ భోజనం చేయడం, అమెరికా పాకిస్థాన్‌ను భాగస్వామిగా పేర్కొనడం భారత్‌కు ఎదురుదెబ్బ. అలాగే కాల్పుల విరమణ కోసం ట్రంప్ మధ్యవర్తిత్వం వహించడంపై మే 10 నుంచి ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడలేదు. ట్రంప్ 14సార్లు చేసిన కామెంట్స్‌పై ప్రధాని మోడీకి మౌనం వీడటానికి 37 రోజులు పట్టింది. ప్రధాని మోడీ తిరిగి వచ్చిన వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ట్రంప్‌తో 35 నిమిషాలు మాట్లాడిన విషయాలు అన్ని వివరించాలి. అలాగే ట్రంప్‌తో మోడీ చర్చించిన అన్ని విషయాలను చెప్పడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించాలని మేం డిమాండ్ చేస్తున్నాం' అని జైరామ్ రమేశ్ అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్, పాక్ మధ్య ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ట్రంప్‌నకు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మధ్యవర్తిత్వాన్ని అనుమతించలేదని, ఇక ముందు కూడా అలా జరగదని చెప్పారు. మరోవైపు ట్రంప్‌ను భారత్‌కు రావాలని మోడీ ఆహ్వానించారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు.



# అమర్‌నాథ్ యాత్రకు లైన్‌క్లియర్..

## యాత్రికుల భద్రతకు 'ఆపరేషన్ శివ'

### జూలై 1 నుంచి ఆగస్టు 10 వరకు 'నో ఫ్లయింగ్ జోన్'

### 50 వేల మంది బలగాలతో భారీ భద్రత

**శ్రీనగర్, జూన్ 18:** పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు హాజరయ్యే యాత్రికుల భద్రత దృష్ట్యా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమర్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వెళ్లే అన్ని మార్గాలను జూలై 1 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటిస్తూ కేంద్ర పాలిత ప్రాంత హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ కాలంలో డ్రోన్లు, బెలూన్లు, ఇతర విమానయాన సాధనాల వినియోగంపై పూర్తి నిషేధం విధించింది. ఈ యేడాది అమర్‌నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభమై ఆగస్టు 8న ముగియనుంది. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన ఈ యాత్ర నేపథ్యంలో ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి తీవ్రవాద ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికలు అందాయి. ముఖ్యంగా ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ మైదానంలో జరిగిన ఉగ్రదాడి, మే నెలలో భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన నాలుగు రోజుల సాయుధ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. యాత్రికుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు భద్రతా దళాలు 'ఆపరేషన్ శివ'ను ప్రారంభించాయి. పహల్గాం, బల్తాల్ మార్గాల్లో యాత్రికులకు రక్షణ కల్పించడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా సుమారు 50,000మంది పారామిలిటరీ సిబ్బంది, జమ్మూ కాశ్మీర్ పోలీసులతో కలిసి యాత్ర మార్గాల్లో ప్రతిరోజూ రోడ్ ఓపెనింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తారు. మార్గమధ్యంలో పేలుడు పదార్థాలు, ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు (ఐఇడిలు) ఏమైనా ఉంటే గుర్తించి నిర్వీర్యం చేస్తారు.

ఈ యేడాది తొలిసారిగా యాత్రికుల కాన్వాయ్ కదలికల సమయంలో రక్షణగా జామర్లను కూడా మోహరించనున్నారు. ఇప్పటికే భద్రతా దళాలు నిర్దేశిత యాత్రా మార్గాలను తమ అధీనంలోకి తీసుకున్నాయి. కేంద్రపాలిత ప్రాంతం అంతటా అదనపు బలగాలను కూడా మోహరించారు. బహుళ అంచెల భద్రతా వ్యూహం, జామర్లు, మానవరహిత విమానాలపై ఆంక్షలు వంటి సాంకేతిక చర్యలతో ప్రతి యేటా హిమాలయ పుణ్యక్షేత్రానికి తరలివచ్చే వేలాది మంది యాత్రికుల భద్రత మరింత పటిష్టమవు తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# అహ్మదాబాద్ మృతదేహాలు 163 గుర్తింపు

**అహ్మదాబాద్, జూన్ 18:** ఎయిరిండియా బోయింగ్ విమానానికి అహ్మదాబాద్‌లో ప్రమాదం వాటిల్లిన అయిదురోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. దీనికోసం డిఎన్‌ఎ పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతిక కాయాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నెల 12న బిజె వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్లసాయంతో కిందకి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా మరోవైపు నుంచి వీరు కిందకి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయ సాయం అందించడానికి గుజరాత్ రాష్ట్ర న్యాయసేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది. సభర్వాల్ సేవల్ని గుర్తుచేసుకున్న సహచరులు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమీత్ సభర్వాల్‌కు ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తు చేసుకున్నారు.

మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్ - 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు.

# ఆ నాలుగు సబ్ వేరియంట్లవల్లే కరోనా వ్యాప్తి

**పుణే, జూన్ 18:** దేశవ్యాప్తంగా ఇటీవల మళ్లీ కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న విషయం తెలిసిందే. తాజా పెరుగుదలకు ఒమిక్రాన్‌కు చెందిన నాలుగు ఉపరకాలే కారణమని పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) వెల్లడించింది. జీనోమ్ సీక్వెన్సింగ్‌లో ఈ కొత్త ఉపరకాలను గుర్తించినట్లు పేర్కొంది. వ్యాక్సిన్ సామర్థ్యాలను అంచనా వేయడంలో తాజా ఫలితాలు దోహదం చేస్తాయని తెలిపింది. 'దేశవ్యాప్తంగా నమోదవుతున్న కేసుల నమూనాలకు జన్యుపదార్థ విశ్లేషణ నిర్వహించగా ఒమిక్రాన్‌కు సంబంధించి నాలుగు ఉప రకాలు వెలుగు చూశాయి. ఎల్ఎఫ్ 7, ఎక్స్ఎఫ్‌జి, జెఎన్ 1.16, ఎన్‌బి 1.8.1 వేరియంట్లుగా గుర్తించాం. తొలుత జెఎన్ 1.16 కారణంగా కేసులు పెరిగినప్పటికీ.. మే నుంచి ఎక్స్ఎఫ్‌జి వేరియంట్ ప్రభావం ఎక్కువగా ఉంది. ఎల్ఎఫ్ 7, ఎల్‌పి 81.2లు కలిసి ఎక్స్ఎఫ్‌జిగా రూపాంతరం చెందాయి' అని ఎన్ఐవి పుణే డైరెక్టర్ డాక్టర్ నవీన్‌కుమార్ వెల్లడించారు. కొత్త వేరియంట్లను ఎప్పటికప్పుడు వేరుచేస్తూ జీనోమ్ సీక్వెన్సింగ్ చేపడుతున్నామని చెప్పారు. ఏప్రిల్ రెండోవారం నుంచి దేశంలో కరోనా వైరస్ కేసులు వెలుగు చూడడం మొదలైంది. కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,486 కొవిడ్ -19 క్రియాశీల కేసులు ఉన్నాయి. జనవరి 1 నుంచి ఇప్పటివరకు 113మంది ప్రాణాలుకోల్పోయారు.

# సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొన్న రమేష్ విశ్వాస్!



**అహ్మదాబాద్, జూన్18:** అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం ఘటనలో మృత్యుంజయుడిగా నిలిచిన ఏకైక వ్యక్తి రమేశ్ విశ్వాస్ కుమార్ స్వల్పగాయాలతో ఆసుపత్రిలో చేరిన అతడు డిశ్చార్జ్ అయ్యాడు. ఆ వెంటనే అతడు తన సోదరుడి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. ఈ దృశ్యం నెట్టింట ఎమోషనల్‌గా మారింది. ఇదే విమానంలో అతడితో పాటు ప్రయాణించిన అతడి సోదరుడు అజయ్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విశ్వాస్ కుమార్ మంగళవారంరాత్రి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాడు. డిఎన్‌ఎ పరీక్షలు పూర్తయిన తరువాత అతడి సోదరుడి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అధికారులు అందించారు. యుకె నుంచి ఇప్పటికే అతడి బంధువులు ఇక్కడికి చేరుకున్నారు. దయ్యూకు చెందిన విశ్వాస్, అజయ్ తమ కుటుంబసభ్యులతో గడిపిన అనంతరం లండన్‌కు వెళుతుండగా ఈ విమాన ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం దయ్యూలో అజయ్ అంత్యక్రియలు నిర్వహించారు. అతడు సోదరుడి పాడె మోస్తున్న వీడియోలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ రమేష్ విశ్వాస్‌ను ఆసుపత్రిలో ప్రధాని మోడీ పరామర్శించిన విషయం తెలిసిందే.





# పాకిస్థాన్‌లో బాంబు పేలుడు

## పట్టాలు తప్పిన జాఫర్ ఎక్స్‌ప్రెస్

**ఇస్లామాబాద్, జూన్ 18:** పాకిస్థాన్‌లో రైల్వే ట్రాక్‌పై బాంబు పేలుడు సంభవించింది. దీంతో అటుగా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. స్థానిక మీడియా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. బుధవారం సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. దీని కారణంగా మూడు అడుగుల గుంత పడిందని పోలీసులు తెలిపారు. రైలు మార్గంలో ఐఇడి బాంబు అమర్చడం వల్ల పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు నేపథ్యంలో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లోని ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

కాగా.. ఇదే రైలు మార్చిలో హైజాక్‌కు గురైన సంగతి తెలిసిందే. పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ఈ రైలును హైజాక్ చేశారు. అందులోని వందలాది మందిని బందీలుగా తీసుకొన్నారు. ఈ క్రమంలో వారిని రక్షించడానికి వెళ్లిన పాక్ భద్రతాధికారిని కూడా హతమార్చారు. ఆ తర్వాత పాక్ అధికారులు ఆపరేషన్ చేపట్టి బందీలను విడిపించారు.

# భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మళ్లీ వాయిదా!



**న్యూఢిల్లీ, జూన్18:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. జూన్ 19న రోదసి యాత్ర ఉంటుందని తొలుత ఇస్రో తెలిపినప్పటికీ అది 22కు వాయిదా పడింది. ఇప్పటికే సాంకేతిక కారణాలతో యాక్సియం-4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కోసం ఉపయోగిస్తున్న ఫాల్కన్ - 9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్లు అధికారులు గుర్తించడంతో ఈ నెల 11న జరగాల్సిన ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ సమస్య పరిష్కారమైనట్లు తెలిపిన ఇస్రో 19న రోదసి యాత్ర ఉంటుందని వెల్లడించింది. అయితే తాజాగా మరోసారి వాయిదా పడినట్లు ఇస్రో తెలిపింది. ప్రయోగ తేదీపై ఇస్రో బృందం యాక్సియం స్పేస్‌తో సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రయోగ సంసిద్ధతపై నాసా, స్పేస్ ఎక్స్‌తో యాక్సియం స్పేస్ సంప్రదింపులు జరిపింది. ఇటీవల చేపట్టిన మరమ్మతులు, వాతావరణ పరిస్థితులు, సిబ్బంది ఆరోగ్యపరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జూన్22ను తదుపరి ప్రయోగ తేదీగా యాక్సియం స్పేస్ వెల్లడించింది అని ఇస్రో తెలిపింది. యాక్సియం - 4 కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు రోదసియాత్ర చేపట్టనున్నారు. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ యాక్సియం స్పేస్ ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ, ఐరోపా అంతరిక్ష సంస్థలు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ కాప్సూల్‌ను ఫాల్కన్ -9 రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ ప్రయోగం తొలుత మే 29న జరగాల్సి ఉంది.

అయితే వాతావరణం అనుకూలించకపోవడం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడుతోంది. ఇక, భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14 రోజల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోడీ, పాఠశాల విద్యార్థులు ఇతరులతో ముచ్చటిస్తారు.

# బీహార్‌లో పిడుగుల బీభత్సం 14 మంది మృతి

**పాట్నా, జూన్ 18:** బీహార్‌లో వరుసగా పిడుగులు పడటం అక్కడి ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులు భయపెడుతున్నాయి. గత 24గంటల్లో 6 జిల్లాల్లో 14 మంది పిడుగుల కారణంగా మరణించినట్లు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షల పరిహారం ప్రకటించారు. బక్సర్‌లో నలుగురు, వెస్ట్ చంపారన్‌లో ముగ్గురు, కటిహార్‌లో ఇద్దరు, కైమూర్‌లో ఒకరు, లక్ష్మీసరాయ్‌లో ఇద్దరు, సీతామర్హిలో ఒకరు పిడుగులు కారణంగా మరణించారు. మృతుల కుటుంబాలకు సిఎం సానుభూత తెలిపారు.

# జమ్మూకాశ్మీర్‌లో తిరిగి ప్రారంభమైన పర్యాటకం!



**శ్రీనగర్, జూన్18:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకాశ్మీర్‌లో మూతబడిన పలు పర్యాటక ప్రదేశాలు, ఉద్యానవనాల్లో తిరిగి కోలాహలం నెలకొంది. పర్యాటకులు, స్థానికులు వీటిని సందర్శించి ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 16 పార్కులను తిరిగి ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఉద్యాన వనాలను సంరక్షించేందుకు, భద్రతను పెంపొందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో పహల్గాంలోని బేతాబ్ లోయ సహా ఎనిమిది పార్కులు, రెండో విడతగా జమ్మూలోని ఎనిమిది ఉద్యానవనాలను తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ మళ్లీ లాభాల్లోకి..!

7వ తరువాయి ..

2025 ప్రారంభంలో రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో రూ 10,300 కోట్లు ఈక్విటీ రూపంలో, రూ.1,140 కోట్లు ప్రిఫరెన్షియల్ షేర్లుగా మంజూరు చేశారు. ఈ ఆర్థిక మద్దతుతో సంస్థ మళ్లీ పనిచేసే స్థితికి చేరుకుంది.

### ఉత్పత్తి సామర్థ్యంలో వృద్ధి..

2024 అక్టోబరులో రెండవ బ్లాస్ట్ ఫర్నేస్ మళ్లీ ప్రారంభించడంతో ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ప్రస్తుతానికి రోజుకు సగటున 13,485 మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేస్తోంది. ప్లాంట్ సామర్థ్యం వినియోగం 98శాతం వరకు చేరడంతో, ఇది సంస్థ పునరుత్తానానికి గొప్ప సంకేతంగా మారింది. మూడవ బ్లాస్ట్ ఫర్నిచర్ జూన్‌లో తిరిగి ప్రారంభం కానున్నది. అది ప్రారంభం జరిగితే ప్లాంట్ పూర్తి ఉత్పత్తి సామర్థ్యం సాధించినట్లే. క్రిష్ణ,గోదావరి,కావేరి బ్లాస్ట్ ఫర్నిచర్ లు పూర్తి స్థాయిలో పనిచేస్తే గణనీయమైన లాభాలు ఉక్కు కర్మాగారం సొంతం కావడం పూర్వ వైభవం పొందడం ఖాయం.

### కీలక గణాంకాలు..

2023-24 సంవత్సరానికి టర్నోవర్ రూ.12,429 కోట్లు, 2023-24 నికర నష్టం రూ 3,943 కోట్లు 2022-23 నికర నష్టం....రూ 2,859 కోట్లు, రా మెటీరియల్స్ ఖర్చు...రూ 16,997 కోట్లు కాగా ఉద్యోగుల సంఖ్య సుమారు 5,000 మంది

### మార్కెట్ విస్తరణ..

ఆర్ఐఎన్ఎల్ సంస్థ ప్రైవేట్ పరిశ్రమలతో నేరుగా ఒప్పందాలు చేసుకోవడం, టెండర్ల ప్రక్రియలో సరళీకరణ, నేరుగా డీలర్లకు విక్రయాలు మొదలైన వ్యూహాలతో మార్కెట్ వాటాను పెంచుకుంటోంది. అలాగే అంతర్జాతీయంగా విశాఖ ఉక్కుకు నాణ్యతలో మంచి పేరుంది. దీని ఉత్పత్తు లను రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుంది. దింతో సంస్థ మార్కెట్ లో నిలదొక్కుకొని మళ్ళీ అభివృద్ధి బాట పట్టే అవకాశం సుస్పష్టం.

### ముందు నిలకడ అవసరం...

ఇప్పటికి కనిపిస్తున్న లాభాలు శుభ పరిణామమే అయినా, దీర్ఘకాలికంగా సంస్థ నిలదొక్కుకోవాలంటే కొన్ని కీలక చర్యలు అవసరం. ముఖ్యంగా ఖనిజ వనరులపై ఆధారపడకుండా స్వంత వనరులు పొందడం, ఉత్పత్తి వ్యయాలను తగ్గించడం, మోడర్నైజేషన్ పై దృష్టిపెట్టడం కీలకం. విశాఖ ఉక్కు పరిశ్రమ మళ్లీ లాభాల బాట పట్టిన అంశం స్థానిక ఆర్థిక వ్యవస్థకు, కార్మికులకు, పరిశ్రమాభివృద్ధికి శుభ సంకేతం. ప్రభుత్వ మద్దతుతో బలోపేతమవుతున్న ఈ సంస్థ నిలకడగా లాభాలు సాధించేందుకు మరింత ప్రణాళికాబద్ధత అవసరం అని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో పచ్చని పంట పొలాలలో యోగసాధన



పద్మనాభం, జూన్ 18, ప్రభాతవార్త

విశాఖపట్నం పట్టణంలో ఈ నెల 21 న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో పచ్చని పంట పొలాలకు పాకింది. ఈ యోగా దినోత్సవంను విజయవంతం చేయడానికి అధికారులు,ప్రజాప్రతినిధులు గత వారం రోజుల నుండి విశేషంగా కృషి చేస్తున్నారు. దీంతో గ్రామాలలో ప్రజలకు పంట పొలాలలో యోగాసానాలపై శిక్షణ ఇస్తున్నారు. మండలంలో ఉన్న 16 గ్రామ సచివాలయ పరిధిలో సుమారు ఏడు వేల మందికి యోగాసానాలపై ప్రతి రోజు శిక్షణ ఇస్తున్నారు. పంటపొలాలోనే కాకుండా చదునుగా ఉండే చెరువులు, కోనేర్లులలో కూడా యోగాసనాలు వేస్తున్నారు. ఇప్పటికే ఎంపీపీ రాంబాబు పిలుపు మేరకు గ్రామాలలో సన్నాహక సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# యోగాంధ్రకు భారీ భద్రత

**-12 వేల మంది పోలీసులతో బందోబస్తు -బీచ్ రోడ్డులో 326 కంపార్ట్‌మెంట్లు సిద్ధం -ప్రతి 40 అడుగులకో చిన్న వేదిక -ప్రధాన డయాస్కు ఇరువైపులా భారీ బందోబస్తు -బీచ్ వెంబడి 2000ల సీసీ కెమెరాలు ఏర్పాటు -తీరంలో 11 యుద్ధనౌకలపై తూర్పు నౌకాదళం యోగాసనాలు -యోగసాధకులను ప్రాంగణాలకు తరలించడానికి 10 వేల వాహనాల వినియోగం -182 మంది పోలీసులకు అస్త్రం యాప్‌పై రెండు రోజుల శిక్షణ -కమాండ్ అండ్ కంట్రోల్ ను సందర్శించిన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా -నేడు ట్రయల్ యోగా**

7వ తరువాయి ..

సిద్ధం చేస్తున్నారు. ప్రతి 40 అడుగులకో చిన్న వేదిక ఉండనుంది. విశాఖ తీరంలో 11 యుద్ధనౌకలను నిలిపి వాటిపై తూర్పు నౌకాదళం యోగా దినోత్సవం నిర్వహించనుంది.యోగా కార్యక్రమం నేపథ్యంలో బీచ్ వెంబడి 2000ల సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటుచేశారు. 326 కంపార్ట్‌మెంట్ల బాధ్యతలను ఏడుగురు ఐఏఎస్ అధికారులకు అప్పగించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సేవలపై శిక్షణ ఇచ్చారు. మొత్తం 6300 మంది వాలంటీర్లను ఈ కార్యక్రమానికి వినియోగించనున్నారు.1.25 లక్షల మంది యోగసాధకులను ప్రాంగణాలకు తరలించనున్నారు. వీరి తరలింపునకు 10 వేలకు పైగా వాహనాలు వినియోగిస్తారు. బయట నుంచి వచ్చేవారు ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా వచ్చి, వెళ్లేలా ప్రణాళికపై అధికారులు ద్రుష్టి సారించారు. విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టీ ఆధ్వర్యంలో ప్రధాన వేదిక పర్యవేక్షణకు ఇద్దరు మహిళా ఐపీఎస్లను కేటాయించారు. ఐపీఎస్ ఫకీరప్ప మరో వేదికను పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు ఏసీబీ, సీఐడీ సహా అన్ని రక్షణ వ్యవస్థలూ కాపలా కాయనున్నాయి.నేడు ట్రయల్ యోగా నిర్వహించనున్నారు. అందుకే ఇప్పటికే విశాఖ బీచ్లో ఆంక్షలు మొదలయ్యాయి. విధ ప్రాంతాల్లో భద్రతా చర్యలతో పాటు పర్యవేక్షణా కార్యక్రమాలకు ప్రణాళికలు చేపట్టారు. అంతేకాకుండా ఎక్కడా ఏ ఆటంకం కలగకుండా రెవెన్యూ, జీవీఎంసీ, స్థానిక పోలీసులకు విధులప్పగించారు.ఏపీ వ్యాప్తంగా 26జిల్లాల నుంచి ప్రత్యేక పోలీసు బలగాలు విశాఖకు రావడంతో వారికి లాడ్జీలు, కల్యాణ మండపాలు, కన్వెన్షన్ హాళ్లలో వసతి కల్పించారు.భోజన సౌకర్యం కోసం విశాఖ నేర విభాగ పోలీసులు ఏర్పాట్లు చేపట్టారు. యోగాంధ్ర ఈవెంట్ ట్రాఫిక్ నిర్వహణ కోసం పోలీసులు అస్త్రం యాప్ ను వినియోగం పై ద్రుష్టి సారించారు. అందుకనే అస్త్రం యాప్ పై 182 మంది పోలీస్ సిబ్బందికి రెండు రోజులు శిక్షణ ఇస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమం సమయంలో పార్కింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అస్త్రం యాప్ లైవ్ పార్కింగ్ సమాచారం అందిస్తుంది. అలాగే ప్రజలు యాప్ ద్వారా ట్రాఫిక్ అప్డేట్స్, పార్కింగ్ సమాచారం తెలుసుకోవచ్చు , సంఘటనల నివేదికలు పంపించవచ్చు.21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సీఎం చంద్రబాబు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.



**కమాండ్ అండ్ కంట్రోల్‌ను సందర్శించిన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 21న విశాఖ మహా నగరంలో ప్రతిష్టాత్మకం గా నిర్వహించనున్న యోగా కార్యక్రమం నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ ను బుధవారం రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ప్రత్యక్షముగా సందర్శించారు. అనంతరం పోలీస్ప ఫోర్స్ కు పలు ఆదేశాలు జారీ చేసారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### విశాఖ జిల్లా అధ్యక్షులు కె కె రాజు వెల్లడి



విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ వివిధ హెూదాలలో నూతనంగా నియమితుల్కైన పలువురు నాయకులు బుదవారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పట్నం జిల్లా అధ్యక్షులు విశాఖ ఉత్తర నియెఆజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేపథ్యంలో కె కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వైసీపీ పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.

## రమణను పరామర్శిస్తున్న వైకాపా నేత ఇల్లపు రాము



గాజువాక,జూన్ 18,ప్రభాతవార్త

ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న వైఎస్సార్సీపీ బీసీ నాయకుడు ఎన్నేటి రమణను తన స్వగృహంలో బుధవారం 87వ వైకాపా సీనియర్ నాయకులు ఇల్లపు రాము పరామర్శించారు. ఈ సందర్భంగా ఇల్లపు రాము మాట్లాడుతూ పార్టీ లో చురుక్కుగా వ్యహరించిన రమణ అనారోగ్యంతో ఇంటి వద్ద ఉండడం బాధాకరమనిఅన్నారు. త్వరగా కోలుకొని తిరిగి పూర్తి ఆరోగ్యంతో బయట పడేందుకు భగవంతుడు ఆయనకు శక్తి ని ప్రసాదించాలని దేవుడు ని ప్రార్థించినట్లు ఇల్లపు రాము తెలిపారు. ఆ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

# యోగాంధ్ర ఎఫెక్ట్..!

**బీచ్ రోడ్డు మూసివేతతో వాహనదారుల ఇక్కట్లు -ఇతర మార్గాల్లో పెరిగిన రద్దీ -ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఇరుక్కొని అవస్థలు**



7వ తరువాయి ..

రోజులు పాటు మూసివేస్తే పరిస్థితి ఆలోచించండి.. ఈనెల 21వ తేదీన విశాఖలో జరగబోయే ప్రతిష్టాత్మకమైన వరల్డ్ యోగ దే కార్యక్రమానికి గాను భద్రతా పరిస్థితులు ఇతర ఏర్పాట్లు దృష్ట్యా బీచ్ రోడ్డు ను బుధవారం నుండి శనివారం రాత్రి వరకు పూర్తిగా మూసి వేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.. అన్నట్టుగానే బుధవారం బీచ్ రోడ్డున మూసివేసి ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు.. ఇంకేముంది అటువైపుగా ప్రయాణించాల్సిన వాహనాలన్నీ ఇతర రహదారులపై ప్రయాణించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ సంతరించుకుంది.. వాహనదారులందరూ ఎక్కడికి అక్కడ పద్మవ్యూహంలో ఇరుక్కుని అవస్థలు పడుతున్నారు.. మొత్తం బీచ్ రోడ్ ను మూసివేయడం వల్ల ఇతర మార్గాల్లో వాహనాల రద్దీ పెరిగింది. మధురవాడ నుంచి నగరంలోకి వచ్చే జాతీయ రహదారి మార్గం రెండు వైపులా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. మద్దిలపాలెం, వెంకోజీపాలెం, హన్మంతువాక, విశాఖ వేలీ జంక్షన్, జూపార్క్ ఎండాడ, పిఎంపాలెం, మధురవాడ ప్రాంతాల్లో వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. మరో మూడురోజుల పాటు వాహనాల మళ్లింపు కొనసాగనున్న నేపథ్యంలో బారీ ట్రాఫిక్ జామ్‌తో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే 21వ తేదీన జరగబోయే యోగాంధ్రా నాడు విశాఖలోని ట్రాఫిక్ సమస్య ఏ స్థాయిలో ఉంటుందో ఊహించవచ్చు.. కావున యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్న పలు శాఖల అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి రద్దీ నివారణకు చర్యలు చేపడితేనే యోగాంధ్ర కార్యక్రమం రోజున విశాఖలో ట్రాఫిక్ సాఫీగా నడుస్తుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలించిన హెూమ్ మంత్రి



విశాఖపట్నం, జూన్ 18 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో భాగంగా ఏయూలోని యోగాంధ్ర కమాండ్ కంట్రోల్ సెంటర్ ను హెూం మంత్రి అనిత పరిశీలించారు. యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భారీఎత్తున ప్రజలు తరలిరానున్నందున ట్రాఫిక్ పరంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో సీసీ టీవీలు, నిఘా కోసం డ్రోన్లు ఉపయోగించాలని ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపు వంటి అంశాలపై దృష్టి సారించి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెూం మంత్రి ఆదేశించారు.

# కేంద్రం నిధులతోనే విశాఖలో యోగాంధ్ర

**జగన్మోహన్‌రెడ్డివి శవ రాజకీయాలు : మంత్రి అనగాని సత్యప్రసాద్**



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 21న విశాఖలో కేంద్రం నిధులతోనే యోగాంధ్ర నిర్వహిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం నగరంలోని దస్పల్లా హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి , కేంద్ర రాష్ట్ర మంత్రులు యోగాంధ్ర కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. 365రోజుల్లోని కూటమి పాలనలో 365మంచి కార్యక్రమాలుచేశామని ఆనందం వ్యక్తం చేశారు. వీటిలో షైనింగ్ స్టార్స్ అనే మంచి కార్యక్రమాలు కూడా నిర్వహించామని తెలిపారు. పాఠశాల కళాశాలల అడ్మిషన్ టైమ్‌కి తల్లికి వందనం పథకం అందించినట్టు చెప్పారు. హౌస్ మ్యాపింగ్ అనేది పెద్ద సమస్యగా మారిందని, దీనిపై తగు చర్యలు త్వరలో చేపడతామని ప్రకటించారు. కేంద్ర నిధులతోనే యోగాంధ్ర నిర్వహిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నిర్బంధ రాజకీయాలకు చిరునామాగా వైసీపీ పాలనను అందరూ చూశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పరిపాలన చూడలేక అకృత్యాలకు కుట్రలకు వైసీపీ పాల్పడుతుందని జగన్మోహన్‌రెడ్డి సైకో గా మారారని ఎద్దేవా చేశారు. నేరస్థులకు మద్ధతుగా నిలుస్తున్న జగన్ పైశాచికం రోజురోజుకి పెచ్చు మీరుతోందన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి బాల వీరాంజనేయస్వామి, విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ , ఆర్ అండ్ బి భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ పాల్గొన్నారు.

## మడమ తిప్పిన జగన్....మాట తప్పని లోకేష్

7వ తరువాయి ..

చాటారని అన్నారు. ఇపుడు రాష్ట్రంలో ప్రతి తల్లి కళ్లలో వెలుగులు నింపిన ఘనత లోకేష్ కు దక్కుతుందని అన్నారు. దీంతో ఖంగుతిన్న వైసీపీ నాయకులు లోకేష్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, అయితే డబ్బులు అందుకున్న తల్లులు వాస్తవాలు తెలుసుకుని కూటమి ప్రభుత్వంకు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు స్వామి, బిసి జనార్దన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత యోగాంధ్రలో కీలకం కావాలి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

ఈ నెల 21వ తేదీన విశాఖపట్నం భీమునిపట్నం బీచ్ రోడ్డులో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది 8వ పేజీలో

## యోగా వేడుకలో పాల్గొనే ప్రజలకు రవాణా సదుపాయంపై మంత్రుల సమీక్ష




# మడమ తిప్పిన జగన్....మాట తప్పని లోకేష్

### తల్లికి వందనంతో తల్లుల కళ్లలో వెలుగులు

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మంత్రి నారా లోకేష్ సత్తా చాటుకుని తండ్రికి తగ్గ తనయుడు గా నిరూపించుకున్నారని ఆర్థిక శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల క్యాంపెయిన్ లో వైస్ జగన్ మోహన్ రెడ్డి, జగన్ సతీమణి భారతి రెడ్డి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పారని అన్నారు. భారతి రెడ్డి వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో కూడా వైరల్ గా మారిందని, తీరా గెలిచాక ఒక్కరికే ఇచ్చి జగన్ మడమ తిప్పారని అన్నారు. 2024 ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం విద్యా శాఖలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. కీలకమైన ఈ శాఖ ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అప్పగించారని అన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు జమ చేసి ఇచ్చిన మాట తప్పకుండా హామీ అమలు చేసి లోకేష్ సత్తా 6వ పేజీలో






## ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టాలి

### యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి : మంత్రి నారాయణ, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా

## యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎంపీ శ్రీభరత్


విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త

యోగా కేవలం ఆధ్యాత్మిక జాగృతికి సాధనం మాత్రమే కాదు, మానసిక, శారీరక శక్తిని పెంచే అద్భుత ప్రక్రియ అని ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. శ్రీ వరాహ నరసింహ స్వామి పుణ్యస్థలంలో బుధవారం ఉదయం జరిగిన ఈ యోగా కార్యక్రమం పాల్గొన్నవారికి ప్రత్యేక అనుభూతిని అందించిందని అన్నారు. ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని, యోగా సాధన ద్వారా 8వ పేజీలో



## విశాఖ స్టీల్‌ప్లాంట్ మళ్లీ లాభాల్లోకి..!

### కేంద్రం నుంచి భారీ ఆర్థిక ప్యాకేజ్‌తో ఊపిరి పీలుస్తున్న ఉక్కు దిగ్గజం




గాజువాక, జూన్ 18, ప్రభాతవార్త

ప్రతీ ఏటా నష్టాల్లో నిలకడగా కొనసాగుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇటీవల లాభాల్లోకి వచ్చిందని వార్తలు వెల్లడి చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఓ వీడియో రీల్‌లో ఈ విషయాన్ని స్పష్టంగా వెల్లడించారు. దీని ప్రకారం విశాఖ ఉక్కు సంస్థ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్ )మళ్లీ లాభాల బాట పట్టినట్లు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ఏడాది మార్చిలో రూ.10కోట్లు లాభాలు ఆర్జించగా ఏప్రిల్‌లో అది రెండింతలు కాగా మేలో మళ్ళీ రెండింతలు అవడం ఉక్కు కు శుభ సూచకంగా కనబడుతుంది.

**పునరుద్ధరణకు కేంద్రం భారీ ప్యాకేజ్...**

ప్లాంట్ ఆర్థికంగా తీవ్రమైన నష్టాల ఊబిలోకి దిగిపోయిన సమయంలో కేంద్ర ప్రభుత్వం 6వ పేజీలో

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

### రంపచోడవరం ఏజెన్సీ కింటుకురు ప్రాంతంలో ఘటన



రంపచోడవరం, జూన్ 18, ప్రభాతవార్త

పాపికొండల అభయారణ్యం ప్రాంతంలో మంగళవారం రాత్రి జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ ఏఓబి జోనల్ మెంబర్ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ బిరుసు మృతి చెందారు. ఈయనతోపాటు మరో ఇద్దరు మహిళా మావోయిస్టు నేతలు ఏవోబి స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ లక్ష్మీ చైతన్య అలియాస్ అరుణ అలియాస్ రూపీ, మరో మహిళా మావోయిస్టు సభ్యురాలు అంజు మృతి చెందారు. చతిస్గడ్ రాష్ట్రంలో ఆపరేషన్ కాగర్‌తో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మావోయిస్టులు తల దాచుకునేందుకు ఏఓబి నీ షెల్టర్ జోన్ గా వాడుకుంటున్నారు. గత జనవరి నుంచి మావోల కదలికలపై పోలీసులు గట్టిగా నిఘా ఏర్పాటు చేశారు. మారేడుమిల్లి, రంపచోడవరం దేవిపట్నం సరిహద్దు ప్రాంతంలో కొండమొదలు సమీపంలో కింతుకూరు వద్ద మావోల అగ్రనేతలు సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టాయి. ఏపీ పోలీసులు గ్రేహౌండ్స్‌తో పాటు సిఆర్పిఎఫ్ సివిల్ పోలీసులు 8వ పేజీలో

## సిద్ధం చేస్తున్న అంతర్జాతీయ యోగ దినోత్సవ ప్రాంగణం




# యోగాంధ్రకు భారీ భద్రత



### ప్రపంచ రికార్డ్ సృష్టించేలా ఏర్పాట్లు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో 5 లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి వేదికల పనులు చకచకా సాగుతున్నాయి. 21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సీఎం చంద్రబాబు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ నేపథ్యంలో యోగాంధ్రకు భారీ భద్రతా ఏర్పాట్లను చేసారు.. 12వేల మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. విశాఖ ఆర్కేబీచ్‌లోని కాళీమాత దేవాలయం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు తీరం వెంబడి యోగాసనాలు వేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బీచ్ రోడ్డులో 326 కంపార్ట్‌మెంట్లను 6వ పేజీలో

# యోగాంధ్ర ఎఫెక్ట్..!



### విశాఖలో భారీగా ట్రాఫిక్ జామ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరవాసులు మామూలు రోజుల్లోనే ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు పడుతుంటారు.. ఒక్కొక్కసారి విఐపి, వివిఐపి ల కార్యక్రమాలు ఉన్నప్పుడు ప్రోటోకాల్ వాహనాల హడావిడి కారణంగా ట్రాఫిక్ రద్దీ సమస్య పెరుగుతుంది.. ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు జరిగినప్పుడు ఇతర దేశాల అతిధులతో పాటుగా కేంద్ర, రాష్ట్ర ఎంపీలు ,మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల రాకపోకలతో విశాఖ నగరంలో ట్రాఫిక్ రద్దీ సమస్య తారాస్థాయికి చేరుతాది అన్న సంగతి తెలిసిందే.. అలాంటప్పుడు ముఖ్యమైన బీచ్ రోడ్డు ప్రధాన రహదారిని నాలుగు 6వ పేజీలో

## తురువోలులో దారుణం

### అన్నను నాటుతుపాకీతో కాల్చిచంపిన తమ్ముడు -గ్రామంలో పండుగ సందర్భంగా ఇద్దరి మధ్య ఘర్షణ -క్షణికావేశంలో అన్న ప్రాణాలు తీసిన సోదరుడు

అనకాపల్లి, జూన్ 17, ప్రభాతవార్త



చీడికాడ మండలంలో తురువోలు గ్రామంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. అన్నదమ్ముల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకోగా క్షణికావేశంలో కాల్పులు జరపగా ఒకరి ప్రాణం గాల్లో కలిసి పోయింది. గ్రామంలో ఒడ్డు పండుగ సందర్భంగా సోదరుల మధ్య తలెత్తిన చిన్నపాటి గొడవ, హత్యకు దారితీసింది. తమ్ముడు క్షణికావేశంలో సొంత అన్నను నాటు తుపాకీతో కాల్చిచంపిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గ్రామంలో ఒడ్డు పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితోపాటు అన్నదమ్ములైన జోగ రాము, జోగ దేముళ్లు కూడా మద్యం సేవించారు. ఈ క్రమంలో ఆవు పెయ్యి, తల్లి దగ్గర పాలు తాగుతుండగా తమ్ముడు దేముళ్లు దానిని 8వ పేజీలో

## యోగా వేడుకలో పాల్గొనే ప్రజలకు రవాణా సదుపాయంపై మంత్రుల సమీక్ష

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త

ఈ నెల 21న విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు హాజరయ్యే ప్రజలకు కల్పించే రవాణా సదుపాయంపై మంత్రులు సమీక్షించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో రాష్ట్ర మంత్రులు పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజలు సులభంగా ఆయా వేదికల వద్దకు చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కేటాయింపు, తరలింపు, పార్కింగ్ తదితర విషయాల్లో అనుసరిస్తున్న విధానాలపై అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ రాకుండా పక్కా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, రాష్ట్ర స్థాయి ఐఏఎస్ అధికారులు, ఎంపీ శ్రీ భరత్, స్థానిక ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం ..

7వ తరువాయి ..

ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం యోగా పట్ల అవగాహన పెంచడంతో పాటు, ఆధ్యాత్మిక, శారీరక సమతుల్యతను సాధించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది అని ఎంపీ శ్రీభరత్ అభిప్రాయపడ్డారు.

## యువత యోగాంధ్రలో కీలకం కావాలి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

7వ తరువాయి ..

పాల్గొననున్నారని. అదే సమయంలో దేశవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొనబోతున్నారని తెలిపారు. విశాఖపట్నంలో జరిగే ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనేవారికి జియో ట్యాగింగ్ ట్యాగ్, టీషర్ట్, యోగా మాట్ ఉచితంగా అందజేయబడతాయని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా నుండి 60 వేల మంది, నర్సీపట్నం నియోజకవర్గం నుండి 5 వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మన కార్యకర్తల నుంచి మండలానికి 100 మంది చొప్పున మొత్తం 400 మందిని పంపించనున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం చాలా ప్రతిష్టాకరమని అన్నారు. సంవత్సర కాలంలో ఇన్ని అభివృద్ధి పనులు చేయగలిగామంటే, అది మోదీ కూటమి ప్రభుత్వ సహకారం వల్లేనని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రధానమంత్రి మోదీ సహకారం రాష్ట్రానికి ఎంతో అవసరమని, పోలవరం ప్రాజెక్టు, రైల్వే జోన్‌లకు ఆయన ఎంతో సహాయపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలానికి రెండు బస్సులు చొప్పున ఏర్పాటు చేయబడతాయని, 20వ తేదీ మధ్యాహ్నానికి బస్సులు మండల కేంద్రాలకు చేరుకుంటాయని, ఒక్కో బస్సులో 50 మంది చొప్పున పాల్గొనాల్సి ఉంటుందని అన్నారు. 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు బస్సులు మండల కేంద్రాల నుండి బయల్దేరి, రాత్రికి అనకాపల్లిలో ఏర్పాటు చేసిన ఏకామిడేషన్ పాయింట్లకు చేరుకుంటాయని, అక్కడ రాత్రి విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. 21వ తేదీ తెల్లవారుజామున 2:30 గంటలకు బస్సులు విశాఖపట్నం – భీమిలి బీచ్ రోడ్డులో జరుగు యోగా కార్యక్రమానికి బయలుదేరతాయని, కార్యక్రమం పూర్తయిన అనంతరం తిరిగి అనకాపల్లిలోని ఏకామిడేషన్ పాయింట్లకు చేరుకుని, అక్కడనుండి తిరిగి తమ గ్రామాలకు వెళతారని చెప్పారు. ఈ సందర్భంగా బండారు సత్యానందరావు మాట్లాడుతూ విశాఖలో జరగబోయే యోగా కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించబోతుందని చెప్పారు. ఇది మన రాష్ట్రానికి ప్రధానమంత్రి ఇచ్చిన గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. యోగా ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ఇది మన ప్రాచీన వారసత్వ సంపదగా నిలిచిందని, 177 దేశాలు యోగా జరుపుకుంటుండటంతో భారతదేశ ఔన్నత్యం ప్రపంచానికి తెలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నాలుగు మండలాల పార్టీ ప్రెసిడెంట్ లు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జులు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

7వ తరువాయి ..

దళానికి మావోయిస్టులు తారసపడడంతో భీకర ఎన్కౌంటర్ జరిగింది. గాజర్ల రవి తలపై 25 లక్షల రూపాయలు రివార్డు ఉంది ఎన్కౌంటర్ ప్రాంతంలో మూడు ఏకే 47 రైఫిల్స్ దొరికినట్లు సమాచారం. ఈనెల 20, 21న మావోయిస్టుల బందునకు పిలుపునిచ్చిన సమయంలో కింటుకురు ఎన్కౌంటర్ జరిగింది. అల్లూరి ఏజెన్సీలో దట్టమైన అటవీ ప్రాంతం ఉంది తూర్పు కనుమలలో ఎత్తైన కొండలతో ఉన్న ఈ అడవి ప్రాంతం శత్రుదుర్భేదియంగా ఉండేది ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోటలా ఉండేది. అయితే ఇటీవల కాలంలో రహదారులు వంతెనలు నిర్మాణం జరగడం, సెల్ నెట్వర్క్ ఏజెన్సీ ప్రాంతం అంతటా విస్తరించడంతో మావోల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. పోలీసు బలగాలు డ్రోన్లతో దట్టమైన అటవీ ప్రాంతాన్ని సైతం జల్లెడ పట్ట కలుగుతున్నాయి. చతిస్గడ్ లో కేంద్ర బలగాల ఒత్తిడిని తట్టుకోలేక ఏఓబి లోకి తలదాచుకుంటున్న మావోల ఏరివేతకు ఇక్కడ పోలీసు బలగాలు రాత్రి పగలు నిఘా పెంచాయి. పోలీసులు సమాచార ఇంటిలిజెన్స్ నెట్వర్క్ పెంచుకోవడంతో మావోల కదలికలు వెంటనే కనిపెట్టగలుగుతున్నారు. వరస ఎన్కౌంటర్లతో అగ్ర నేతలను కోల్పోతున్న మావోయిస్టులకు సెంట్రల్ కమిటీ మెంబర్ గాజర్ల రవి మరణం కోలుకోలేని దెబ్బతీసింది.

## బీజేపీ కార్యాలయంలో మంత్రి నారాయణ సమీక్ష

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఈ నెల 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం సన్నాహాలను పరిశీలించేం దుకు విశాఖ ఉత్తరం నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కార్యాలయానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పత్తిపాటి పుల్లారావు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, నజీర్, ఉషా కిరణ్, సురేష్ బాబు, జోనల్ కమిషనర్లు రాము, శివ ప్రసాద్ తదితరులు హాజర య్యారు. ఈ సమావేశంలో కార్యక్రమం ఏర్పాట్లపై సమగ్ర చర్చ జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సంబంధించి సమన్వయం చేశారు. ప్రధాన వేదికగా ఆర్.కె. బీచ్‌లో 5 లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితర ప్రముఖులు హాజరవుతారని, 326 కంపార్ట్‌మెంట్లు, 2,000 సీసీటీవీ కెమెరాలు, ఎల్ఈడీ స్క్రీన్లు, యోగా మ్యాట్లతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. గిన్నిస్ రికార్డు సాధన లక్ష్యంగా, 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' థీమ్‌తో ఈ కార్యక్రమం జరగనుంది. విశాఖపట్నం నగరవాసులందరూ ఈ కార్యక్రమంలో భాగమై, దానిని ఘన విజయం చేయాలని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు పిలుపునిచ్చారు.

## తురువోలులో దారుణం

7వ తరువాయి ..

అదిలించాడు. దానిని ఎందుకు అదిలించావని అన్న మందలించాడు. దీంతో ఇద్దరి మధ్య స్వల్ప ఘర్షణ జరిగి చినికి చినికి గాలివానలా మారింది. దేముళ్లు, తన వద్ద వున్న నాటు తుపాకీతో రాముపై కాల్పులు జరిపారు. దీంతో రాము తీవ్రంగా గాయపడి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చోడవరంలో ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కె.కోటపాడు సీఐ పైడంనాయుడు, ఇన్చార్జి ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది మంగళవారం సాయంత్రం సంఘటనా స్థలానికి వెళ్లారు. పలువురిని విచారించిన అనంతరం చోడవరం వెళ్లి, రాము మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. నిందితుడు దేముళ్లు పరారీలో ఉన్నట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

# పల్లా సింహాచలం సేవలు శ్లాఘనీయం

### పల్లా కుటుంబ సభ్యులకు మంత్రి సవిత పరామర్శ

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ను బుధవారం మంత్రి సవిత పరామర్శించారు. ఇటీవల పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కన్నుమూసిన విషయం విధితమే ఈనేపథ్యంలో బుధవారం విశాఖ నగరంలోని పల్లా నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను మంత్రి సవిత పరామర్శించారు. సింహాచలం మృతిపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సింహాచలం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పల్లా సింహాచలం మృతి టీడీపీకి తీరనిలోటు అన్నారు. విశాఖ వాసులకు పల్లా సింహాచలం చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. మంత్రి వెంట కార్పొరేషన్ చైర్మన్లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వీరంకి వెంకట గురుమూర్తి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సిద్ధం చేస్తున్న అంతర్జాతీయ యోగ దినోత్సవ ప్రాంగణం

విశాఖపట్నం, జూన్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు ప్రాంగణం సిద్ధం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విశాఖలో ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని మోడీ హాజరుకానున్నారు. అయితే ఈ ఏడాది యోగా దినోత్సవం గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించే విధంగా సుమారు 4 లక్షల మంది తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పటికే ఈ వేడుకల కోసం కొద్దిరోజులుగా ప్రభుత్వ అధికారులు కసరత్తు చేస్తున్నారు. బుధవారం నుండి బీచ్ రోడ్డు కూడా పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలో కి తీసుకొని ముస్తాబు చేస్తున్నారు. యోగా చేసేందుకు వచ్చిన వారికి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు.

## భారత అండర్-19 వాలీబాల్ జట్టులో ఎంపికైన విశాఖ వాసి మాస్టర్ మౌర్య నందమూడి

### విశాఖపట్నం పోర్టు చైర్ పర్సన్ డా.ఎం అంగముత్తు అభినందనలు



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త

భారతదేశం తరపున అండర్–19 వాలీబాల్ జట్టులో ఎంపికైన మాస్టర్ మౌర్య నందమూడిని విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్ డా.ఎం. అంగముత్తు అభినందనలు తెలిపారు. 2025 జూన్ 10 నుంచి 16వ తేదీ వరకు ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన వాలీబాల్ ఛాంపియన్‌షిప్ కోసం ఎంపిక కావడం విశాఖ వాసులు గర్వించదగిన విషయం అని ఆయన ప్రశంసిం చారు. మౌర్య సాధించిన ఈ విజయాన్ని ప్రశంసించిన చైర్ పర్సన్, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విశాఖపట్నం పోర్టు కార్యదర్శి టి.వేణు గోపాల్ మౌర్యకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మౌర్య తండ్రి విశాఖపట్నం పోర్ట్ లో ఉద్యోగిగా ఉన్నారు. భారత జట్టులో ఎంపిక కావడం ద్వారా మౌర్య విశాఖ నగరానికి గౌరవం తీసుకొచ్చాడని, మౌర్య నందమూడికి భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని, అంతర్జాతీయ వేదికపై భారతదేశం తరపున ప్రతినిధ్యం వహించే అద్భుతమైన అవకాశాన్ని పొందిన మౌర్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విశాఖపట్నం పోర్టు అథారిటీ యాజమాన్యం హార్దిక శుభాకాంక్షలు తెలియజేసింది.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం 47 వార్డు రాంజీ ఎస్టేట్ ప్రైమరీ స్కూల్లో బుధవారం ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠశాల కిట్ ద్వారా పాఠ్యపుస్తకాలు, వర్క్ నోటు పుస్తకాలు, యూనిఫాం, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్సులతో సహా రూ. 2,279 విలువైన కిట్ ను అందుకుని నాణ్యత బాగుందంటూ సంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కామేశ్వరి, మండల ప్రెసిడెంట్ అరుణ్ బాబు, అరుణ, మోసెస్, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య లేకుండా చూడడమే నా బాధ్యత.. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూన్18, ప్రభాతవార్త



పట్టణములోని జిల్లా పరిషత్ విశ్రాంతి భవనంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వయంగా ప్రజల వద్ద నుండి వినతులను స్వీకరించి సమస్యలపై సంబంధిత అధికారులతో అక్కడే చర్చించి కాలయాపన లేకుండా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సాధ్యమైనంత వరకు అధికారుల వద్ద ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడంతో అర్జీదారులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇకమీదట ప్రతి బుధవారం నియోజకవర్గం నాలుగు మండలాలు రాంబిల్లి, అచ్చుతాపురం, మునగపాక, ఎలమంచిలి సంబంధించిన జనవాని కార్యక్రమం ఇదే క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రతి బుధవారం ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన పార్టీలతో సంబంధం లేకుండా తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత తొందరలో పూర్తి చేసి లబ్ధిదారులకు న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధితోపాటు ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా నేనున్నానని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీనివాసరావు, కర్రీ ఝూన్సీ, ఉటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, గుర్రాల శేఖర్, ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ డి ఈ, మున్సిపల్ ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ,కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మనిషి జీవితంలో యోగా ఒక భాగం కావాలని: హెూం మంత్రి వంగలపూడి "అనిత" పిలుపు!

### విజయవంతంగా యోగాంధ్ర ప్రదర్శను హాజరైన రెండు వేల మంది..

### విశాఖలో జాతీయ యోగాంధ్ర విజయవంతం కావాలి: "అనిత"



నక్కపల్లి, జూన్18, ప్రభాతవార్త

జూన్ 18బీ సమాజంలో ప్రతి మనిషి జీవితంలో యోగ దినచర్య కావాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రజలకు పిలుపునిచ్చారు ఎస్ రాయవరం మండలం రేవు పోలవరం సముద్రతీరం వద్ద యోగాంధ్ర కార్యక్రమం సందర్భంగా 2000 మందితో ఏర్పాటుచేసిన యోగ ఆసనాల కార్యక్రమానికి ఆమె బుధవారం హాజరయ్యారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తో పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు. విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా యోగ ఆసనాలు కార్యక్రమంలో హెూం మంత్రి అనిత ,జిల్లా కలెక్టర్ పాల్గొని గంటన్నర పాటు హాజరైన వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తో కలిసి ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ విశాఖలో భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే యోగా దినోత్సవంలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చెయ్యాలని వంగలపూడి అనిత పిలుపునిచ్చారు.



యోగాంధ్ర–2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం పాయకరావుపేట నియోజకవర్గం ఎస్. రాయవరం మండలంలో పర్యాటక ప్రాంతమైన రేవు పోలవరం సముద్ర తీరం వద్ద రెండు వేల మందితో యోగా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకొనగా యోగ పై అవగాహన కల్పించారు. ముందుగా ఈ కార్యక్రమంలో యోగ గురువులు ఆర్.శ్రీను, రాంబాబు, ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ చేసి చూపించి హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, కాకినాడ సిటీ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు (కొండబాబు) లతో యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో ఈ నెల 21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా ప్రదర్శన కార్యక్రమన్ని ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపడుతున్నార న్నారు. పర్యాటక ప్రాంతమైన రేవుపోలవరం సముద్ర తీరంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం సంతోషమన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించిన నాయకులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు. అంతర్జాతీయ యోగ దినోత్సవం విశాఖలో నిర్వహించడం ఉత్తరాంధ్రాల వాసుల అదృష్టం అన్నారు. ప్రపంచం అంతా విశాఖ వైపు చూస్తుందన్నారు. యోగా జీవితంలో ఒక భాగం అవ్వాలని హెూం మంత్రి పేర్కొన్నారు. ప్రపంచానికి యోగా భారతదేశం ఇచ్చిన ఒక బహుమతని, యోగాంధ్ర కార్యక్రమంపై జిల్లా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనకాపల్లి జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతం రేవుపోలవరం తీరమని, చాలా సినిమా సూటింగ్ లు జరుగుతున్నాయి అన్నారు. తను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రేవుపోలవరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేశానన్నారు. ఎన్డియే ప్రభుత్వంలో కూడా రేవుపోలవరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హెూం మంత్రి అనిత తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ మంచి వాతావరణం లో యోగాసనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు కొద్ది సమయం యోగాకు కేటాయించుకుంటే బంగారం లాంటి ఆరోగ్యాన్ని పొందగలుగుతామని అన్నారు. యోగ అలవాటు చేసుకోవాలని అలా చేసుకోవడం వలన ప్రస్తుత పరిస్థితులు బట్టి అనేకమైన అనారోగ్య పరిస్థితులకు దూరం అవుతామని అన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, గాజువాక అసెంబ్లీ కో–ఆర్డినేటర్ బోడపాటి శివ దత్, ఆర్డీవో వివి రమణ, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గెద్దం బుజ్జి, టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, చించలపు పద్దు, పెట్ల లింగం నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గుర్రం రామకృష్ణ, నల్లల వెంకటరాజు, వి వినోద్ రాజు, కోన అప్పలరాజు, వాసుపల్లి అడవిరాజు, గంపల అప్పన్న, ఎరుపల్లి రమణ, కోడ లోవరాజు, కొప్పిశెట్టి బుజ్జి ,బొందు కాశీ విశ్వనాథ్ ,ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఎస్ .రాయవరం ఎండిఓ ,తాసిల్దార్ రమేష్ బాబు, వివిధ పీహెచ్సీల వైద్యులు తెలుగు ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు, పీడీలు కుందూరు రాజు, నక్కపల్లి బాలికోన్నత పాఠశాల పీడీ లక్ష్మి లతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఐ ఎల్. రామకృష్ణ, ఎస్సై విభీషణరావులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం యోగేంద్ర సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

## ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టాలి

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 18, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21 న విశాఖలో జరగనున్న యోగాంధ్ర ఏర్పాట్లపై భీమిలి పార్టీ కార్యాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులు, నాయకుల తో సమావేశమయ్యారు. ఈ సందర్భం గా మంత్రి నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఎంతో నమ్మకంతో ఈ జాతీయ స్థాయి వేడుకకు విశాఖను వేదికగా ఎంపిక చేశారని, ఆయన అంచనాను అందుకునేలా, చరిత్రలో నిలిచిపో యేలా యోగాంధ్రను విజయవంతం చేయాలని అధికారులకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. భారతదేశం యావత్తు విశాఖ వైపు చూస్తుందని, ఇంత పెద్ద కార్యక్ర మం ఎక్కడా ఏ దేశంలో జరుగలేదని, ఇందులో భాగస్వాములైన వారంతా చరిత్ర లో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు జీవీ ఆంజనేయులు, కొమ్మారెడ్డి శ్రీధర్, బీద రవిచంద్ర, దామచర్ల సత్య, జనసేన నుంచి పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT:SECUNDERABAD.
O.S.No. 15 of 2023

Between:
**Sri K.Balaji,** S/o Sri Late Venkata Ratnam, aged about 61 years, Occ: Retd Govt Employee, R/o. Flat.No. 102, A-Block, Sai Tirumala Apartments, Champapet, Ranga Reddy District, 500079.
...Petitioner/Plaintiff
AND
**Sri. Krishnaji** and others
...Respondents/Defendants
To,
**Sri. Apurupa Gundu,** D/o.Gundu Venkata Srihari Rao, Aged about 27 years, Occ: Private Employee, R/o.Quarter No.122/A, Sector 1, Ukku Nagaram, Opp. Steel Club, Pedagantyada, Vishakapatnam-530032, Andhra Pradesh.
**...Respondent/Defendant No.4**

Whereas the Petitioner/Plaintiffs have filed the above suit against you for Partition and Separate possession. The above suit is posted to **30.06.2025.** You are hereby summoned to appear either in person or through your advocate at 10:30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the petition will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
A. ALAVENDAR GOUD
Smt. S. KAVITHA,
B. PRAVEEN KUMAR,
A. VAMSHEE KRISHNA,
Advocates,
Plot.No.59, Syndicate Bank Colony, West Marredpally, Secunderabad-26. Cell: 9848049216

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (18241), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు:
ఋణగ్రహీతలు : 1) శ్రీ విజయ్ ప్రసాద్ గొన్నాబత్తుల, తండ్రి: నాగేశ్వరరావు గొన్నాబత్తుల, ఫ్లాట్ నెం.202, డి.నెం.3-1-3/5, శ్రీనిధి ఎమరాల్డ్స్, సానివాడ, గొల్లవానిపాలెం, అగనంపూడి, విశాఖపట్నం. 2) శ్రీ బుడిరెడ్డి అప్పారావు, తండ్రి : బి అప్పలస్వామి, 5-126, దిబ్బపాలెం, పోర్రమాంబ గుడి దగ్గర, అగనంపూడి, ఆర్‌హెచ్‌సి-3, పెదమడక, విశాఖపట్నం-530046.
డియర్ సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **భారతీయ స్టేట్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 05.02.2025** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.05.02.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.29,76,523/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది.05.02.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు** వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.03.05.2025** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.07.05.2025** న **వార్త : విశాఖపట్నం జిల్లా ఎడిషన్** (తెలుగు) మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) **విశాఖపట్నం ఎడిషన్** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది. 05.02.2025** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు:**
విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రేషన్, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం, సర్వే నెం.31/10, ప్లాట్ నెం.772, జివియంసి ఆమోదించిన బి.ఎ.నెం. 11472/2010/ACP-V/Gl, శ్రీ విజయ లక్ష్మీ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, మొత్తం 723.31 చ॥గ॥ / 604.781 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 36 చ॥గ॥ లేదా 30.100 చ॥మీ॥ వాటాతో "శ్రీ నిధి ఎమరాల్డ్స్" మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా 1,053 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.202. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** కె. మూర్తి ప్రకాష్ యొక్క ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** గల్లా రామునాయుడు యొక్క ఆస్తి, **ఉత్తరం:** ఇతరుల యొక్క స్థలం. **కొలతలు: తూర్పు:** 116.5 అ॥లు లేదా 35.50 మీ॥, **దక్షిణం:** 55.0 అ॥ లేదా 16.76 మీ॥, **పడమర:** 115.0 అ॥ లేదా 35.05 మీ॥, **ఉత్తరం:** 57.5 అ॥ లేదా 17.52 మీ॥. శ్రీనిధి ఎమరాల్డ్స్‌లోని **ఫ్లాట్ నెం. 202 కు హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** ఉమ్మడి వరండా మరియు మెట్లు.

తేది : 16.06.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం భారతీయ స్టేట్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ : 63647), పోర్ట్ హోటల్ ఎదురుగా, సూర్యబాగ్ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2561181.

**స్వాధీనతా ప్రకటన - 13(4)** (Rule 8(1)) ( చర/స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్-63647), విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ కృష్ణ హోటల్స్ & రెస్టారెంట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్స్ : 1. శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి,** భర్త: తాళ్ళ రాజ శేఖర రెడ్డి, **2. తాళ్ళ రజనీ దేవి,** భర్త: సుబ్బారెడ్డి, షాప్ నెం.జిఎఫ్-8, క్రింది అంతస్తు, వీఎమ్ఆర్‌డిఎ రామ్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530002. **వేరొక చిరునామా: శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి,** భర్త : తాళ్ళ రాజశేఖర రెడ్డి, డి.నెం.76-8/1-12/55బి, టెలిఫోన్ కాలనీ, భవానీపురం, పార్క్ దగ్గర, విజయవాడ అర్బన్, కామకోటి నగర్, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520012. **వేరొక చిరునామా: శ్రీమతి ఈశ్వరి జ్యోత్స్న దేవి కంచుమూర్తి,** భర్త : తాళ్ళ రాజశేఖర రెడ్డి, ఫ్లాట్ నెం.103, బి-బ్లాక్, సన్ & మూన్ హైట్స్ అపార్ట్‌మెంట్, రామ్ నగర్, విశాఖపట్నం - 530002. **3. తాళ్ళ రజనీ దేవి,** భర్త : లేటు సుబ్బారెడ్డి, డి.నెం.11-6-9/22, రామిరెడ్డి పేట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **వేరొక చిరునామా: తాళ్ళ రజనీ దేవి,** భర్త : లేటు సుబ్బారెడ్డి, ఫ్లాట్ నెం.103, బి-బ్లాక్, సన్ & మూన్ హైట్స్ అపార్ట్‌మెంట్, రామ్ నగర్, విశాఖపట్నం - 530002 వారు **తేది.29.03.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.42,14,020/-** (అక్షరాల నలభై రెండు లక్షల పద్నాలుగు వేల ఇరవై రూపాయలు మాత్రమే) + **తేది: 30.03.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 04-04-2025**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఏవైనా చెల్లించినచో తీసివేయబడును).

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు నందలి రూలు 6 & 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.17-06-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.29.03.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.42,14,020/-** (అక్షరాల నలభై రెండు లక్షల పద్నాలుగు వేల ఇరవై రూపాయలు మాత్రమే) + **తేది.30.03.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్-63647), విశాఖపట్నం జిల్లా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తి, స్టాక్స్, బుక్ డెట్స్, రావలసిన బకాయిలు, కన్సుమబుల్ స్టోర్స్**
హైపోథికేషన్/ఫ్లెడ్జ్ లో ఉన్న కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు ప్లాంట్ & మెషినరీ & మొత్తం గూడ్స్, చరాస్తులు మరియు ఇతర ఆస్తులు. ప్రస్తుత మరియు భవిష్యత్తు వస్తువులు మరియు ఇతర ఆస్తులకు సంబంధించిన హక్కు పత్రాలు, అనగా బుక్ - డెట్స్, బకాయి మొత్తం, రావలసిన బకాయిలు, క్లెయిమ్‌లు, బిల్లులు, ఇన్‌వాయిస్‌లు, పత్రాలు, ఒప్పందాలు, ఎంగేజ్‌మెంట్స్, సెక్యూరిటీలు, పెట్టుబడులు మరియు హక్కులతో సహా.

మెషినరీ వివరములు :(దిగువ తెలిపిన ఐటమ్స్ ఇన్‌వాయిస్ ప్రకారం ఇవ్వబడినవి)

| వ.నెం. | వివరములు |
|---|---|
| 1 | 3 TR SPLIT AC – 1 |
| 2 | O GENERAL 2TR INV AC - 2 |
| 3 | AC ACCESSORIES – 1 |
| 4 | 35 KVS 3 PHASE DIESEL GENERATOR - 1 |
| 5 | TOUCH POS SYSTEM MAKE – ESSAE, MODEL – POS 815J - 2 |
| 6 | TOUCH POS SYSTEM MAKE – ESSAE, MODEL – POS 615C - 2 |
| 7 | THERMAL POS PRINTER, MAKE – EPSON, MODEL – TM – 82X - 4 |
| 8 | THERMAL PAPER ROLLS - 4 |
| 9 | ACRYLIC LED BOARD - 1 |
| 10 | COMMERCIAL LPG SYSTEM - 1 |
| 11 | CENTRIFUGAL BLOWER ALMONARD BRAND – 2 |
| 12 | CCTV CAMERAS WITH OTHER ACCESSORIES - 1 |
| 13 | VERTICAL STAINLESS STEEL FREEEZER - 1 |
| 14 | WATER COOLER MAKE VOLTAS - 1 |
| 15 | ALL KUTLERY ITEMS |
| 16 | SS COMERCIAL KITCHEN EQUIPMENT - 2 |

తేది : 17-06-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్, విశాఖపట్నం




## పెదబోదుగల్లం హైస్కూల్‌లో యోగా తరగతులు

**- హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పెదబోదుగల్లం హైస్కూల్లో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు యోగ అవగాహన తరగతులు నిర్వహించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. జయ శ్రీ మాట్లాడుతూ యోగా అభ్యాసం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం ప్రముఖ యోగా గురువు దవరశింగి రాంబాబు మరియు యోగా మాస్టర్ ట్రైనీ ఎన్. వి. ఎస్. ఆచార్యులు విద్యార్థులకు ప్రోటోకాల్ యోగ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆసనాలను నేర్పించారు ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు కనీసం అరగంట సమయమును యోగా అభ్యాసమును ఇంటివద్ద చేస్తే అనేక ఉపయోగాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. ఫాల్గుణరావు, వి. పద్మావతి, నాగేశ్వరరావు, రమేష్ బాబు, శ్రీదేవి లతో పాటు సచివాలయ సిబ్బంది బ్యూలారాణి పాల్గొన్నారు.

## 5 వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా పూర్ణానంద శర్మ

**అగనంపూడి ప్రభాతవార్త**



85వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా పూర్ణానంద శర్మను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85వ వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాపై నమ్మకంతో నన్ను నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదములు తెలియ చేస్తూ వార్డ్ లో సీనియర్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరిచే విధంగా ప్రభుత్వంపై ప్రజల తరపున ఒత్తిడి తీసుకొని వస్తామని పూర్ణ అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాంధ్ర

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సాయంత్రం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సుమారు 108 మంది విద్యార్థులకు యోగా ప్రోటోకాల్ ఆసనాలపై యోగా గురువు దవరసింగి రాంబాబు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో సీతారామరాజు, తహసిల్దార్ నరసింహమూర్తి, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ రఘు, ప్రిన్సిపల్ కే. శ్రీదేవి పర్యవేక్షణలో విద్యార్థులకు పలు ఆసనాలు, ప్రాణాయామం పై 45 నిమిషాల పాటు శిక్షణ ఇచ్చారు.. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భీమసేన, కోటేశ్వరరావు బండయ్య, సతీష్, సత్తిబాబు పాల్గొన్నారు. నక్కపల్లి మండలం పెదబోదిగల్లం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ఎంఈవో నరేష్ ఆధ్వర్యంలో పిల్లలకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ ఎం జయశ్రీ, తెలుగు పండిట్ ఎన్.వి.ఎస్ ఆచార్యులు, ఉపాధ్యాయులు పాల్గుణరావు, పద్మావతి, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన హోం మంత్రి "అనిత "

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ యోగాంధ్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన మండల స్థాయి జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. మండలంలోని డియల్ పురం గ్రామానికి చెందిన కుమారి వనుము ,హెచ్చి వర్షిని లకు ఆమె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఎంఈఓ నరేష్ ఉన్నారు.

## ఘనంగా అమ్మవారి అష్టమి వార్షికోత్సవం

**అనకాపల్లి, జూన్ 18, ప్రభాతవార్త**



గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో అష్టమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బోగాపురపు వెంకటరమణ (బాబు), ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో అమ్మవారి ఆలయం వద్ద హోమం, గోపూజ ఘనంగా నిర్వహించారు, ఈ హోమంలో పాల్గొన్న దంపతులు. పొలమరశెట్టి యుగంధర్ జ్యోతి, పొలిమేర అచ్చినాయుడు జగదీశ్వరి, పోలమర శెట్టి శివప్రసాద్ సాయి లక్ష్మి, కోయిలాడ శివ మోనిక దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడిమాంబ కమిటీ సభ్యులు , శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజాటెంట్ హౌస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక మండల టీడీపీ కార్యవర్గం

**అనకాపల్లి, జూన్ 18, ప్రభాతవార్త**



ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు సమక్షంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, అబ్జర్వర్ బొడ్డేడు శ్రీనివాసరావు, ఆళ్ల మంగరాజు, స్టేట్ కమిటీ నాయకులు ధూళి రంగనాయకులు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీను ఆధ్వర్యంలో మునగపాక మండల కమిటీని బుధవారం ప్రకటించారు. మండల కమిటీ అధ్యక్షులుగా పెంటకోట విజయ్, ఉపాధ్యక్షులుగా పోలమరశెట్టి వీరప్పారావు, జనరల్ సెక్రెటరీగా అప్పికొండ విజయ్, కోశాధికారిగా ఎదురు రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దాడి జగన్నాధరావు, మొల్లేటిగణేష్, సారిపిల్లి అప్పల శివప్రసాద్, సెక్రెటరీలుగా మొల్లి అప్పలరాజు, ఆడారి కాశీలు, సూరిశెట్టి రాము, కార్యదర్శులుగా రేపాక మాలతి, అప్పికొండ కన్నారావు, ఆడారి నర్సింగరావు, సేనాపతి శీను, శరగడం జగన్నాధ రావు ఎన్నికైనట్లు ప్రకటించారు.

## హోం మంత్రిని కలిసిన అంగన్వాడి ఉద్యోగులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎస్. రాయవరం మండలం రేవు పోలవరం సముద్రతీరం వద్ద జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ శ్రీవిద్య ఆధ్వర్యంలో సూపర్వైజర్ లలిత, సత్యవతి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు కలిశారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని ఒక పండగలా నిర్వహించుకోవాలి

**- ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్**

**ఎలమంచిలి జూన్,18 ప్రభాతవార్త**



పట్టణములోని జిల్లా పరిషత్ విశ్రాంతిభవనం లో కూటమి నాయకుల ఏర్పాటు ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఎమ్మెల్సీ బత్తుల రాజశేఖర్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఎలమంచిలి నియోజకవర్గంలో నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, చరిత్ర లో నిలిచిపోయే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒక పండగలా జరుపుకోవాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. టిడిపి, బీజేపీ, జనసేన శ్రేణులతో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో బాధ్యతగా ప్రతి ఒక్కరూ జనాన్ని తరలించి చరిత్రలో విశాఖ నగరం నిలిచే విధంగా కృషి చేయుటలో కీలక పాత్ర వహించాలని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి కూడా బస్సు సదుపాయంతో పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ , మంత్రి వర్గం ఎంతో కృషి చేస్తుందని, యోగాంధ్ర విజయవంతం చేయడంలో యంత్రాంగమంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాలు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా డే విజయవంతం చేయాలి

**ఎలమంచిలి, జూన్ 18, ప్రభాతవార్త**






పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన ఈనెల 21వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమం సందర్భంగా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, రాయలసీమ ఆర్టీసీ చైర్మన్ నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే యోగా దినోత్సవం వేడుకల్లో చరిత్రలో నిలిచిపోయే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన విశాఖపట్నం మహానగరంలో యోగ డే వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని, ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకురావడానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, కూటమి పార్టీల నాయకులు ఈ యోగ డే వేడుకను ప్రస్తుతం ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఈ వేడుకను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో ప్రజల సహకారంతో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డును సృష్టించాలన్న ఉద్దేశంతో విశాఖపట్నంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుక జరుగుతుందని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను ఒక భాగంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి నానాజీ, పెంటకోట విజయ్, పీలా తులసీరామ్, రాజాన నారాయణమ్మ, సేనాపతి నాగేశ్వరరావు, ఎరీపిల్లి అజయ్, ఆడారి రమణబాబు, బోద్దపు రమణ, నమ్మి రమణ, పోనమల్ల కొండబాబు, యాంద్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రోటోకాల్ యోగాంధ్ర శిక్షణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్ర మైన నక్కపల్లిలో ఈ నెల19 గురువారం ఉదయం జడ్పీ హైస్కూల్ మైదానం లో జిల్లా స్పోర్ట్స్, నక్కపల్లి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో యోగేం ద్ర ప్రోటోకాల్ ఆస నాల శిక్షణ ఉంటుం దని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అభివృద్ధి అధికారి ఎల్వి రమణ చెప్పారు. ఆయుష్ విభాగం యోగా గురువు దవరసింగి రాంబాబు పర్యవేక్షణలో సుమారు 200 మంది విద్యార్థు లకు, క్రీడాకారులకు యోగా ప్రోటోకాల్ శిక్షణ ఉంటుందని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న మూడు లారీలు పట్టివేత

**కసింకోట జూన్ 18, ప్రభాతవార్త**

మండలంలోని సింగవరం గ్రామం సమీపం లో మంగళవారం అర్ధరాత్రి అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తున్న మూడు టిప్పర్లారీలను పట్టుకున్నామని కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు బుధవారం తెలిపారు. అక్రమంగా గ్రావెల్ తరలించకపోతున్నారని సమాచారం సమాచారం రావడంతో సిఐ స్వామి నాయుడు తన సిబ్బందితో వెళ్లి అక్రమంగా గ్రావెల్‌ను తరలించక పోతున్న తిప్పల లారీలను సీజ్ చేసామని తెలిపారు. అనంతరం వాటిచర్యల కోసం కసింకూడా తహసిల్దార్‌కు బుధవారం తిప్పల లారీలను పంపించారు అని సిఐ స్వామినాయుడు తెలిపారు.



## ముఠా కార్మికలకు సమగ్ర చట్టం చేయాలి

**- సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు రొంగలి రాము**

**నర్సీపట్నం, జూన్ 18, ప్రభాతవార్త**



ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ముఠా కార్మిక సంఘం(సిఐటియూ) జిల్లా గౌరవ అధ్యక్షులు రొంగలి రాము డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో ముఠా కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం సంఘం అధ్యక్షులు గుత్తల గోవింద్ అధ్యక్షతన జరిగింది. ముందుగా కామ్రేడ్ మోటూరు హనుమంతరావు చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రొంగలి రాము మాట్లాడుతూ అనేక ఏళ్లుగా ముఠా కార్మికులు హమాలీ పనులు చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. ఈ రోజు రవాణా రంగం దేశానికి అత్యధిక ఆర్థికాభివృద్ధిని సమకూర్చుతుందంటే హమాలీ కార్మికుల కష్టమే అనేది ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. అలాంటి రంగంలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది పని చేస్తున్న వారి రక్షణకు, సంక్షేమానికి రక్షణకు సమగ్ర చట్టం చేయాలన్నారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అమ్మేస్తుందన్నారు. కార్మికులకు, వారి పిల్లలకు ఉపాది లేకుండా చేస్తుందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు జూలై 9 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ కార్మికుల వక్షాన ఉద్యమాలు నిర్మించడంలో, వారి హక్కుల కోసం చివరి వరకు పోరాడాలన్నారు. కామ్రేడ్ మోటూరు హనుమంతరావు ఆయన గొప్ప పాత్రికేయులు, ప్రజలు సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి, చైతన్య పరచడానికి పత్రికా రంగంలో పని చేశారని చెప్పారు. ఎంపి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా పని చేసి ప్రజలు. చట్ట సభలలో గొంతుకయ్యారన్నారు. అలాగే వారి సతీమణి కూడా వారి ఆశయాలకు అనుగుణంగా మహిళా సంఘం ఐద్వాలో పని చేసారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఐద్వా నాయకులు సూర్యప్రభ, ఎల్.గౌరి, ముఠా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.నానాజీ, అప్పారావు, రాము, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## కాలవలను, చెరువులను కబ్జా కాకుండా చూడవలసిన బాధ్యత నాయకులు అధికారులదే

**- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**


**ఎలమంచిలి, జూన్ 18, ప్రభాతవార్త**




నియోజకవర్గం అచ్చుతాపురం మండలంలోని ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ అన్నారు. అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువలు చెరువులు కబ్జా కాకుండా చూడవలసిన బాధ్యత నాయకులు అధికారులదే అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో దొంగ మాస్టర్లు వేస్తున్నారని సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఇటువంటి అవకతవకలు పాల్పడకుండా ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలం అభివృద్ధి చెందాలంటే నాయకులు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. తాను ఒక విజయంతో పని చేస్తున్నానని మీరు కూడా సహకరిస్తే మండలం మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు

## తెలుగుదేశం మున్సిపాలిటీ, మండల పార్టీ, అధ్యక్ష కార్యవర్గాన్ని ప్రకటించిన ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, జూన్ 18, ప్రభాతవార్త**



నియోజకవర్గసితాపురం శిల్ప సమావేశ మందిరంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సమక్షంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర కమిటీ నాయకులు ధూళి రంగనాయకులు ఆధ్వర్యంలో ఎలమంచిలి మున్సిపాలిటీ మండల కమిటీలను ప్రకటించారు. మున్సిపాలిటీ అధ్యక్షులుగా గొర్లె శివన్నారాయణ మూర్తి, సెక్రటరీగా ఆడారి ఆదిమూర్తి, రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, సెక్రటరీగా గంజి శ్రీనివాసరావు కమిటీ సభ్యులను నియమించారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు**

**కసింకోట, జూన్ 18, ప్రభాతవార్త;**



రాష్ట్రంలో మారిన విద్యా విధానానికి అనుగుణంగా విద్యా బోధన, పాఠశాల నిర్వహణ జరగాలనీ జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదుల సంఖ్య పెరగాలి. జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. బుధవారం బయ్యవరంలో గల సెయింట్ జాన్స్ పాఠశాలలో జరుగు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని మన అనకాపల్లి జిల్లాలో శత శాతం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు కోరారు. అనకాపల్లి జిల్లా కసింకోట సెయింట్ ఆన్స్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల నిర్వహణ, బోధన, మూల్యాంకనం, మధ్యాహ్న భోజన పథకం తదితర అన్ని కార్యక్రమాల్లో మార్పు వచ్చిందన్నారు. కొత్త ఆవిష్కరణల్లో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్, టీచర్ హ్యాండ్ బుక్ లను అన్ని పాఠశాలల్లో, అందరు ఉపాధ్యాయులు శత శాతం అమలు చేయాల్సిందేనన్నారు. అర్హులందరికీ ఇప్పటికే తల్లికి వందనం నగదు ప్రోత్సాహాలు తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. అర్హులు ఎవరికైనా తల్లికి వందనం పథకం వర్తింపు జరగని పక్షంలో సంబంధిత గ్రామ సచివాలయాల్లో తెలియజేసి, వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని పాఠశాలలో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. స్థానికులను భాగస్వాములు చేసుకుని ఆయా ప్రాంతాల్లో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలన్నారు. పదోన్నతులు, బదిలీల ద్వారా దాదాపుగా అన్ని పాఠశాలలకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు రావడం జరిగిందన్నారు. అవసరం మేరకు పాఠశాలను ఉన్నత పాఠశాలలుగా, మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా స్థాయిని పెంచడం జరిగిందన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఎదురైతే సర్దుబాటు చేస్తామన్నారు. ప్రతి విద్యార్థికి అవసరమైన పుస్తకాలు, వస్త్రాలు, బ్యాగులు, బూట్లు అందజేస్తున్నామన్నారు. మారిన మెనూ కు అనుగుణంగా నాణ్యమైన మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రతి విద్యార్థికి అందజేయాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యంను మాత్రమే వినియోగించాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అన్ని పాఠశాలల పర్యవేక్షణ, పరిశీలన పెంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంచి లక్ష్యాలు, ఫలితాలను సాధించే దిశగా ప్రారంభం నుంచే ప్రణాళికా యుతంగా అందరం కలిసి ముందుకు వెళదామని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు, ఏసీ శ్రీధర్ రెడ్డి, డిసిసిబి కార్యదర్శి సత్యనారాయణ, సిసి వెంకటేశ్వరరావు, ఎంఈఓలు, హెచ్.ఎం.లు పాల్గొన్నారు.

## కనుల పండుగగా కోదండరాముడి నాల్గవ వార్షిక కళ్యాణం

**గొలుగొండ జూన్ 18 ప్రభాతవార్త**





శ్రీ కోదండరామడి నాల్గవ వార్షిక కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కోదండ రాముడి వార్షిక కళ్యాణంలో భాగంగా రెండవ రోజు రాముడు కళ్యాణం లో 24 జంటలు కళ్యాణానికి హాజరై కళ్యాణం జరిపించుకున్నారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న వార్షిక కళ్యాణంలో స్వామివారి పల్లకి సేవ గ్రామోత్సవంతో పాటు రెండవ రోజు కూడా కళ్యాణ నిర్వహించి భక్తులకు దర్శనమిస్తున్నారు. కళ్యాణంలో నాలుగు జిల్లాల నుండి భక్తులు హాజరై కళ్యాణాన్ని తొలగిస్తున్నారు. జానకిరాంపురం గ్రామంలో కొలువైయున్న కోదండరామస్వామి ఆలయానికి సందర్శించుకుని కళ్యాణం తిలకించి అనంతరం ప్రసాదాలు స్వీకరించుచున్నారు. శ్రీ కోదండరామ ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళ్యాణ కార్యక్రమంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామివారికి కులు సమర్పిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సనాతన ధర్మంకి అనుకూలంగా కోదండ రాము స్వామికి ఈ కాలంలో జరగాల్సిన కార్యక్రమాలు క్రమంతప్పకుండా కమిటీసభ్యులు నిర్వహిస్తూవస్తున్నారు. నెల్లిపూడి సూరిబాబు కుమారి దంపతులు ఎంతో సహకరించి కళ్యాణం వైభవంగా జరిగేందుకు కృషి చేస్తున్నారు.

## మునిసిపాలిటీ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా దంట్ల వెంకటస్వామి

**ఎలమంచిలి, జూన్ 18, ప్రభాతవార్త**



ఎలమంచిలి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా దంట్ల వెంకటస్వామిని నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్టణ వైఎస్ ప్రెసిడెంట్ గా ప్రకటించినందుకు తెలుగుదేశం సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు కు ధన్యవాదాలు తెలిపారు. పదవి బాధ్యతగా తీసుకొని కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా పని చేస్తానని తెలియజేశారు.




## డి.ఆర్ డిపోలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

- ప్రతి ఒక్కరికి నిత్యావసర సరుకులు అందేలాచూడాలి: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,జూన్18, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు జీసీసీ డిఆర్ డిపోను రాష్ట్ర జీసీసీ చైర్మన్,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు డి ఆర్ డిపోలు నిత్యం అందుబాటులో ఉండాలి నిత్యావసర సరుకులు ప్రజలకు కావలసిన ప్రతి వస్తువు సౌలభ్యంగా వస్తువులు అందేలా చూడాలి నెలకు ఒకటవ తారీకు నుండి పదిహేను రోజులు సరఫరా చేయడానికి డిపోలో ఉన్న ప్రజకు నిత్యావసర సరుకులు అందించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి రోజు డిపో తెరిచి ఉంచేలా చూడాలని అలాగే రెషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కావలసిన సరుకులు అందించాలని నిత్యావసర సరుకులు డిపోలో నిత్యం ఉండేలా చూడాలని ప్రతి వస్తువుకు ఇన్వాయిస్ ఉండాలని ప్రతి రోజు సెల్ చేసిన సరుకు రిజిస్టార్ లో నమోదు చేయాలనీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి సుబ్బారావు, మినుములూరు సర్పంచ్ లంకెలచిట్టెమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగరసుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్,టీడీపీ యువ నాయకులు బుక్క జగదీశ్ పాల్గొన్నారు.

## విధుల్లో ఇంత నిర్లక్ష్యమా!

- సచివాలయ ఉద్యోగుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే మత్స్యలింగం

**డుంబ్రిగుడరూరల్, జూన్ 18, ప్రభాతవార్త**



సచివాలయ ఉద్యోగులు విధులు చేపట్టడంలో వారి నిర్లక్ష్యం సరికాదని ఎమ్మెల్యే మత్స్యలింగం హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోతంగి సచివాలయ కేంద్రంలో ఆయన పది గంటలకు ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి మాత్రమే అందుబాటులో ఉండగా మిగిలిన సిబ్బంది హాజరు కాలేదు. పదిన్నర అవుతున్నా ఉద్యోగులు విధుల్లో హాజరు కాకపోవడంపై ఆయన మండిపడ్డారు. గిరిజనులకు నిస్వార్థంగా సేవ చేయాల్సిన అధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. మండల కేంద్రంలోనే ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో ఉద్యోగులు ఏ విధంగా ప్రజలకు సేవ చేస్తున్నారన్నది తేటతెల్లం అయ్యిందన్నారు. సచివాలయ ఉద్యోగుల జీతాలు నిలుపుదల చేయాలని ఎంపీడీఓకు ఆదేశించారు. ఆయా ఉద్యోగులు జిల్లా కలెక్టర్, డీపీఓకు వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటికైన గిరిజన ప్రజలకు సేవ చేయాలని, లేని పక్షంలో సెలవులు పెట్టి వెళ్లిపోవాలని ఆయన హెచ్చరించారు. ఎంపీడీఓ ప్రేమ్సాగర్, పంచాయతీ కార్యదర్శి గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ అక్రమాలపై నిగ్గు తేల్చండి:ఎమ్మెల్యే మత్స్యలింగం

**డుంబ్రిగుడ రూరల్, జూన్ 18, ప్రభాతవార్త**



హౌసింగ్ శాఖలో అక్రమ వసూళ్లపై నిగ్గు తేల్చాలని ఎమ్మెల్యే మత్స్యలింగం అన్నారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. పాల్గొన్న ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు అధికారులను సమన్వయం చేసుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను గౌరవించి వారు పని చేసేలా భాగస్వామ్యం చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందని చెప్పారు. అరకు నియోజకవర్గ పరిధిలో పీఎం జన్మన్ పథకంతో పేద పీటీజీ గిరిజనులు సొంతింటి కలను సాకారం చేసుకుంటుంటే, వారి అమయకత్వాన్ని ఆసరగా చేసుకుని గృహ నిర్మాణ శాఖ సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారని, దీన్ని సహించబోమన్నారు. అరుకులో అక్రమ కట్టడాలతోపాటు అక్రమంగా ఇసుక తరలిపోతుందన్నారు. గిరిజనేతరులు ఆక్రమ కట్టడాలు చేపడితే కూల్చేయాలని ఆయన హెచ్చరించారు. హౌసింగ్ అక్రమాలపై నిగ్గు తేల్చి, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ప్రజా ప్రతినిధులను అధికారులు భాగస్వామ్యం చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా చర్యలు చేపట్టి విద్యాభివృద్ధికి తోడ్పాటునివ్వాలని ఆయన విద్యాశాఖకు సూచించారు. ప్రమాదకరంగా మారిన బడుల స్థితగతులపై ముందే అప్రమత్తం చేసి వాటి మరమ్మతుకు చర్యలు చేపట్టే విధంగా చొరవ చూపాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకుని మండల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఉప ఎంపీపీలు ఆనందరావు, లలిత, ఎంపీడీఓ ప్రేమ్సాగర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 21న విశాఖలో జరగబోయే యోగేంద్రాకు గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్‌తో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,జూన్18, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుదవారం జిల్లా కలెక్టర్ ఉన్నతధికారులతో 21వ తారీఖున జరగబోయే యోగేంద్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్ర జీసీసీ చైర్మన్,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచం చూపు అంతా విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర వైపు ఉందని ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రిత్వశాఖ ల మంత్రులు ప్రజా ప్రతినిధులు చైర్మన్లు ఐఏఎస్ లు ఐపీఎస్ లు హాజరు అవుతున్నారన్నారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి వచ్చే విద్యార్థులు, గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రయాణానికి సంబంచిన అన్ని ఏర్పాట్లు చేయాలనీ యోగేంద్రాకు వచ్చే వారిని భోజనాలు వసతులు సక్రమంగా ఇబ్బంది లేకుండా ఉండాలని ప్రతి ఒక్కరు ఒక క్రమ పద్దతిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని యోగేంద్రాకు పాల్గొన్న ప్రతి ఒక్కరూ మళ్ళీ తిరిగి వచ్చే వరకు చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సూచించారు. చైర్మన్ వెంట బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిజాయితీతో పోరాటం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్

- విస్తృత స్థాయి సమావేశంలో ఏపీ పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి

**అరకులోయ, అరకు రూరల్, జూన్ 18, ప్రభాతవార్త**






రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి నిజాయితీతో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పర్యాటక శాఖ కు చెందిన హరిత పున్నమి ఇష్టా గోష్టి సమావేశం మందిరంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంత కుమారి, అల్లూరి జిల్లా నాయకులు శతక బుల్లిబాబు, శెట్టి గంగాధర్ స్వామి ఆధ్వర్యంలో అల్లూరి మన్యం జిల్లాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో విస్తృత సాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై మాట్లాడారు. అలాగే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్ళాలి, ఎక్కడెక్కడ ఏ ఏ సమస్యలు ఉన్నాయి, కార్యకర్తలు, నాయకుల ఐకమత్యం తదితర అంశాలపై ఆమె విశిష్టత సాయి సమావేశంలో సుమారు రెండు గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలా రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హోదా, విభజన హామీలపైన రాజ్యాంగాన్ని పరిరక్షణ కోసం అయినా, నిరుద్యోగుల ఉద్యోగాల కోసం అయినా కాంగ్రెస్ పార్టీ నిజాయితీతో పోరాటం చేస్తుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీతో ఎదురీది నిలబడగల సత్తా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఇంకా బలపడాల్సి ఉందని చెప్పారు. దీనికోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చినట్టు తెలియజేశారు. అంతకుముందు అరకులోయకు విచ్చేసిన వైఎస్‌షర్మిలరెడ్డికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. కాగా సమావేశ ప్రాంగణంలో వైఎస్ షర్మిలా కొద్దిసేపు దింస్సా కళాకారులతో దింస్సా నృత్యం చేశారు. కార్యక్రమంలో నాయకులు చిన్నస్వామి పాల్గొన్నారు.

# 2028 నాటికి 100శాతం సేంద్రీయ వ్యవసాయం

- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త**




జిల్లాలో 2028 నాటికి శత శాతం సేంద్రీయ వ్యవసాయం సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రైతులకు అందించిన వ్యవయాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించాలన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 202425 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాల పొందిన రైతులు, వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో మెకనైజేషన్ ఆంతర్యం లేకుండా సర్వే చేసి ఎంత మేరకు వ్యవసాయ పరికరాలు అవసరమైవు తాయో ప్రణాళికలు తయారు చేయాలని సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఎంత మంది రైతులు సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారు? పంటలకు యూరియా, పొటాషియం, పురుగుల మందులు ఎంత మంది వినియోగిస్తున్నారని రైతులను అడిగి తెలుసు కున్నారు. వ్యవసాయ పరికరాలు రాయితీ పై ప్రభుత్వం అందిస్తుందని రైతులకు ఎలా తెలిసిందని ఆరా తీసారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ ఏడాది 30 వేల ఎకరాల్లో కాఫీ తోటల పెంపకానికి చర్యలు చేపట్టామన్నారు. నీడ తోటలకు మద్ది, నేరేడు, పనస మొక్కలను రైతులకు ఉపాధి హామీ పథకంలో పంపిణీ చేస్తామన్నారు. భూములున్న రైతులు కాఫీ సాగును విస్తరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్ మాట్లాడుతూ 351 మంది రైతులకు రూ.1.26 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలను పంపిణీ చేసామన్నారు. 95 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు,29 మందికి ట్రాక్టర్లు, 59 మంది పవర్ టిల్లర్లు, 13 బ్రెష్ కట్టర్లు, 155 మందికి పవర్ వీడర్లను 50 శాతం రాయితీపై అందించడం జరిగిందన్నారు. అనంతరం రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేసారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అరకు వ్యాలీ, పాడేరు,వి. మోహనరావు, ఝాన్సీ లక్ష్మి, ఎం. వి. శ్రీనివాస్, డిపిఎం ఎస్.జె.వి. రామ మోహనరావు, కుమార్. డిపిఎ ఎల్.భాస్కరరావు, జీవివి విజయ, గిరిజన రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ లబ్దిని పొందలేని వారికి సహకారం అందించండి

- జడ్పీటీసీ వడుగుల జ్యోతి

**రాజవొమ్మంగి, జూన్ 18, ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకంలో మండలంలో గల అన్ని పంచాయితీల్లో చాలా మంది రైతులు వివిధ కారణాలతో పథకానికి అనర్హులుగా ఉన్నారని, వారందరికీ పథక లబ్ది అందేలా చూడాలని జిల్లా కలెక్టర్, అధికారులకు రాజవొమ్మంగి జడ్పీటీసీ వడుగుల జ్యోతి బుధవారం పత్రికా ప్రకటన ద్వారా కోరుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో ఉన్న అన్ని పంచాయితీల్లో చాలా మంది రైతులకు అన్నదాతసుఖీభవ పథకంలో అనర్హులుగా ఉన్నారన్నారు. ఉదాహరణకు జడ్డంగి పంచాయితిలో 249 మంది రైతు పేర్లులకు అన్నదాత సుఖీభవ పథకంకి అనర్హులుగా ఉన్నారన్నారు..ఒక్క జడ్డంగి పంచాయితీలో సుమారు 936 మంది వెబ్ ల్యాండ్ రైతులు ఉండగా, వారిలో మరణించిన రైతులు పోను 650 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకంపై అర్హులు ఉండగా అగ్రికల్చర్ వెబ్ ల్యాండ్ లో చూడగా సుమారుగా 401మంది పేర్లు మాత్రమే రావటం జరిగిందన్నారు. మిగిలిన 249 మంది పేర్లు అన్నదాత సుఖీభవ పథకం వర్తించలేదన్నారు. 401 మంది కి రిజిస్ట్రేషన్ చేయటం జరిగిందన్నారు. గతంలో రైతు భరోసా పథకంలో 616 మంది రైతులు పొందారన్నారు. డిపట్టాలకు డెత్ నామినీలకు కూడా రైతు భరోసా వచ్చేదన్నారు. అగ్రికల్చర్ వారి లాగిన్ లో చూపించడం ఒక ప్రధాన కారణంగా చెప్పుచున్నారు. అలాగే కొన్ని మార్పులు జరిగిన పట్టాలలోను ఒన్ బి లలోను వారసత్వము లేక అనువంశికము అని చూపిస్తున్న రెవెన్యూ వెబ్ ల్యాండ్ లో మాత్రం డిపట్టా అని చూపిస్తున్న కారణంగా రైతులకు పి. యం. కిసాన్ పథకానికి కూడా అనర్హులుగా చూపించడంతో నేడు రైతులకు అన్నదాత సుఖీభవ పథక లబ్దిని పొందే అవకాశం కోల్పోయారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం పొందలేని రైతులకు పథక లబ్ధిపొందేలా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మన సబ్ కలెక్టర్, తహసీల్దారు చొరవ తీసుకుని మన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తించే విధంగా సహకారం అందించాలని జడ్పీటీసీ వడుగుల జ్యోతి కోరుతున్నారు. ఈవిషయంపై ప్రభాతవార్త ఏ. ఓ చక్రధర్‌ను ఫోన్‌లో వివ రణ కోరగా డి. పట్టా వారు పేర్లు కూడా కమిషనరెట్ లో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# తల్లికి వందనం వల్ల ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారు

- తల్లికి వందనంపై వైసీపీ పార్టీ విమర్శలను ఖండిస్తున్నా
- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త**



తల్లికి వందనం పై వైసీపీ పార్టీ విషం చీమ్ముతున్నారని.. ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి వందనం అమలు చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ శ్రావణ్ మాట్లాడారు. తల్లికి వందనం పై వైసీపీ పార్టీ విషం చీమ్ముతున్నారని ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి ద్వారా ఒక కుటుంబానికి ఒక్కరికే ఇచ్చేవారని కానీ టీడీపీ కూటమి చంద్రబాబు ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్న తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వనికే దక్కిందన్నారు. గతంలో వైసీపీ పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేసారన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ అమలులో భాగంగా సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ మాటలను నిలబెట్టుకున్నారని.. పిల్లల స్కూల్ ఫిజులకు అప్పులు చేయకుండా తల్లికి వందనం ద్వారా ఫిజులు కట్టుకుంటున్నారని శ్రావణ్ ఆన్నారు. షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం ఇవ్వడం వల్ల ప్రతి కుటుంబం ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారని వైసీపీ ప్రభుత్వం జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మఒడి వైసిపి ప్రభుత్వం ఇచ్చారని కానీ కూటమి ప్రభుత్వంలో 67.27 లక్షల మంది విద్యార్థి తల్లుల ఖాతాల జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. తల్లికి వందనం తో ప్రభుత్వం 10వేల కోట్లు మేర ఖర్చుచేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని విద్యార్థులు వారి తల్లితండ్రులు సంతోషంగా ఉంటే వైసీపీ పార్టీ నేతలు నిప్పులు పోసుకుంటున్నారని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీలు సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతి రావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, మాదేలా సర్పంచ్ వంతలా శ్రీనివాసరావు, పద్మపురం ఎంపీటీసీ కిల్లో సాయిరాం క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జా అచ్చిబాబు, టీడీపీ నాయకుడు కిల్లో లైకోన్,నాయుడు, రామారావు, చట్టు అప్పలరాజు, కామేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు మెరుగైన రవాణా సౌకర్యాలు
# అందివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అరకులో తేరు, అరకు గుంటసీమ ఆర్టీసీ సర్వీసులను పునః ప్రారంభించిన చైర్మన్ దొన్నుదొర

**అరకులోయ, అరకు రూరల్, జూన్ 18, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా లో గిరిజనులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జీవన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అరకు లోతేరు, అరకు గుంటసీమ ఆర్టీసీ సర్వీసులను చైర్మన్ దొన్నుదొర,జిల్లా ప్రజా రవాణా అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలతో జెండా ఊపి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ గిరిజనులకు మెరుగైన రవాణా సదుపాయాలను అందివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. గిరిజన ప్రాంతంలో గత వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన ఆర్టీసీ సర్వీసులను పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్‌గా నియామకం అయిన తర్వాత పలు ఆర్టీసీ సర్వీసులను పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా అరకులోయ నియోజకవర్గం పరిధిలోని అరకు లోతేరు అలాగే అరకు గుంటసీమ ఆర్టీసీ సర్వీసులను పునః ప్రారంభించిన్నట్లు చెప్పారు. అలాగే మరికొన్ని సర్వీసులను కూడా పునః ప్రారంభించినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో అనేక ఆర్టీసీ సర్వీసులను రద్దు చేసిందని, దీనివలన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కాగా ప్రయాణికులు, అందాల అరకులోయ కు విచ్చేసే పర్యాటకల సౌకర్యార్థం అరకులో రిజర్వేషన్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చైర్మన్ దొన్నుదొర తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు, డుంబ్రిగుడ మండలాల అధ్యక్షులు లోకోయి మహదేవ్, ఆనంద్, పెదలబుడుమేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, శెట్టి బాబురావు, సహదేవ్, వెంకట్, అమ్మన్న, మాజీ ఎంపీటీసీ కుమార్, చందూ పాడి, త్రినాథ్, మోహన్, ఉప సర్పంచ్ విజయనిర్మల, బిబి లక్ష్మీ, వార్డ్ సభ్యు రాలు గంగ, జగదీశ్వరి, సాగర్ సర్పంచ్ సీతారాం, తులావతి, జ్యోతి, సరస్వతి, శెట్టి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

**రాజవొమ్మంగి, జూన్ 18, ప్రభాతవార్త**

చెరుకుంపాలెం, బోర్నగూడెం గ్రామాల్లో బుధవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్ర మాలు జరిగాయి. యం. ఎల్. హెచ్. పి. రమ్య 60 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఆశ్రమోన్నత పాఠశాల, ఎంపిపి పాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలను చేశారు. వ్యక్తిగత శుభ్రత, దోమతెరలు వినియోగం, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవడం, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని రమ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి రమ్య, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



Main tab page 2_2_Main tab page 2_2.qxd 6/19/2025 12:11 AM Page 1



# ఆదివాసి ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు తక్షణమే ప్రారంభించాలి

## - ఏజెన్సీ ప్రాంత రోడ్డు అభివృద్ధి వేదిక

**పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త**

ఆదివాసి ఏజెన్సీ ప్రాంత అల్లూరి జిల్లా మండల కేంద్రంలో రోడ్లు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని పాడేరు అంబేద్కర్ కూడలిలో బుధవారం నిరసన కార్యక్రమం ఏజెన్సీ ప్రాంత రోడ్డు అభివృద్ధి వేదిక చేపట్టింది. ఈ కార్యక్రమానికి కూడా రాధాకృష్ణ, వందేమాతరం శ్రీనన్న, ఎల్ సుందర్ మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రాల్లో రోడ్డు విస్తరణ పనులు రోడ్డు ప్రక్కన ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసినప్పటికీ రోడ్డు విస్తరణ పనులు నేటికీ పాడేరు మరియు ఏజెన్సీ ప్రాంత మండల హెడ్ క్వార్టర్స్ రోడ్డు అభివృద్ధి పనుల్లో అధికారులు చేపట్టకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాలు కూడా అమలు చేయకుండా రోడ్డు అభివృద్ధికి ఆదివాసుల అభివృద్ధికి అడ్డుపడడం సమంజసం కాదన్నారు. తక్షణమే వంద అడుగులు రోడ్డు వెడల్పు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. హైకోర్టు ఆదేశాలు తక్షణమే అమలు చేసి ఆదివాసి ప్రాంత అభివృద్ధికి సహకరించాలని లేనిపక్షంలో ఉద్యమ ఉద్రిక్తం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు సిహెచ్ రాజబాబు, పిట్ట నరేష్, వంజంగి రాజు పిసా మండల ప్రెసిడెంట్, రవీంద్ర శెట్టి కిముడు మున్నా కిముడు శివ మహిళా నాయకులు రవణమ్మ వంతాల దిలీప్, చిన్నారావ్, రాజశేఖర్, బోనంగి నారాయణ, భాస్కర్, వి సూర్యం, ఏం రమేష్ నాయుడు, బి సత్యనారాయణ,పి హరిబాబు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



### షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగనియామకానికి చట్టం చేయడానికి

# రాష్ట్ర ప్రభుత్వం సానుకూలం స్పందన

## - జేఏసి దీక్షలు తాత్కాలికంగా విరమణ

**పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త**

మే 14వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఐటిడిఎ కార్యాలయాలు వద్ద గత 35 రోజులుగా నిర్వహిస్తున్న ఖిరిలే నిరాహారదీక్షఖిలను బుధవారం విరమిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి జిల్లా చైర్మన్ రామారావు దొర ప్రకటించారు. షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగ నియామకానికి చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నందున రిలే నిరహార దీక్షలు తాత్కాలికంగా విరమిస్తున్నట్టు అయన స్పష్టం చేసారు. ఈ నెల 17 వ తేదీన అమరావతి లో సి ఎం కార్యాలయానికి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాలు చట్టం డ్రాఫ్ట్ కాపీని అందజేసినట్లు రామారావు దొర తెలిపారు. షెడ్యూల్ ఏరియా లో ఉద్యోగ నియామకాల చట్టం,ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ కోసం వివిధ రూపాల్లో ఉద్యమం కొనసాగుతుందని జెఏసి జిల్లా చైర్మన్ రామారావు దొర స్పష్టం చేశారు.దీక్షలకు ప్రత్యక్షంగా పాల్గొన్న జే ఏ సి విద్యార్థి,ఉద్యోగ,ఉపాధ్యాయ,మహిళా,ప్రజా సంఘాలకు,స్వచ్ఛంద సంస్థలకు, వివిధ రాజకీయ పార్టీలకు,యువతకు, నిరుద్యోగులకు, అధికారులకు, పోలీస్ అధికారులకు,సిబ్బందికి జే ఏ సి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,కార్యదర్శి బోయపల్లి సింహాచలం, ఆల్ ఇండియా ఆదివాసి ఎంపాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు చిట్టపులి శ్రీనివాస్ పడాల్, కార్యదర్శి సోమెలి సింహాచలం, జిల్లా అధ్యక్షులు గడబరి సోంబాబు,కార్యదర్శి చిట్టపులి చిట్టి పడాల్, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు పలాసి కృష్ణారావు,కిల్లు గంగన్నపడాల్, బి.ఎస్.పి పార్టీ జిల్లా అధ్యక్షులు సుర్ల అప్పారావు, పల్లుల ప్రసాద్ రావు,కుర్తాడి రామారావు,లకే ఈశ్వరమ్మ ఎస్.శాంత కుమారి, సాగిని కేశవరావు, బాకూరి రాజబాబు,మాసాడ ఈశ్వరరావు,వండలం కొండబాబు, పలాసి తిరుపతిరావు,, సిహెచ్ కేశవరావు, జెర్సీంగి కృష్ణారావు, పూజారి సురేష్, బూడిద మాధవ్, బోయిని అంజిల్ కుమార్, బోండా సోమేశ్ కుమార్ పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# పాడేరులో యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ

**పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం యోగాంధ్రపై అవగాహన ర్యాలీని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ ప్రారంభించారు. దీనిలో భాగంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యువతి యువకులు అందరూ చురుగ్గా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన సూచించారు. ఈ సంవత్సరం యొక్క యోగా డే యొక్క థీమ్‌ను ఒక భూమి ఒక ఆరోగ్యముతో ఆ యోగడేను నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. యాక్టివేసి కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కదలిక శ్వాస మరియు ధ్యానము యోగ శరీరానికి మనసుకు ఒకే సమయంలో సహాయ పడటం ద్వారా శరీరక మానసిక ఆరోగ్యాలను మెరుగుపరుస్తుంది. యోగా అని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ యోగాతో కేవలం వ్యక్తిగత ఆరోగ్యమే కాకుండా మానవత్వము పర్యావరణ పరిరక్షణ ప్రపంచ ఐక్యత స్ఫూర్తి కూడా ప్రతిబింబిస్తుందని తెలియజేశారు. కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు జూనియర్ కళాశాల మాదమాంబ అక్షర హై స్కూల్ విద్యార్థులు ప్లకార్డ్స్ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్లో మానవహారంగా నిలబడి యోగా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ వి. రమేష్ బాబు, డాక్టర్ జానకిరామ్, సిహెచ్ జి. దామోదరం,జి భాస్కరరావు,డాక్టర్ గణేష్, సుమిత్ర నిర్మల, సునీత, రాధాకుమారి, ఇ.వి.జయలక్ష్మీ, వారిజా, వి.శంకర్రావు పి.చంద్రశేఖర్, అక్షర మోదమాంబ హై స్కూల్ పీఈటీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలలహక్కుల పరిరక్షణ వేదిక కోకన్వీనర్‌గా పాటి చంద్రశేఖర్

**కొయ్యూరు జూన్ 18 ప్రభాతవార్త**



బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కో కన్వీనర్ గా మండలంలోని రత్నంపేటకు చెందిన పాటి చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గురుగుబెల్లి దామోదర్, రాష్ట్ర కో కన్వీనర్ కాంగ్ శుభ చేతుల మీదుగా నియమిత పత్రం అందుకున్నారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి మండలంలోని రత్నంపేట గ్రామానికి చెందిన పాటి చంద్రశేఖర్ ను జిల్లా కో కన్వీనర్ గా నియమించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కో కన్వీనర్ కాంగ్ శుభకు జిల్లా నూతన కో కన్వీనర్ పాటి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిన్నిస్ బుక్ రికార్డ్‌కు చర్యలు: అల్లూరి : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త**



26,395 మంది గిరిజన విద్యార్థులుతో సూర్య నమస్కారాలు విశాఖఆంధ్రభ్యు నవర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా గిన్నిస్ బుక్ రికార్డ్‌కు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. 106 పాఠశాల భాగస్వామ్యం తో నిర్వహిస్తున్నామన్నారు. 495 బస్సులలో విద్యార్థుల తరలింపుకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

# పచ్చి రొట్ట వినియోగంతో భూసారాన్ని పెంచవచ్చు

## - మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

**చింతపల్లి జూన్ 18 ప్రభాతవార్త**



పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకుని భూసారాన్ని పెంచుకొని ఆర్థిక నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని,అన్నవరం గ్రామంలో పచ్చిరొట్ట పంటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ పచ్చిరొట్ట మరియు ఆర్గానిక్ ఎరువులను వాడడం వలన వంట దిగుబడి ఎక్కువగా రావడమే కాకుండా, సహజ సిద్ధంగా పండిన పంటల వల్ల ఆరోగ్యం ఉంటుందన్నారు. వ్యవసాయదారులకు పచ్చిరొట్ట వాడకం ఎంతో మేలు చేస్తుందని దానిని ప్రతి ఒక్క రైతులు వాడే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పచ్చిరొట్ట వంటివి వాడటం వలన ఆహారాన్ని భుజించే వారికే కాకుండా నేల సారాన్ని పెంచుకొని అధికమైన , మరియు నాణ్యమైనదిగుబడులు సాధించుకోవచ్చు వ్యవసాయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధిఖి నిధులు తక్షణమే విడుదల చేయాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరువాడ దేవుడు డిమాండ్

**కొయ్యూరు, జూన్ 18, ప్రభాతవార్త**



మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు జరుగుతూ రెండు నెలలు గడుస్తున్నా, ఇంకా నిధులు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరువాడ దేవుడు అన్నారు. అల్లూరి జిల్లాలో 22 మండలాలలో ఇదే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయటం తగదన్నారు, పేదవాడు ఏమి తిని బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్క ఆడితే గాని డొక్కాడని ఇలాంటి సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని తక్షణమే నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రెండు రైతు సేవాకేంద్రాల్లో 1064 విత్తనాలు సిద్ధం : ఏఓ చక్రధర్

**రాజవొమ్మంగి, జూన్ 18, ప్రభాతవార్త**



రెండు సచివాలయాల్లో 1064 రకం వరి విత్తనాలు 1,034 బస్తాలు సిద్ధం ఉన్నాయని మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు. కొమరాపురంలో 414 బస్తాలు (ఒక్కో బస్తా 30 కిలోలు), రాజవొమ్మంగి రైతు సేవా కేంద్రంలో 620 బస్తాల విత్తనాలు ఉన్నాయని, గిరిజనులకు 90 శాతం సబ్సిటీ పై విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏ. ఓ చక్రధర్, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ ప్రదీప్, సతీష్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న డీపీఆర్ఓ గోవిందరాజులుకు ఘన సత్కారం

**పాడేరు, జూన్ 18, ప్రభాతవార్త**



శ్రీకాకుళం డీపీఆర్ఓ గా బదిలీపై వెళుతున్న పీ.గోవిందరాజులు ను అల్లూరి జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వివిధ దినపత్రికలు,వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిపిఆర్ఓ గోవిందరాజులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సమాచారశాఖ అధికారి పండు రాములు,సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నేడు అంతర్ల, గొందిపాకలు, కిన్నెర్ల గ్రామాల్లో గ్రామసభలు

## - ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు

**చింతపల్లి జూన్ 18 ప్రభాతవార్త**



ధాత్రి ఆభ జన జాతీయ గ్రామ ఉద్కర్సు అభియాన్ పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా నేడు అంతర్ల గొందిపాకలు కిన్నెర్ల గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని చింతపల్లి ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చౌడుపల్లి కిటిమల పంచాయతీ పక్కాబు లోతుగడ్డ పంచాయతీ చెరుకుంపాలెం కొమ్మంగి పంచాయతీ కొమ్మంగి గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే నేడు అంతర్ల గొందిపాకలు కిన్నర్ల గ్రామాలలో గ్రామ సభలను జరపడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభల్లో ఆధార్ క్యాంప్ మెడికల్ క్యాంప్ రేషన్ కార్డ్ క్యాస్ట్ సర్టిఫికెట్ జన్మదిన ఎకౌంట్ మరియు పిఎం కిసాన్ వంటి వాటిపై కౌంటర్లు ఏర్పాటు చేసి ఆయా సేవలను గ్రామసభల్లో అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 30 వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ ఈ యొక్క క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

# చురుగ్గా విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్

# రత్నంపేట పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**కొయ్యూరు జూన్ 18 ప్రభాతవార్త**



ప్రస్తుతం 202526 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చురుగ్గా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని రత్నంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. జాన్ సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి ఒకే రోజు వేరు గుడి విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. నూతనంగా చేరిన విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింప చేస్తామని, జూలై 5 కల్లా వారి తల్లుల బ్యాంక్ అకౌంట్ నందు నగదు జమ అయ్యేవిధంగా చూస్తామని ఈ సందర్భంగా హెచ్ఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాటి నిధి కుమార్, వైస్ చైర్మన్ పప్పుల ఎర్రాయమ్మ, సహోపాధ్యాయురాలు నూకాలమ్మ, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోమాటిక్ ఆయిల్ కంపెనీని సందర్శించిన కేరళ బృందం

**చింతపల్లి, జూన్ 18, ప్రభాతవార్త**



చింతపల్లిలోని ఆరోమాటిక్ ఆయిల్ కంపెనీని ఐ కార్, ఐఐఎస్సార్ బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ ఆయిల్ కంపెనీ లో సీట్రినెల్ల నిమ్మగడ్డి మరియు దాల్చిన చెక్క ఆయిల్ తీసే యూనిట్ను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం చింతపల్లిలో గల దాల్చిన చెక్క తోటల్ని సందర్శించి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. ఐ కార్, ఐ.ఐ.ఎస్.ఆర్ మరియు హెచ్ఆర్ఎస్ చింతపల్లి, ఈ సి ఎఫ్ టాటా ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించి నా కార్యక్రమంలో పసుపులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడానికి ఏర్పాటు చేసిన డెమో ప్లాంట్లను కే. గెంజి గడ్డ, తోటమామిడి, మూల గొంది తదితర గ్రామాలను సందర్శించి రైతులతో అధిక దిగుబడి సాధించే పంట సాగు మెలకులను వివరించడం జరిగిందన్నారు. అలాగే కోత అనంతరం పాటిస్తున్న పద్ధతుల గురించి రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ కార్ ఐఐఎస్సార్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్. డి. ప్రసాద్, డాక్టర్. లిజో థామస్, డాక్టర్ నిస్సార్, ప్రధాన శాస్త్రవేత్త,, అధిపతి,ఐఐఎస్సార్ కోజికోడ్ చెట్టి బిందు, విజయ వాహిని ఫౌండేషన్ టాటా ట్రస్ట్ ప్రోగ్రాం లీడ్ వాసు మరియు టెక్నికల్ ఎక్స్పర్ట్ డాక్టర్.డి.అప్పలరాజు మరియు రైతులు పాల్గొన్నారు.

# పివిటిజి గ్రామాలలో ధాత్రి ఆలు జన్ భగీదరి అభియాన్ గ్రామసభలు

**చింతపల్లి, జూన్ 18, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పులవాడ సచివాలయ పరిధిలో పివిటిజి గ్రామాల్లో ధాత్రి ఆలోచన భగీదరి అభియాన్ గ్రామసభలు నిర్వహించారు. ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జి నేరేడుపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పర్యవేక్షకుడు త్రినాధర పర్యవేక్షణలో పివిటిజి గ్రామాల లో ఉచిత వైద్య శిబిరం ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం మామిడి పండ్లు పనస పండ్లు సీజన్ కావడంతో ప్రతి ఒక్కరు మలేరియా వంటి వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు శుభ్రతలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. కేవీఎన్ కుమారి, ఆరోగ్య సహాయకులు ఏ. సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అమాత్యా.. ఇదేనా.. గిరిజన సంక్షేమం...

# పివిటిజీ గ్రామసభలకు అధికారులు డుమ్మా

## - గిరిజన మౌలిక సౌకర్యాలపై ఇంత నిర్లక్ష్యం

**రాజవొమ్మంగి, జూన్ 18, ప్రభాతవార్త**




రాజవొమ్మంగి మండలం చెరుకుం పాలెం, బోర్నగూడెం గ్రామాల్లో బుధవారం జరిగిన దర్తి అబ జన్ భగీరద అభియాన్ ( పీవీటిజీ కోసం) ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామసభలకు మండల స్థాయి ముఖ్య శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఈవిషయంపై ఐటిడిఏ పి ఓ కు పిర్యాదు చేస్తున్నట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ప్రభాత వార్తకు వివరణ ఇచ్చారు. గిరిజన కొండరెడ్డి తెగలు వారికి విద్య, వైద్యం, త్రాగునీరు, పోషకాహారం, రహదారులు, విద్యుత్, గృహ నిర్మాణం, ఎక్సైజ్, అటవీ శాఖ, ఇలా అన్ని శాఖల అధికారులు పాల్గొని మౌలిక సౌకర్యాలు ఉన్నాయా లేవా సమస్యలను అడిగి శాఖలు వారిగా అధికారులు సభలో వివరించి సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికను పంపాల్సి ఉంటుంది. తక్షణం పంచాయితీ, మండలస్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే చేయాల్సి ఉంది. పీవీటిజీ గ్రామసభలకు ప్రత్యేక అధికారి లేక పోవడంతో బుధవారం సభలకు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, వెలుగు ఏ.పి. యం రామాంజనేయులు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వీఆర్వో నాగేశ్వరరావు, ఇన్ ఛార్జి కార్యదర్శి నాగేశ్వరరావు, ఇ. ఓ పి. ఆర్. డి రాంబాబు మాత్రమే హాజరయ్యారు. గిరిజన సంక్షేమం కోసం పని చేయాల్సిన అధికారుల్లో గ్రామసభలో కూర్చోడానికి ఓపిక, తీరిక లేకుండా పోయిందని, చిత్తశుద్ధి లోపించిందనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

# 20న జి.మాడుగులలో

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాడేరు,జూన్18, ప్రభాతవార్త**

ఈ నెల 20 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు పాడేరు డివిజన్ లోని జి.మాడుగుల సబ్స్టేషన్ లో నుర్మతి ఫీడర్ మరమ్మతులు నిమిత్తం నుర్మతి, భీరం, కిలంకోట, సినగర్భ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా. పాడేరు విద్యుత్ శాఖ ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.సి హెచ్ పాత్రుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మధురవాడలో అగ్నిప్రమాదం

## - ప్రైవేట్ విద్యా సంస్థ హాస్టల్లో చెలరేగిన మంటలు
## - రంగంలోకి అగ్నిమాపక దళం
## - ఫైర్ సేఫ్టీ లేనట్టు గుర్తించిన అధికారులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



నగరంలోని మధురవాడ, ఉడా రోడ్డులో ఉన్న ఓ ప్రయివేటు విద్య సంస్థ హాస్టల్ లో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. మంటలు చెలరేగి అగ్ని శఖలాలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.. ఘటనా స్థలానికి చేరుకొన్న ఫైర్ బృందం మంటలను అదుపు చేసారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఇదిలా ఉండగా అగ్నిప్రమాదం జరిగిన ప్రైవేట్ విద్యా సంస్థ హాస్టల్లో ఎటువంటి ఫైర్ సేఫ్టీ సిస్టం లేనట్టు అధికారులు గుర్తించారు.. ఎటువంటి అనుమతులు లేకుండా అలాగే ఫైర్అ సేఫ్టీ సిస్టమ్ను లేకుండానే అనధికారికంగా హాస్టల్ ను నైపిస్తునట్టు గుర్తించారు.. ఈ మేరకు సంభందిత యాజమాన్యానికి నోటీసులు జారీ చేసారు.

# విశాఖ సెంటర్ జైలు నుండి ముగ్గురు ఖైదీలు విడుదల

**ఆరిలోవ, జూన్ 18, ప్రభాతవార్త**




విశాఖ సెంటర్ జైల్ నుండి ముగ్గురు జీవిత ఖైదీలు క్షమాభిక్షపై బుధవారం విడుదలయ్యారు. సుప్రీం కోర్ట్ ఇచ్చిన స్పెషల్ రేమిసేన్ జీవో ప్రకారం జైల్లో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వివిధ కేంద్ర కారాగారాల నుండి జీవిత కాలం శిక్ష పడిన 17 మంది ఖైదీలను విడుదల చేశారు. ఇందులో భాగంగా విశాఖ కేంద్రకారాగారంలో జీవిత కాలం శిక్ష అనుభవిస్తున్న ముగ్గురు ఖైదీలు బుధవారం విడుదలయ్యారు. విశాఖ జిల్లా మధురానగర్ కి చెందిన కే. వెంకటనాగదుర్గాప్రసాద్, తెలగం విలేజ్, సీతారామపురం మండలం శ్రీకాకుళానికి చెందిన అరసాడ కృపారావు, బతివాని పాలెం విలేజ్, కె. కోటపాడు మండలం అనకాపల్లి కి చెందిన వెంటాకు కోటేశ్వరరావు విడుదల చేసినట్లు జైల్ శాఖా పర్యవేక్షణ అధికారి మహేష్ బాబు తెలిపారు. ముగ్గురు జీవిత ఖైదీ లుగా శిక్ష అనుభవిస్తూ ముందస్తుగా విడుదలయ్యారు. జైలు అధికారులు సమాజంలో ఏ విధంగా బ్రతకాలో మాకు నేర్పారని, క్షణికావేశంలో చేసిన నేరానికి మేము శిక్ష అనుభవించామని, ఇలాంటి తప్పు మరెప్పుడూ చేయబోమని కుటుంబంతో కలిసి ఆనందంగా జీవితం గడుపుతామని తెలిపారు.

# ఏం చేస్తే ఇమేజ్... బాబోయ్ అటు వెళ్తే డామేజ్...!

## - ఆర్ అండ్ బి స్థల సేకరణపై రాజకీయ నేతల అంతర్మదనం

**కొయ్యూరు, జూన్ 18 ప్రభాతవార్త**



ప్రస్తుతం ఏజెన్సీలో ఆర్ అండ్ బి స్థలసేకరణ ఊపందుకున్న వేళ ఈ పరిణామం కొంతమందికి మోదం, మరికొంతమందికి ఖేదం కలిగిస్తోంది. ఉన్నపలంగా ఆర్ అండ్ బి స్థల సేకరణ పేరుతో తమ షాపులు తొలగిస్తే తమ బతుకు తెరువు పరిస్థితిపై కొంతమంది వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, రోడ్లు విస్తరణ వలన భవిష్యత్తు అభివృద్ధికి మార్గం సుమగమవుతుందని మరి కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కొంతమంది వ్యాపారులు పలువురు రాజకీయనేతల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఈ విషయంలో తలదూర్చితే తమ రాజకీయ భవిష్యత్తుకు కలిసి వస్తుందా? లేక నష్టం జరుగుతుందా? తేల్చుకోలేక రాజకీయ నేతలు తల మునకలవుతున్నారు. ఈ విషయంలో ఏం చేస్తే తమకు ఇమేజ్ వస్తుందో? ఏ అడుగేస్తే తమ ఇమేజ్ డామేజ్ అవుతుందో? తేల్చుకోలేక కొంతమంది నేతలు స్తబ్దతగా ఉన్నారు. ఏదేమైనా ప్రస్తుతం ఏజెన్సీలో ఇది హాట్(ట్) టాపిక్‌గా మారింది.

# రైతులకు విత్తనాల పంపిణీ

చీపురుపల్లి ,జూన్ 18 ప్రభాతవార్త ; తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు బుధవారం నాడు చీపురుపల్లి మండలంలో పలు సంక్షేమ కార్యక్రమాలు



పాల్గొన్నారు. ముందుగా మండలంలోని రామలింగాపురం వద్ద మానసా దేవి ఆలయాన్ని దర్శించుకుని అనంతరం పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పు రేయవలస వలస గ్రామంలో రైతులకు అవసరమైన విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మండలాల వారీగా గ్రామాల వారీగా నియమించిన కమిటీలు ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శాసనసభ్యులు కళ వెంకటరావు గారి సహకారంతో గ్రామాల వారిగా పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ ధనాల రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, పనస మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసాలు

దత్తిరాజేరు, జూన్ 18 ప్రభాతవార్త ; మండల పరిధిలో గల పాచలవలస.2 అంగన్వాడి కేన్ద్రలో మూడు సంవత్సరాల నిండిన చిన్నారులకు ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్త కలిసి చిన్నారులకు అక్షరభ్యాసం బుధవారం చేపట్టారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రభుత్వం రూపొందించిన పిపి1 పీపీ.2 పుస్తకాలపై తల్లులకు అవగాహన కల్పించారు ఈ పుస్తకాల ద్వారా పిల్లలకు కథలు కబుర్లు ఆటలు పాటలు ద్వారా అక్షరాలు నేర్పించడం మేధా భివృద్ధి శారీరక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ఎస్ సుజాత ఏ.ఎన్.ఎం ఆశా కార్యకర్త తల్లులు పాల్గొన్నారు

## అంకితభావం అన్నపూర్ణమ్మ సొంతం: డిప్యూటీ డిఇఓ మోహన్ రావు

గజపతినగరం, జూన్ 18 ప్రభాతవార్త: తెలుగు ఉపాధ్యాయురాలుగా 42 సంవత్సరాలు అంకితభావంతో అన్నపూర్ణమ్మ పనిచేశారని బొబ్బిలి ఉప విద్యాశాఖ అధికారి కే .మోహన్ రావు అన్నారు. గత నెల మే 31న పదవి విరమణ చేసిన అన్నపూర్ణమ్మ టీచర్ను ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి అన్నపూర్ణమ్మ సుదీర్ఘకాలం పనిచేసి ,అందరి మన్ననలు పొందరన్నారు. ఎంఈఓ ఎస్.విమలమ్మ మాట్లాడుతూ, ఎంతోమంది ఉత్తమ విద్యార్థులను తయారుచేసిన అన్నపూర్ణమ్మ అంకితభ్వావ అందరికీ ఆదర్శ ప్రాయమన్నారు.అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుస్సాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మీసాల వెంకటేశ్వరరావు, సి.హెచ్. రమేష్ కుమార్, బోండపల్లి ఎంఈఓ శోభారాణి, విజయనగరం ఎంఈఓ సత్యవతి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 5

## నాటు సారా రహిత గ్రామాలుగా గుర్తింపు: సిఐ

కురుపాం, జూన్ 18 ప్రభాతవార్త ; ఎక్సైజ్ ,ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో గల ఐదు గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు .బుధవారం స్టేషన్ పరిధిలో గల జియ్యమ్మ వలస మండలం లోన సి కేటగిరి గ్రామాలైన బొమ్మిక జగన్నాథపురం, పిప్పలభద్ర, గెడ తిరువాడ గ్రామాలను , గుమ్మ లక్ష్మీపురం మండలం లో గల బాలేసు బి కేటగిరి కొత్తవలస గ్రామములను నవోదయం 2.0 కార్యక్రమానికి సంబంధించిన గ్రామ స్థాయి సమావేశము నిర్వహించి పై ఐదు గ్రామాలను నాటు సారా రహిత, నాటు సారా లేని గ్రీన్ గ్రామములుగా దత్తత అధికారులు డిక్లేర్ చేసి తీర్మానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, విర్ ఒ లు, మహిళ సంఘాల ప్రతినిధులు, పంచాయతీ సెక్రటరీలు, యువత పాల్గొనాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ ఐ సిబ్బంది పాల్గున్నారు.

## అన్న ప్రసాదం కోసం రూ.లక్ష విరాళం

చీపురుపల్లి ప్రభాతవార్త జూన్ 18.. చీపురుపల్లిలో వెలసిన శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ సమీపంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం కొరకు మండలంలోని పురే వలస గ్రామానికి చెందిన సర్పంచ్ సారిక మోహన్, కంది అప్పలనాయుడు ,సారిక రామారావు,టంకల రామకృష్ణ, అప్పలనారాయణ, పెద్దింటి సత్యం, పెద్దింటి సీతారాములు, హైమావతి, కనకరాజు , చిరంజీవి రాంబాబు దుర్గ భవాని చేతుల మీదుగా బుధవారం నాడు లక్ష రూపాయల విరాళాన్ని చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గావిడి నాగరాజుకు బుధవారం నాడు అందజేశారు.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమములో ఆలయం కమిటీ వైస్ చైర్మన్ పొట్నూరు త్రినాధరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు లంక చిన్నారావు, ఇలాపు ఆదిబాబు, వాసుదేవరావు, గురనా సత్యం మరియు చిలుకూరు శేఖర్, తమ్మిన వెంకటేష్, కోలా రాము, గవిడి శివ సాయి మరియు ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

## కురుపాంలో అన్న క్యాంటీన్ కోసం స్థల పరిశీలన

కురుపాం,జూన్ 18 ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రం కురుపాం లో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు .బుధవారం కురుపాం మండల కేంద్రంలో గల సబ్ కోర్ట్ ఆవరణలో గల స్థలాన్ని ప్రదేశాన్ని పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వంశీకృష్ణ కురుపాం మండల కన్వీనర్ కొండయ్య కోలా చిరంజీవి పురుషోత్తమ నాయుడు రాంబాబు తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

సాలూరు, జూన్ 18 ప్రభాతవార్త : సాలూరు పట్టణ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా ముఖి సూర్యనారాయణ అలాగే వైస్ చైర్మన్ మిండి సింహాచ లం ప్రమాణ స్వీకార అట్టహాసంగా జరిగింది.బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా వేణుగోపాలస్వామి గుడి ప్రాంగణంలో ఏఎంసీ సెక్రటరీ సిబ్బంది నిర్వహించగా ప్రత్యేక ముఖ్య అతిథిగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నా రు.ముందుగా మంత్రి నివాసం వద్ద నుండి ఏఎంసీ చైర్మన్ కు ఘన స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీగా బయలుదేరి వెంకటేశ్వ ర డీలక్స్ సెంటర్ లో ఉన్న ఎన్.టీ.ఆర్ విగ్రహానికి పూల దండవేసి ఘణంగా అంజలి ఘటించారు.అనంతరం అక్కడ నుండి బయలుదేరి వేనుగోపాల స్వామి ఆల యానికి చేరుకున్నారు.అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఏఎంసీ చైర్మన్, డైరెక్ట ర్ల ప్రమాణస్వీకారం మంత్రి సంధ్యారాణి చేయించారు. ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి టీడీపీ కోసం ప్రాణం పెట్టి కష్టపడిన వారికి ఈ పదవులు దక్కాయన్నారు.అలాగే రైతులకు అన్ని విధాలుగా పాలకమండలి వర్గం అందుబాటులో ఉండాలన్నారు. అంతేకాకుండా ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కా రించాలని లేదంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు.టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్,చిట్టి,వరమేశ్,వేణు,వెంకటరావు,నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఏఎంసీ వైస్‌చైర్మన్‌గా ‘మిండి’ ప్రమాణ స్వీకారం



మక్కువ జూన్ 18 ప్రభాతవార్త: సాలూరు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గా మిండి సింహాచలం బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. పార్టీలో సీనియర్ గా సేవలందించిన తనకు గుర్తింపునిచ్చినందుకు మంత్రికి దబ్బగెడ్డ గ్రామానికి చెందిన మిండి సింహాచలం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిండి సింహాచలం బంధువులు వెంపడాపు శ్రీహరి నాయుడు, వెంపటాపు తిరుపతి నాయుడు, మిత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ‘యోగాతో సంపూర్ణ ఆరోగ్యం’

గజపతినగరం, జూన్ 18 , ప్రభాతవార్త: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక బాలికల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిత్యము యోగ సాధన తో శారీరక ,మానసిక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో పలు యోగ ఆసనాలు, సూర్య నమస్కారాలు, యోగ కసరత్తులు సామూహికంగా ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, మండల అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు, ఏడుకొండలు, డి .దేవుడు బాబు, తవుడు, ఈశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నాగమాధవి

నెల్లిమర్ల, జూన్ 18 ప్రభాతవార్త : వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి తద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా తమ కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. మండలంలోని సీతారామునిపేట గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ ముఖ్య అతిధిగా పాల్గొన్ని రైతులకు రాయితీ విత్తనాలను పంపిణీచేశారు. అలాగే పలువురు రైతులకు వ్యవసాయ ఉపకరణాలకు అందజేశారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతుల పంటలకు మంచి పునాది వేయాలంటే నాణ్యమైన




విత్తనాలు చాలా కీలకమని అన్నారు. ప్రతి రైతుకు రాయితీ విత్తనాలను అందుబాటులోనికి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తమ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అంకితంగా ఉండి వ్యవసాయ నాణ్యతను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నందుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు నెల్లిమర్ల టిడ్ కో కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్కు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు, గృహ వినియోగదారులకు నాణ్యమైన. నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోనికి రానుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ ఎస్ఇఇ ఎం. లక్ష్మణరావు, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్, గంటా సతీష్ అంబళ్ల అప్పలనాయుడు. ఎడ్ల గోవిందరావు, పతివాడ గోవిందరావు, విద్యుత్ శాఖ ఇఇ త్రినాధరావు, గదల అచ్చింనాయుడు. మాత మురళీమోహన్, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీలక్ష్మి, సంగీత. సీతారామునిపేట సర్పంచ్ రాంబార్కి రామలక్ష్మి, మాజీసర్పంచ్ రాంబార్కి రామారావు, ఎంపీడీఓ రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై మహిళల నిరసన

### నగర పంచాయితీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయింపు

నెల్లిమర్ల, జూన్ 18 ప్రభాతవార్త: నెల్లిమర్లలో తాగునీటి సమస్యపై మహిళలు ధ్వజమెత్తారు. ఖాళీ బిందెలతో నగరపంచాయితీ కార్యాలయం ఎదుట మెయిన్ రోడ్డుపై బైఠాయింపు చేసి నిరసన తెలిపారు. స్థానిక నాయుడు వీధి, అలబాన వీధి, కీర్తి వీధి, చందక వీధి ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా తాగు నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికి అధికారుల నుంచి పరిష్కార చర్యలు కానరాకపోవడంతో వారంతా బుధవారం ఖాళీ బిందెలతో కార్యాలయం ఎదుట రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. తమ సమస్య పరిష్కారమయ్యేంత వరకు తమ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తేల్చిచెప్పారు. వారంతా మెయిన్రోడ్డుపై బైఠాయింపు చేయడంతో విజయనగరం చీపురుపల్లి ల వైపు రాకపోకలు సాగిస్తున్న పలు వాహనాలు నిలిచిపోయాయి. అయితే కార్యాలయంలో అందుబాటులో ఉన్న మేనేజర్ఖి జయరామ్ నిరసన కారుల వద్దకు వచ్చి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

# రూ,5.25 కోట్ల తో ‘పూర్ణపాడు’

## లాబేషు వంతెనకు గ్రీన్ సిగ్నల్

కురుపాం, జూన్ 18 ప్రభాతవార్త ; కురుపాం నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా సమస్యగా మిగిలిన పూర్ణపాడు లాభేసువంతనకు మంచి రోజులు వచ్చే కురుపాం ఎమ్మెల్యే తో ఇక జగదీశ్వరి కృషి ఫలితంగా ఐదు కోట్ల 25 లక్షల రూపాయలు ప్రభుత్వము వంతిని నిర్మాణమునకు నిధులు మంజూరు చేశారు ఈ నిధులకు సంబంధించి ప్రభుత్వము పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా టెండర్స్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ , ఆదివాసి దినోత్సవం రోజు మాట ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటను ప్రకారము, కురుపాం ప్రజల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు పత్రికా ముఖంగా తెలియజేశారు ,అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంజూరైన నిధుల నఖాలనులను చూపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాల్గున్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కురుపాం ఎమ్మెల్యేకు వినతి

గరుగుబిల్లి, జూన్ 18 ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలం, శివ్వాం గ్రామ పంచాయతీకి చెందిన సీమలవానివలస గ్రామస్తులు గ్రామంలోని మోలిక వసతులు కల్పించాలని కోరుతూ ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి ..తోయక జగదీశ్వరి.. గారికి క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో వినతిపత్రం ఇచ్చారు. మా గిరిజన గ్రామంలో వర్షకాలంలో మట్టి రోడ్డు వలన ఇబ్బంది పడుతున్నామని, కావున సిసి రోడ్డు లేదా బీటీ రోడ్డు మంజూరు చేయాలని, గ్రామములో ఉన్న పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని, త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ కారిపోతు ఉన్నందున కొత్త వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని శాసనసభ్యులు వారిని కోరడమైనది. ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి మీ గ్రామ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తానని తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ

బొబ్బిలి. జూన్ 18 ప్రభాతవార్త ; .రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్,ఎమ్మెల్యే బేబీనాయన బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు పాల్గొన్నారు. బుధవారం ఉదయం బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో రైతులకు



వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ వీరి చేతుల మీదుగా జరిగింది. సుమారు రూ5 కోట్లు రూపాయల విలువగల పరికరాలను మన జిల్లా వ్యాప్తంగా రైతులకు అందించనున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇవే కాకుండా, ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ..మూడు విడతలుగా రూ20,000/ లను రైతుల ఖాతాల్లో.. జమ చేయనున్నట్లు మంత్రి కొండపల్లి మీడియా సమావేశంలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో కూటమి ప్రభుత్వ హయాంలో రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని, ..రైతే రాజుగా.. అయ్యే పరిస్థితి తీసుకొస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ చైర్మన్ రాంబర్కి శరత్ , బొబ్బిలి ఎంపీపీ శంబంగి లక్ష్మి ,బొబ్బిలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి, బొబ్బిలి జనసేన జిల్లా నాయకులు పాలూరు బాబు, పెద్దయెత్తున రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ‘వెలుగు’ కార్యాలయంలో అవినీతికి అడ్డులేదా?

### ఉన్నతాధికారులు పట్టించుకోరా! గ్రామాల్లో వినోఏలు అవినీతిలో మునిగితేలుతున్నారు.

### మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల మూకుమ్మడి ధ్వజం

రామభద్రపురం, జూన్ 18, ప్రభాతవార్త: మండల వెలుగు కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతున్న పట్టించుకునేవారే కరువయ్యారని మండల సభ్యులు మూకుమ్మడిగా ద్వజమెత్తారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల అధ్యక్షులు చొక్కావు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడివలస ఎంపిటీసీ, తెలుగుదేశం జిల్లా నాయక డు మడక తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో వివోఎలు డ్వాక్రా మహిళలను దోచుకుంటున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ముఖ్యంగా స్త్రీనిధి రుణాల్లో సభ్యుల న ఎంచి అదనంగా వసూళ్లు చేస్తున్నారని, రెండుమూడు వాయిదాలు అదనంగా తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంతే కాకుండా సభ్యులు చెల్లిస్తున్న అమౌంటుకి రశీదులు కూడా ఇవ్వడం లేదని, దీనివల్ల డ్వాక్రా సభ్యులు ఎంతగానో నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దందా కొన్నేళ్ల నుంచి సాగుతున్నా జిల్లా అధికారులు స్పందించక పోవడం దారుణమని మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు అన్నారు. చాలా గ్రామాల్లో వివోఏలు బ్యాంకు లింకేజీ రుణాలు కూడా సభ్యుల నుంచి అదనంగా డబ్బులు వసూళు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మండలంలో ఈ వివోఏల పనితీరు బాగోలేదని వీరిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని సభ్యులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా వెలుగులో పనిచేస్తున్న సీసీలు, వివోఏలు ప్రజాప్రతినిదులకు ఏ మాత్రం గౌరవం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని శిష్ట సీతారాంపురం సర్పంచ్ ప్రతినిది కర్రోతు వెంకన్న ఆరోపించారు. మండల సమావేశానికి ఏపీఎం గానీ, సీసీలు గానీ రాకపోవడం తీవ్రంగా పరిగణించాల్సి వస్తోందని అన్నారు.రామభద్రపురం నుంచి బొబ్బిలి వెళ్లే రహదారి పూర్తిగా గోతులు, గుంతలమయం అయిందని దీనివలన ఎంతోమంది ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్ జే ఈని సభ్యులు కోరారు. మామిడివలసలో మూడు విధుల్లో తాగునీరు అందడంలేదని సర్పంచ్ అప్పలనాయుడు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

# భవిష్యత్ తరాల బాగుకోసం యోగా : మంత్రి సవిత

### -యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

విజయనగరం, జూన్ 18 ; ప్రభాతవార్త ప్రతినిధి: ప్రస్తుత తరంతోపాటు, భవిష్యత్తు తరాల ఆరోగ్యం కోసం, వారి బాగు కోసం ప్రతిఒక్కరూ యోగా అలవర్చుకోవాలని మంత్రి ఎస్.సవిత కోరారు. గజపతినగరం నియోజకవర్గానికి సంబంధించి యోగాంధ్ర కార్యక్రమ సన్నద్ధతపై గంట్యాడ మండలం కొటారుబిల్లిలో బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ ద్వారా ప్రస్తుతం ప్రపంచం మన రాష్ట్రవైపు




చూస్తోందని అన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రపంచ యోగా దినోత్సవాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించే అవకాశం మన రాష్టానికి రావడం మనకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కూడా మనకు గర్వకారణమని చెప్పారు. దీనివల్ల యోగా ప్రాముఖ్యత అందరికీ తెలుస్తుందన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. ప్రతీఒక్కరూ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 21వ తేదీ ఉదయం 3 గంటలకే బస్సులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బంధీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.డిసిసిబి ఛైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు కిమిడి నాగార్జున మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డును తప్పకుండా సాధిస్తామని అన్నారు. అధికారులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమానికి జాగ్రత్తగా తీసుకువెళ్లడమే కాకుండా, వారిని సురక్షితంగా ఇంటికి చేర్చేవరకు అధికారులు బాధ్యత తీసుకోవాలని కోరారు.

## గరివిడి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

గరివిడి జూన్,18 ప్రభాత వార్త ; గరివిడి రైల్వే వంతెన దిగువున అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖనుండి అనుమతులు మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేపట్టారు. గరివిడి రైల్వే వంతెన నిర్మాణా నంతరం గరివిడి ప్రజలకు ఇబ్బందులు తలెత్తిన ఇబ్బందులు నడుమ రాకపోకలు సాగిస్తూ వస్తున్నారు. స్థానికులు పట్టాలు దాటి నడిచి వెళ్లేందుకు అవకాశం లేకుండా పట్టాలకు కిరువైపులా రక్షణ గోడ కట్టడంతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు నడుమ తమ రాకపోకలు సాగిస్తూఉన్నారు. అండర్ బ్రిడ్జి లేక ప్రజానీకం పడుతున్న ఇబ్బందులను సాధారణ ఎన్నికల ముందు ఎమ్మెల్యే కళా వెంకట రావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున దృష్టి కి తీసుకు వెళ్లారు. ప్రజల ఇబ్బందులు,అవసరాలు నేపథ్యంలో వారు సానుకూలంగా స్పందించారు. అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే అధికారులు దృష్టి కి తీసుకు వెళ్ళారు.నాయకులు కృషి ఫలితంగా రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి గాను స్థల పరిశీలన చేశారు.దీంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. స్థానిక నాయకులు పైల బలరాం,బలగం వెంకట రావు, సారేపాక సురేష్,సీరపు శ్రీను,పాకలపాటి వర్మ రాజు,గొట్టిముక్కల సత్తిరాజు,తూట శ్రీను తదితరులు కృషి కి స్థానికులు అభినందిస్తున్నారు.

## టీడీపీ ప్రమాదబీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



రామభద్రపురం, జూన్ 18 ప్రభాతవార్త ; బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం, గొల్లలపేట పంచాయితీ, గొల్లలపేట గ్రామానికి చెందిన బాలి ఆదిలక్ష్మి ఏప్రిల్ నెలలో ప్రమాదవశాత్తు మరణించారు.. టీడీపీ సభ్యత్వం కలిగిన ఆదిలక్ష్మికి పార్టీ ప్రమాదబీమా కింద ఐదు లక్షల చెక్కును ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి కోటలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేసిన గొప్ప ఆలోచనే టీడీపీ కార్యకర్తలకు ప్రమాదభీమా అని పేర్కొన్నారు.

## ‘గిరిజన గ్రామాల ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం’

పాచిపెంట, జూన్ 18, ప్రభాతవార్త: మండలంలో 16 గిరిజన గ్రామపంచాయతీలో వారి సమస్యలను సర్వే ద్వారాగుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని వారికి అవగాహన కల్పించడానికి డి ఏ జు జి ఏ గ్రామ సదస్సులు ముఖ్య ఉద్దేశం అని ఎంపీడీవో బి వి జె పాత్రో తెలిపారు. ఆంగ్లంలో మండలంలో ఈనెల 17 నుండి 28 తేదీ వరకు ఈ సదస్సులో నిర్వహిస్తున్నామని వాటిలో భాగంగా బుధవారం పద్మాపురం గ్రామంలో గ్రామ సదస్సు నిర్వహించారు. గిరిజనులకు అవసరమైన రేషన్ కార్డులు కుల ధ్రవికార పత్రాలు గృహాలు ఆధార్ తదితర వారి అవసరాలు తెలుసుకొని పరిష్కరించి సత్వర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసిపిఓ బి అనంతలక్ష్మి ఈవోపీఆర్డి మల్లేశ్వరరావు సర్పంచ్ పాల్గొన్నారు.

## ‘సకాలంలో ఎదవేస్తే అధిక దిగుబడుల సాధన’

మెరకముడిదాం, జూన్ 18 ప్రభాతవార్త ; విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం యాడిక గ్రామంలో బుధవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎరువు మరియు విత్తనము ఒకేసారి వేసే (ఫెర్టి కం సీడ్రిల్) యంత్రంతో జరుగుతున్న క్షేత్ర ప్రదర్శనలు సందర్శించారు. ఎద సకాలంలో వేసేటప్పుడు అధిక దిగుబడిలు సాధ్యమవుతాయని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ ఆర్ దేవుడు బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితుల్లో వర్షాధారంగా లభిస్తున్న తక్కువ నీటితో లాభదాయక దిగుబడులను సాధించాలంటే వరి సాగును యంత్రంతో చేయవలసిన ఆవశ్యకత ఉందని రైతులకు సూచించారు. కూలీలు కొరత అధిగ మించి పెట్టుబడిని తగ్గించవచ్చు అని అన్నారు.ఎకరాకి ..4,000 నుండి 5000 వరకు ఆదా అవుతుందని విత్తనం మోతాదు ఎకరాకు 14 నుండి 16కిలోల వరకు ఆదా అవుతుందని తెలిపారు.ఈ పద్ధతిలో నారు పెంపకం లేనందున 10 నుండి 15 రోజులు ఆదా అవుతుందని, విత్తనము నేరుగా చల్లటం వలన పిలకల సంఖ్య పెరిగి ఎకరాకు పది నుంచి 15 దిగుబడి అధికంగా వస్తుందని, కూలీలు కొరత అధికమించవచ్చని ఆయన అన్నారు. ఎకరాకు కేవలం 16 కిలోలు శుద్ధి చేసిన విత్తనాన్ని నేరుగా చదును చేసి పొలంలో ట్రాక్టర్ తో నడిచే ఎరువులు మరియు విత్తనము ఒకేసారి వేసే ( ఫర్టి కం సీడ్రిల్) తో వేసుకోవచ్చు అన్నారు. విత్తనాన్ని ఎక్కువ లోతులో వేసినట్లయితే మొలక శాతం దెబ్బతినే అవకాశం ఉందని కనుక నేలపై పడేటట్లుగా ఉంటే సుమారు 2.5 నుండి సెం.మీ వరకు లోతులో విత్తనం పడేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల సమన్వయ కర్తలు ఏ.వెంకటరమణ.ఎం.చంద్రశేఖర్.బైరెడ్డి కామేష్. పాల్గొన్నారు.

## ఉరివేసుకుని మహారాష్ట్ర యువకుని మృతి

సాలూరు,జూన్ 18 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో నివాసం ఉంటున్న మహారాష్ట్రనికి సంబంధించిన యువకుడు ఉరిపోసుకుని మృతి చెంది న ఘటన చోటు చేసుకుంది. ఆ వివరాలు టౌన్ సీఐ అప్పలనాయుడు తెలియజేస్తూ మహారాష్ట్ర యువకు డు బంజార మహావీర్(17) కళ్ళలో ఏదో ప్రోబ్లం ఉండ డంతో కంటి వైద్యుడు దగ్గరికి వెళ్ళగా ఆ డాక్టర్ కంటి ఆపరేషన్ చేయాలని చెప్పడంతో భయాందోళనలకు గురి అయ్యాడని తెలిపారు.దీంతో మనస్థాపంచెం ది బుధవారం ఉదయం ఉరిపోసుకుని మృతిచెందాడ న్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## కుప్పం ఘటన మీ దుర్మార్గపు పాలన ఫలితమే - మాజీ సిఎం జగన్

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అరాచకశక్తులకు అండగా నిలుస్తున్నారని మాజీ సీఎం జగన్ ఆరోపించారు.రాష్ట్రంలో స్త్రీలపై దాడులు అరాచకాలు పెరిగాయన్నారు.వీటిని ముఖ్యమంత్రి, హోంమంత్రి, విద్యామంత్రి పక్కదోవ పట్టిస్తున్నారన్నారు.ఇది నేరస్తులకు అవకాశంగా మారి అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. చివరికి సీఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజక వర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి,హింసించిన ఘటన మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే' అని ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ సిఎం జగన్ మంగళవారం'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. నారాయణపురం గ్రామంలో తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతడి భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి హింసించాడు. మీ హయాంలో జరిగిన అనేక దారుణమైన ఘటనల్లో ఇదొకటి అని జగన్ మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచకాలను అణచివేసి, ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం

### చిన్నారులచే ఓనమాలు దిద్దించిన నాయకులు



చిన్నారుల చేత అక్షరాలు దిద్దిస్తున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయశాఖ గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన దేవాలయాల్లో ప్రభుత్వ బడులు ప్రారంభించినపుడు విద్యార్థులకు అక్షరాలను దిద్దించే కార్యక్రమాలను నిర్వహించుటకు ఆదేశించారు. ఈ నేపధ్యంలో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన ఆలయంలో క్షేత్రపాలకుడుగా భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా చిన్నారులకు ఓ,న,మా, లు దిద్దించటం ఆనవాయితిగా వస్తుంది. ఈ నేపేధ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజర య్యారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద కలశ స్థాపన గావించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్ ఎస్ఎంకె స్వామినాధన్ గురుకుల్ శాస్త్రోక్తంగా కలశానికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షించారు. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బడులకు సం బంధించిన వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులను సమీకరించే కార్యక్రమాలను ఎఇఓ బాలయ్య పర్యవేక్షణలో విద్యాశాఖాధికారులు హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంకు ముఖ్యఅతిధిగా హాజరైన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చిన్నారుల చేత ' ఓ, న, మ: శి వా య:'లను దిద్దించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తికిచెందిన వెంకటముని పెట్రోల్ బంకుకు చెందిన నిర్వాహకులు విద్యాసామగ్రిని అందించారు.

కాగా ఆలయం తరఫున అక్షింతలు, స్వామి అమ్మవార్ల తీర్ధ ప్రసాదాలు అందించారు. తరువాత హాజరైన చిన్నారులు,తల్లిదండ్రులకు స్వామి అమ్మవార్ల తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు హాజరయ్యారు. ఎంఎల్ఏతో పాటు బత్తిరెడ్డి,కన్నలి ప్రతాప్‌రెడ్డి, పేరం నాగరాజునాయుడు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం


### అలిపిరిలో అధునాతన సాంకేతిక స్కానర్లు

**- జిఎంఆర్ రాక్సా ప్రతినిధులతో టిటిడి ఇఒ, అదనపు ఇఒ**



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న యాత్రికుల సంఖ్య,వాహనాలు పెరిగిపోతున్న తరుణంలో అలిపిరి తనిఖీ కేంద్రంలో అధునాతన సాంకేతిక స్కానర్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక స్కానర్లు తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా యాత్రికుల వాహనాలు, లగేజీలను మరింత త్వరగా తనిఖీ చేసేందుకు రెండు లేన్లలో మరింతమంది అదనపు భద్రత సిబ్బందిని నియమించేందుకు అనుమతించారు. అలిపిరి తనిఖీకేంద్రం బలోపేతం, రానున్నరోజుల్లో యాత్రికుల సంఖ్యపెరిగినా లగేజీ తనిఖీలు, వాహనాల తనిఖీలు వేగంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, యంత్రాలు అవసరంపై బుధవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో సమీక్షించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, రాక్సా సిఇఒ అమిత్‌దార్, సివిఎస్ఓ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, ఇఇ వేణుగోపాల్, రవాణా జిఎం శేషారెడ్డి, విఎస్ఓ ఎస్టీవిరామ్‌కుమార్, సదాలక్ష్మి, సురేంద్రతో కలసి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. అలిపిరిలో తనిఖీ సమయంలో క్రాస్ ఓవర్‌లను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఉన్నలగేజీ స్కానర్‌ల స్థానంలో అధునాతన సాంకేతిక స్కానర్లు ఏర్పాటుచేయాలని, లగేజీ స్కానింగ్ వేగవంతంగా చేపట్టేందుకు అదనపు లగేజీ స్కానర్‌లు పెంచాలని, లగేజీ కన్వేయర్ బెల్ట్‌ను పెంచి భద్రత సిబ్బంది అప్రమత్తంగా తనిఖీచేయాలని సూచించారు. తనిఖీ సమయాన్ని తగ్గించేందుకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక పరిష్కార మార్గాలను సూచించాలని కోరారు.

### ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు బుధవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ అనిద్రుత్ 10లక్షలు రూపాయలు డిడిని అందించారు. దాత తరపున ఆయన ప్రతినిధి రాఘవేంద్ర తిరుమలలోని టిటిడి అదనపు ఇఒ కార్యాలయంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి 10,00,116రూపాయలు డిడిని విరాళంగా అందజేశారు.

### శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి:ప్రముఖులు



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఎంపి అప్పలనాయుడు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్, రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

### స్వామి ఆశీస్సులందుకున్నా: తెలంగాణ మంత్రి లక్ష్మణకుమార్



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలంగాణమంత్రి లక్ష్మణకుమార్ తెలిపారు. తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా తనకు మంత్రి పదవి రావడంతో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకుని ఆశీస్సులందుకోవడానికి వచ్చానన్నారు. బుధవారం ఉదయం స్వామివారి దర్శనం చేసుకున్నానని, ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా పాలనసాగించే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. తెలంగాణప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, మంత్రిగా తనవంతు ప్రజలకు సేవలందిస్తానన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వంపాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, పుష్కలంగా వర్షాలు కురుస్తుండటంతో రైతాంగం ఆనందంగా ఉన్నారన్నారు. మంత్రి హోదాలో తొలిసారిగా తిరుమలకు వచ్చిన లక్ష్మణకుమార్ అనుచరులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

### తిరుపతి విమానాశ్రయానికి తిరుమలేశుని పేరు శుభపరిణామం

**- మాజీ ఎంపి విజయసాయిరెడ్డి**



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్దిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పేరుతో తిరుపతి(రేణిగుంట)అంతర్జాతీయ విమానాశ్రయం ఉండాలని కోరుకోవడం మంచి నిర్ణయమని మాజీఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.ఇప్పటికే పేరుమార్పు జరిగి ఉండాలని, తాజాగా రాష్ట్రంలోని కూటమిప్రభుత్వం టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయం శుభపరిణామమన్నారు. కేంద్రానికి టిటిడి పాలకమండలి ప్రతిపాదనలు కూడా పంపడం పై ఆయన సామాజికమాధ్యం వేదికగా స్పందించారు. టిటిడి బోర్డు తీసుకున్న నిర్ణయానికి మద్దతు ప్రకటించారు. తిరుపతి విమానాశ్రయానికి "శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయం' 'గా మార్పుకు సిఫార్సులు చేయడం నిజంగా దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందన్నారు.

## ఏపి మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు

**- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేష్ భేటీ**

**సచివాలయం,జూన్ 18,ప్రభాతవార్త :** ఏపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మకసంస్కరణలనుఅమలుచేస్తున్నామని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు.న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు.,ఈ సందర్భంగా రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక విద్యాప్రమాణాలు మెరుగుదలకు చేపడుతున్న సంస్కరణలను కేంద్రమంత్రికి వివరించారు.ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ ఏకో సిస్టమ్ అభివృద్ధికి లెర్నింగ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాం,రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాల మెరుగుదలకు 9600మోడల్ ప్రైమరీ స్కూళ్ళను ఏర్పాటుచేసి,వన్‌క్లాస్-వన్ టీచర్ విధానాన్ని అమలు చేస్తున్నాం.అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175లీప్‌స్కూళ్ళను అభివృద్ధి చేస్తున్నాం.700యూపి స్కూళ్ళను హైస్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేశాం.అకడమిక్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తున్నాం,ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చిసీనియార్టి ప్రాతిపదికను ఉపాధ్యాయులకు పదోన్నతులు,బదిలీలను విజయవంతంగా పూర్తిచేశాం. రాష్ట్రంలో కొత్తగా 80పిఎంశ్రీ స్కూళ్ళు, పిఎం జన్ మన్ పథకం కింద 79హాస్టళ్ళు మంజూరు చేశారు.స్టెమ్ ల్యాబ్స్,కంప్యూటర్ ల్యాబ్స్‌కోసం రూ.186కోట్లు అందించి విద్యారంగ అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు.మనబడి-మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పిఎంశ్రీ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం.కేంద్ర ప్రభుత్వసహాకారంతో 125ఆటిజం స్కూళ్ళ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం.విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములుగా చేసేందుకు జూలై 5న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్‌ను నిర్వహిస్తున్నాం.విద్యారంగ అభివృద్ధికి సలహాల కోసం ప్రతివారం టీచర్స్ యూనియన్లు,ఉత్తమ ఉపాధ్యాయులతో సమావేశమవుతున్నాం,జూలై 5న జరిగే మెగా పిటిఎం కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర విద్యాశాఖమంత్రి ని లోకేష్ ఆహ్వానించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి సంక్షేమం కోసం పలు చర్యలు చేపడుతున్నాం,నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్,చైల్డ్ ట్రాకింగ్‌కోసం 85శాతం అపార్ ఐడి నమోదును ఇప్పటికే పూర్తిచేశామన్నారు.

## జూలై 15న గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 18,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలక మండలికి సంబంధించిన ఎన్నికలు జూలై 15న నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్స్‌టిట్యూట్ పాలకమండలిలకు జూలై 1 నుంచి ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఉన్న పాకాల రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 1న, రేణిగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 4న,నందలూరు రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు జూలై 7న,కడప రైల్వే ఇన్స్‌టిట్యూట్‌కు 11న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం తాజాగా జూలై 15న గుత్తి రైల్వే ఇన్స్‌టిట్యూట్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది.

## రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవాలు..

### పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు యోగాంధ్రలో పాల్గొన్నారు. యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పర్యాటక ప్రదేశాల్లో కలెక్టర్లు, అధికారులు కార్యక్రమాలు నిర్వహించారు. రేవుపోలవరం తీరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. గండికోట ముఖద్వారం వద్ద ఐదు వేల మందితో యోగాసనాలు ప్రదర్శించారు. ఇక చిన్నచిన్న గ్రామాల్లో సైతం యోగాంధ్రను నిర్వహిస్తున్నారు.

## డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం..

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. ఈ నెల 19నుంచి ఆయా పాఠశాలల్లో ఈ ధరఖాస్తులు స్వీకరిస్తారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25వ తేదీ (25 జూన్ 2025 )పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీల వివరాలు .6 వ తరగతి 3,095 7 వ తరగతి 1255 8 వ తరగతి 88 9 వ తరగతి 875 ఇలా ఉన్నాయి.

### జనగణనతో పాటు కులగణన షెడ్యూల్ గెజిట్ ప్రచురణపై కేసన హర్షం

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు సమగ్ర కులగణన జరిపేలా షెడ్యూల్ ప్రకటించి ఈనెల 16 న కేంద్ర ప్రభుత్వం ప్రచురించినందుకు ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్రాధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు.

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయునిపై టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయుల దాడి

**చిగిచెర్ల అరవింద్ రెడ్డికి తీవ్ర గాయాలు - బెంగళూరు ఆసుపత్రికి తరలింపు**

**అనంతపురం, జూన్ 18, ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మాజీ శాసనసభ్యుడు గోనుగుంట్ల సూర్యనారాయణ అలియాస్ వరదాపురం సూరి అనుచరుడు పై బుధవారం టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వర్గీయులు దాడి చేశారు వరదాపురం సూరి అనుచరుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి పై ఎన్ఎస్ గేటు వద్ద ఉన్న ఒక డాబా వద్ద దాడి చేసి చేయటం తో అరవింద్ రెడ్డిని మొదట అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించి తదుపరి వైద్య పరీక్షల కోసం బెంగళూరుకు ఈ దాడి పై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి వర్గీయుడు అరవింద్ రెడ్డి ఏం చెబుతున్నాడంటే ... తనపై దాడి చేసి చంపాలని పరిటాల శ్రీరామ్ వర్గీయులు ప్రయత్నం చేశారన్నారు. గత రెండు నెలలుగా పరిటాల శ్రీరామ్ ముఖ్య అనుచరుడు వెంకటేష్ యాదవ్ అలియాస్ వెంకీ యాదవ్ తనతో సన్నిహితం గా వుంటూ పెనుకొండ లో ఎదో పని వుంది అంటు నమ్మబలికి పెనుకొండ కి వెళ్దాం అని పిలిచాడు అన్నాడు.నా కారు లో పోదాం అన్నా వినకుండా వెంకి కార్లో నే నన్ను తీసుకెళ్లి చెన్నేకొత్తపల్లి దగ్గర హైవే లో ఒక డాబా వద్ద టీ త్రాగడానికి పథకం ప్రకారం ఆపారు అన్నారు. డాబా దగ్గర వున్న వి. శ్రీ గేట్, దామాజి పల్లి గ్రామాలకు చెందిన పరిటాల శ్రీరామ్ అనుచరులు కాశీమ్,దుబ్బ నాగరాజు, పులి తో పాటు సుమారు కొంతమంది వ్యక్తులు వచ్చి మా నాయకుడు పరిటాల శ్రీరామ్ ని ప్రెస్ మీట్లలో మాట్లాడే వాడివా అంటు మేము వీడియో తీస్తాం మా అన్నకు క్షమాపణ చెప్పు అంటు నాపై కొట్టారని వరదాపురం సూరి వర్గీయుడు చిగిచెర్ల అరవింద్ రెడ్డి చెప్పాడు. నేను ఎందుకు క్షమాపణ చెప్పాలి

అంటూ మాట్లాడు తుండగా టిడిపి నేత పరిటాల శ్రీరామ్ నిన్ను చంపమన్నాడు అంటూ రాడ్లతో నా రెండు కాళ్ళు, చేతులు మీద విపరీతంగా కొట్టి చంపుతుండగా అక్కడే వున్న కొంతమంది ప్రజలు గెట్టిగా అరుపులు వేయగా కొట్టడానికి వచ్చిన వారు పారిపోయారు అని అరవింద్ రెడ్డి వివరించారు. ఇదిలా ఉండగా సికేపల్లి డాబా వద్ద తీవ్ర గాయాలతో ఉన్న చిగిచెర్ల అరవింద్ రెడ్డిని మొదట సికేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ఆ తర్వాత అనంతపురంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు.

## మహిళపై దాడి అమానుషం

**: మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా లోని కుప్పం మండలంలో నారాయణపురంలో భర్త అప్పు తీర్చలేదని భార్యను చెట్టుకు కట్టేసి దాడి చేయడం బాధాకరమని మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో ఇలాంటి పాశవిక ఘటనలు చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మంగళవారం ఆమె భాధితురాలిని ఫోన్‌లో పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు.భాధితురాలికి అండగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

## పునరావృతం కాకుండా చూడాలి : షర్మిల

అప్పు తీర్చలేదని కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం అమానుషమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యసమాజం తలదించుకునే దుశ్చర్య అంటూ ఖండించారు. కన్న కొడుకు ముందే తల్లిని ఇలా అవమానించడం ఘోరమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## దుర్గమ్మకు 29న భాగ్యనగర్ నుండి బంగారు బోనం

**ఇంద్రకీలాద్రి, జూన్ 18, ప్రభాతవార్త** ఈనెల 29న దుర్గమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తామని హైదరాబాద్‌లోని శ్రీ భాగ్యనగర్ శ్రీ మహంకాళీ బోనాల జాతర ఉమ్మడి కమిటీ సభ్యులు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒకు బుధవారం వినతిపత్రం అందించారు. హైదరాబాద్ నుండి 500 మందితో ఊరేగింపుగా సప్తమాతృకలకు సప్తబంగారు బోనాలను సమర్పిస్తామని బోనాల కమిటీ అధ్యక్షులు జి రాఘవేందర్, ఎంపి గౌడ్ తదితర సభ్యులు పాల్గొని ఇఒ వికె శీనా నాయక్ జూలై 18న విజయవాడ దుర్గమ్మవారి ఆలయం నుండి హైదరాబాద్‌లోని ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు సారె సమర్పణకు రావాలని ఆహ్వానించారు. దుర్గమ్మవారి ఆలయంలో వున్న షాపులవద్ద తప్పనిసరిగా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఇఒ వికె శీనా నాయక్ ఆదేశాలిచ్చారు. బుధవారం ఆలయ ఏఇఓ రంగారావు ఈ మేరకు అన్ని షాపులను పరిశీలించి అక్కడ ధరలపట్టిక ఏర్పాటు చేయాలని తెలిపారు. ధరల పట్టిక ఏర్పాటు చేయకుంటే మొదటిసారి రు10వేల జరిమానా, రెండోసారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. భక్తులకు ఐవిఆర్ఎస్ ద్వారా నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్లు వస్తున్నాయని, భక్తుల సంతృప్తి ధ్యేయంగా ఈ చర్య చేపట్టామని ఇఒ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇఒకు ధరలపట్టికకు సంబంధించిన నివేదికను అందించారు. ఇవో మాట్లాడుతూ ధరలవసూళ్ళల్లో పరిస్థితి మారకుంటే తూనికలు, కొలతల శాఖ వారికి లేఖరాసి ఫిర్యాదు చేస్తామన్నారు. భక్తుల సంతృప్తి ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. దుర్గమ్మవారిని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, కొల్లేరు సమస్యపై సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ సభ్యులు రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బుధవారం దర్శించు కున్నారు. ఆయనతో పాటు కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్, జెఆర్ భట్, సునీల్ లిమాయే, అటవీ, పర్యావరణ శాఖల అధికారులు దర్శించుకున్నారు.



ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు బృందానికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

## తురువోలులో దారుణం అన్నను తుపాకీతో కాల్చిచంపిన తమ్ముడు

**పండుగ సందర్భంగా ఇద్దరి మధ్య ఘర్షణ**

**అనకాపల్లి, జూన్ 18 ప్రభాత వార్త :** చీడికాడ మండలంలో తురువోలు గ్రామంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. అన్నదమ్ముల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకోగా క్షణికావేశంలో కాల్పులు జరపగా ఒకరి ప్రాణం గాల్లో కలిసిపోయింది. గ్రామంలో ఒడ్డు పండుగ సందర్భంగా సోదరుల మధ్య తలెత్తిన చిన్నపాటి గొడవ, హత్యకు దారితీసింది. తమ్ముడు క్షణికావేశంలో సొంత అన్నను నాటు తుపాకీతో కాల్చిచంపిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గ్రామంలో ఒడ్డు పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితోపాటు అన్నదమ్ములైన జోగ రాము, జోగ దేముళ్ల కూడా మద్యం సేవించారు. ఈ క్రమంలో ఆవు పెయ్యి, తల్లి దగ్గర పాలు తాగుతుండగా తమ్ముడు దేముళ్ల దానిని అదిలించాడు. దానిని ఎందుకు అదిలించావని అన్న మందలించాడు. దీంతో ఇద్దరి మధ్య స్వల్ప ఘర్షణ జరిగి చినికి చినికి గాలివానలా మారింది. దేముళ్ల, తన వద్ద వున్న నాటు తుపాకీతో రాముపై కాల్పులు జరిపారు. దీంతో రాము తీవ్రంగా గాయపడి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చోడవరంలో ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కె.కోటపాడు సీఐ పైడంనాయుడు, ఇన్చార్జి ఎస్ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది మంగళవారం సాయంత్రం సంఘటనా స్థలానికి వెళ్లారు. పలువురిని విచారించిన అనంతరం చోడవరం వెళ్లి, రాము మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. నిందితుడు దేముళ్ల పరారీలో ఉన్నట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

## విశాఖలో జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకాళహస్తి నుంచి రవాణా సదుపాయాలు

**మానసిక ఒత్తిడిని అధిగమించుటకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలి: ఎమ్మెల్యే**

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** ఈ నెల 21న విశాఖపట్టణంలో నిర్వహించే జాతీయ యోగా దినోత్సవానికి శ్రీకాళహస్తి నుంచి ప్రత్యేకంగా రవాణా సౌకర్యాలు కల్పించామని ఉత్సాహవంతు వెళ్ళ వచ్చునని వారికి రవాణా తో పాటు భోజన, బస వసతి కల్పిస్తామని శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరుని పాదాల చెంత రాజగోపురం పచ్చిక బయళ్ళపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆలయ ఇఓ,మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు రాజకీయ నాయకులు హాజరు కాగా సుమారు 2వేల మందితో యోగా సాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు వివిధ ఆశనాలు,సాధన చేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మానసిక వత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరు యోగా ప్రతి రోజూ ఒక గంట పాటు సాధన చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు విజన్ పిలుపుకు నేడు తాను యోగా సాధన చేస్తుంటే అర్థవమైందన్నారు. ఆయన ఆలోచనలు ఎప్పుడూ విన్నూత్నంగా ఉంటాయన్నారు. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు గిన్నిస్ బుక్‌లో నిలిచిపోతారన్నారు. జిల్లాలో 9లక్షల మంది యువత,యువకులు,వృద్దులు ఉన్నారని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.



శ్రీకాళహస్తిలో అధికారులతో యోగా సాధన చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ తదితరులు

## జగన్ పర్యటనలో అడుగడుగునా ఆంక్షలు.. పల్నాడులో ఉత్కంఠ

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 18:** వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలకు అడ్డంకులు సృష్టించేందుకు కొత్త ప్లాన్‌తో ప్రభుత్వం ముందడుగు వేసింది. జగన్ బుధవారం పల్నాడు జిల్లా పర్యటనకు వెళ్తున్న తరుణంలో ఆయన పర్యటనపై పోలీసులు ఒకింత ఆంక్షలు విధించారు. జగన్ పర్యటనపై పోలీసుల సాయంతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేసిందనే వ్యాఖ్యాలు వినవస్తున్నాయి. మాజీ సిఎం జగన్ పల్నాడు జిల్లా రెంటచింతల పర్యటన సందర్భంగా పోలీసులు పలు ఆంక్షలు విధించారు. జగన్ పర్యటనకు కేవలం వంద మంది మాత్రమే రావాలంటూ పోలీసులు ఆంక్షలు విధించారు. కేవలం మూపడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తామని పల్నాడు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

19- 6pg 9 chel.qxd:19- 6pg 9 chel.qxd 1/1/02 6:31 AM Page 1



# ఒంటరి మహిళలకు ఉపాధి

**ఒక పక్క భర్త చనిపోయిన ... మరో పక్క కుటుంబ పోషణ ఇలాంటి పరిస్థితుల్లో ఎవరిపై ఆధారపడాలో తెలియక ఎంతోమంది మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. వాళ్లను చూసి చలించిపోయారు ఉమాకార్తీక్ వాళ్లకు తనవంతు సహాయం చేస్తున్నారు. ఎలాగంటే.**



తన పుట్టిపెరిగింది హైదరాబాద్ తండ్రి ప్రైవేటు ఉద్యోగి, నలుగురు సంతానం. దాంతో ఆమె ఇంటర్ నుంచే చదువుకుంటూ ఉద్యోగం చేసేవారు. డబ్బుల్లేక ఫీజు కట్టలేని పరిస్థితుల్లో తెలిసిన వాళ్ల సాయం కోరేవారట. అలా డిగ్రీ పూర్తిచేసి బ్యాంక్‌లో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం తెచ్చుకున్నారు తన సంపాదనలో కొంత మొత్తం అవసరమైన వాళ్లకి ఇచ్చేవారట. పెళ్లి, పిల్లలు పుట్టడంలో ఉద్యోగం మానేశారు కుటుంబ బాధ్యతల్లో పడిపోయిన ఆమెనీ కొవిడ్ మళ్లీ సామాజిక సేవవైపు నడిపించింది. 'మా బంధువుల్లో ఒక అమ్మాయికి పెళ్లై రెండేళ్లే కొవిడ్‌లో భర్త చనిపోయారు. ఆమె ఇద్దరు పిల్లలు చదువు లేదు అత్తింటి వాళ్లు ఆదుకోలేదు. తల్లిదండ్రులు



చనిపోవడంతో పుట్టింటికి వెళ్లలేకపోయింది. ఫోన్ చేసి ఎలా ఉన్నావని అడిగితే తన బాధ చెప్పుకొని ఏడ్చింది తెలిసిన వాళ్ళు ఇంకొకరిదీ ఇదే పరిస్థితి తల్లీ, తండ్రీ ఇద్దరూ కొవిడ్ వల్ల చనిపోయారు. పిల్లలు అనాథల య్యారు. ఎవ్వరూ పట్టించుకోలేదు. అనాథశ్రమంలో చేర్చారు. ఇలాంటి ఘటనలు చాలానే చూశా నంటారు ఉమ. అప్పుడే భర్త చనిపోయి, కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న మహిళల్ని ఆదుకోవాలను కున్నారు. పీజు కట్టలేక చదువు ఆపేసిన పిల్లలని ఎంపిక చేసుకున్నారు. తను పొదుపు చేసిన వాళ్ల చదువులకు ఖర్చుబెట్టడం మొదలుపెట్టారు. అయితే మొదట సాయం చేస్తే చాలనుకున్నారట. ఆ ఇద్దరు ముగ్గురై నలుగురై ఇప్పటి వరకు 100 మందికి ఫీజులు కట్టారు. ఆ ఒంటరి మహిళలకు ఉపాధి కూడా చూపిస్తున్నారు. ఆమె చేస్తున్న పని నచ్చి సాయం చేయడం మొదలుపెట్టారు ఒక టీమ్‌గా ఏర్పాటై 'ఆర్‌జె ఇన్‌స్పిరేషన్ హ్యాండ్' ఎన్జీవోనూ ఏర్పాటు చేశారు. బంధువులు, మిత్రుల నుంచి డొనేషన్లు సేకరించి అవసరమైననవాళ్లకి అందిస్తున్నారు. 'సాయం చేయడం ఎంత ముఖ్యమో .. అది నిజం చేయడం ఎంత ముఖ్యమో.. అది నిజంగా అవసరమున్న వాళ్లకి అందిస్తున్నారు. వాళ్ళకే చేరుతోందా అన్నది చూడటమూ అంతే ముఖ్యం అంటారామె. అందుకే తనని ఆశ్రయించిన వారింటికి వెళ్లి, పరిస్థితులు తెలుసుకుని సహకరిస్తున్నారు. వారంలో రెండు రోజులు దానికి కేటాయిస్తున్నారట. అలు ఇల్లాలిగా, ఇటు సమాజ సేవకురాలిగా ఒంటరి మహిళల్ని ఆదుకుంటోన్న ఉమ ప్రయత్నం అభినందించదగినదే కదూ.

# ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన

**ఎత్తైన పర్వతాలు, సూదుల్లా గుచ్చే చలిగాలులు... అత్యంత క్లిష్టమైన వాతావరణం. కానీ అవేమీ లెక్కచేయలేదు. ఉక్కు సంకల్పంతో బృందంతో కలిసి 17 ఏళ్ల అహోరాత్రులు శ్రమించారు. చేపట్టిన ప్రాజెక్టును పూర్తిచేశారు... దానికి కన్సల్టెంట్‌గా వ్యవహరించిన గాలి మాధవీలత. కష్టతరమైన ఆ ప్రాజెక్టే చినాబ్... కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన. భారతీయ ఇంజినీరింగ్‌లోనే గొప్ప మైలురాయి. ఆ అద్భుత నిర్మాణం గురించి తెలుసుకుందాం..**

జమ్మూశ్రీనగర్ రైల్వే లైన్‌ను అనుసంధానించాలనేది 130 ఏళ్ల నాటి కల. ఎట్టకేలకు సాకారమైంది. భారతీయ రైల్వే 2004లో ఉధంపూర్ బారాముల్లాల్ని కలిపే రైలు మార్గంలో చినాబ్ పైన వంతెన నిర్మించాలనుకుంది. అలాంటి ప్రతిష్టాత్మక నిర్మాణంలో నేనూ భాగమవడం గర్వంగా ఉంది. ఈ వంతెన చినాబ్ నదికి 359 మీటర్లఎత్తులో ఉంది. అంటే, ఐఫల్ టవర్ కన్నా 35 మీటర్ల ఎత్తు ఎక్కువ అయితే ఈ వంతెన నిర్మాణం అంత తేలికగా సాధ్యం కాలేదు. 2005లో ఆ స్థలాన్ని సర్వే చేయడానికి కొంతదూరం పడవలోనూ పర్వతాల దగ్గరకు కాలినడకనా వెళ్లాల్సి వచ్చింది. అక్కడికి చేరుకోవడమే దుస్సాహసం అనిపించింది. పాకిస్థాన్‌కి సమీపంలోని అత్యంత సున్నితమైన ప్రదేశం. అప్పుడే అర్థమైంది. ఇది అనుకున్నంత సులభం కాదని, వీటికితోడు విదేశాల్లో ఈ ప్రాజెక్టు గురించి వివరించేందుకు వెళ్లినప్పుడు అసాధ్యం అనేవారంతా. కానీ సాధ్యం చేసి చూపించాం. అదీ పూర్తిగా ఇండియన్ టెక్నాలజీతోనే.

**అడుగడుగునా సవాళ్లు...** ఎత్తైన రెండు కొండలు. కింద నది. వాటి మధ్యలో వంతెన నిర్మించాలి. కొండల్ని చెక్కేటప్పుడు రాళ్ల రహస్యాలెన్నో బయటపడేవి. రాళ్ల మధ్య పెద్ద పెద్ద కుహరాలు కనిపించేవి. వాటిని సవరించకపోతే కొండ చరియలు విరిగిపోతాయి. సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసి ఖాళీల్ని పూరించాం రాళ్లు పడిపోకుండా ఊతంకోసం స్టీల్ యాంకర్లను అమర్చాం. ఆ రాళ్లతీరు అర్థంగాక స్టీల్ మాంకర్ల పొడవూ అమరికా.. ఝుళ్లీ మళ్లీ లెక్కంచాల్సి వచ్చేంది. ఎప్పటికప్పుడు ప్లాన్ మార్చుకోవాల్సి వచ్చేది. దాంతో 'డిజైన్ యాజ్ యూ గో' పద్ధతినే అనుసరించాం. పైగా భూకంపాలు ఎక్కువగా వచ్చే ప్రాంతం. దాంతో పునాదుల్ని లోతుగా వేయాల్సి వచ్చింది. వంతెన పై భాగంలో గంటకు 260 కి.మీ. వేగంతో వీచే గాలులు.. వాటినీ దృష్టిలో పెట్టుకుని 120 ఏళ్ల వరకూ ఎలాంటి సమస్యా రాకుండా నిర్మించాం.

**కుటుంబంతో కశ్మీర్‌కి...** మాది ప్రకాశంజిల్లా ఏరుగుండ్లపాడు. ఇంటర్ వరకూ ప్రభుత్వ స్కూలు, కాలేజీల్లోనే చదివా.. ఇంజినీరింగ్ జేఎన్టీయూ కాకినాడలో చేశాను. వరంగల్ నిట్‌లో ఎంటెక్ చేశా. మద్రాస్ ఐఐటీలో పీహెచ్‌పీ చేసి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ)లో రాక్ మెకానిక్స్‌లో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ చేశాను.



గువాహటి ఇంటిలో ఏడాదిపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశా. ఆ తరవాత బెంగళూరు ఐఐఎస్‌లో చేరా. ప్రస్తుతం హెచ్‌పీజీ ప్రొఫెసర్‌గా ఉన్నా అక్కడే సెంటర్ కొండ సస్టెయినబుల్ టెక్నాల్యూషన్ చైర్‌పర్సన్‌గా అనేక ప్రాజెక్టులకు నాయకత్వం వహించారు. బయట ఈ



వంతెన నిర్మాణ బాధ్యతను నార్త్ రైల్వే ఆఫ్కాన్స్ సంస్థకు ఇచ్చింది. ఆ సంస్థకు జియో కలిపి టెక్నికల్ కన్సల్టెంట్‌గా ఉండటంతో ప్రాజెక్టులో పనిచేసే అవకాశం వచ్చింది. రాక్ మెకానిక్స్‌లో ఉన్న బారిగా అనుభవం వల్లే రివాబ్ ప్రాజెక్ట్ బాధ్యతల్ని విజయవంతంగా నిర్వర్తించా. 2022లో నిర్మాణం పూరి పూర్తయింది. దాదాపు 17 సంవత్సరాల తరువాత ట్రయల్ రన్లు జరిగాయి. ప్రతిష్టాత్మక ఈ ప్రాజెక్టు కోసం ఎన్నో త్యాగాలు చేశా. ఎప్పుడంటే అప్పుడు వెళ్లాల్సి వచ్చేది. నాకు మొదటిసారి 2006లో బాబు పుట్టాడు. అలాగే వెళ్లేదాన్ని ఈ ప్రయాణంలో మావారు హరిప్రసాద్ రెడ్డి, పిల్లలు శౌర్య అభిజ్ఞ ఎంతో సహకరించారు. మొదట్లో అక్కడకు వెళ్లడానికి రోడ్డు మార్గం కూడా లేదు. జమ్మూ వరకూ వెళ్లి అక్కడి నుంచి కాత్రాకి మరో వాహనంలో చినబ్ దగ్గరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రాజెక్టు ప్రారంభమయ్యాకే రోడ్డు వేశారు. కొండగాలి ఈడ్చి కొట్టేది కొన్ని రోజుల వరసగా నాలుగైదు రోజులు నిద్ర ఉండేది కాదు అయితేనేం వ్యూహాత్మక ప్రణాళికలతో ప్రారంభం నుంచి తుది వరకూ ప్రాజెక్టులో కోలగా ఉండటం ఆనందాన్ని మిగిల్చింది. నిర్మాణ సమయంలో ఎన్నోసార్లు ఆ బ్రిడ్జి మీదకు వెళ్లా. అంతెత్తులో చల్లగాలినీ ఆస్వాదిచం. ఇప్పుడూ వంతెన మీదుగా అందిరిలానే నేనూ కుటుంబంతో కలిసిరైల్లో కశ్మీర్‌ను దర్శించాలనుకుంటున్నా.


# జిగేల్ జిలేబీ నెక్లెస్






పెళ్ళో, పేరంటమో మెడ నిండుగా నగలు వేసుకుంటే ఆ అందమే వేరు. అలాగని ఒకటికి మించి మరొకటి పెట్టుకోవడాన్ని ఇష్టపడటం లేదు. మీరూ అంతేనా! అయితే, మిమ్మల్ని ఈ జిలేబీ నెక్లెస్ కచ్చితంగా మెప్పిస్తుంది. జిలేబీ ఏంటి, నెక్లెస్ ఏంటి అనుకుంటున్నారా? మనందరం వేడివేడిగా తినడానికి ఇష్టపడే తియ్యని జిలేబీ మాదిరిగానే ఈ నెక్లెస్ పట్టీనీ డిజైన్ చేస్తున్నారు. దాన్ని పోలి ఉంటుందనే ఈ పేరొచ్చింది. అటు సంప్రదాయాన్నీ ఇటు సౌందర్యాన్నీ ప్రతిబింబించేలా ఈ నెక్లెస్‌లను తీర్చిదిద్దుతున్నారు. ఈ్ఞపసిడి నగకు కుందన్లు, నవరత్నాలు, రాళ్లు... నిలిచిపోవడంతో.... ఒక్కటి పెట్టుకున్నా ధగధగలాడిపోవచ్చు. ఈ నెక్లెస్‌కి గుత్తపూసలు, మామిడిపిందెలు, బొట్లు... వంటి అలంకరణలు చేర్చి కొత్తదనం సృష్టిస్తున్నారు. వీటిని ఓసారి మీరూ చూసేయండి.










# పుస్తక పఠనం ఎంతో ప్రయోజనకరం

కొంతమంది పిల్లలు గట్టిగా బయటకు చదివితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడుతుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. నిపుణులు. అవేంటంటే..

- పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది.
- .విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్చారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు.
- చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టి చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటూన్నారు.



## చెలి చిట్కా

వామును నీళ్ళలో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి.

# వ్యథ బలవంతపు పెళ్ళి మంచిది కాదు

**ప్రశ్న :** మా అమ్మాయి ఆలోచనలు దారితప్పుతున్నాయి. చదువు, సంధ్య మానేసి ప్రేమ, దోమ అంటోంది. చాల కష్టపడి చదివి మెడిసిన్‌లో సీటు సంపాదించింది. మొదటి సంవత్సరంలోనే ఒక అబ్బాయి మోజులో పడింది. మార్కులు తగ్గడంతో అనుమానం వచ్చి ఆరాతీస్తే ఆమె ప్రేమ వ్యవహారం బయటపడింది. దీనితో ఇంటికి తీసుకుని వచ్చి మందలించాము. ఇక నుంచి బుద్ధిగా చదువు కుంటానని చెప్పడంతో నమ్మి తిరిగి హాస్టల్లో పెట్టాము. అయినా ఆమె బుద్ధి మారలేదు. అబ్బాయితో కలిసి సినిమాలు షికార్లకు వెళ్లుతోంది. ఆమె స్నేహితుల ద్వారా విషయం తెలిసింది. దీంతో కొంత కఠినమైన నిర్ణయం తీసుకున్నాము. కాలేజి మాన్పించి పెళ్ళి చేస్తే మంచిదని భావించాము. మా బంధువులలో సన్నిహితులకు చెప్పాము. వారు కూడ మా నిర్ణయాన్ని సమర్థించారు. మా మామకూడ అదే మంచిదన్నారు. పెళ్ళి చేస్తే పిచ్చికుదురుతుందని సామెత కూడ చెప్పారు. దీనితో మా బంధువుల అబ్బాయితో మాట్లాడి పెళ్లికి ఒప్పించాము. మా అమ్మాయి కూడ బలవంతం మీద సమ్మతించింది. వచ్చే నెలలో ముహూర్తం కుదిరింది. మేము పెళ్ళి ఏర్పాటున చేసుకుంటుండగా ఆమె తన ప్రియుడితో కలిసి వెళ్ళి పోయింది. గుడిలో పెళ్ళి చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. అయితే మా అమ్మాయి 18 ఏళ్ళు, అబ్బాయికి 17 ఏళ్ళు కావడంతో యే గుడిలోను సమ్మతించలేదు. మేము పోలీసు లకు ఫిర్యాదు చేయడం వల్ల వారు వెదికి తమిళనాడులోని తిరుత్తణిలో పట్టుకున్నారు. అబ్బాయి తల్లితండ్రులను మమమల్ని పిలిపించి కౌన్సెలింగ్ చేసి పంపేశారు. అమ్మాయి ఇంటికి వచ్చినప్పటి నుంచి ముభావంగా ఉంటోంది. సరిగా అన్నం తినడంలేదు. ఒంటరిగా తనగదిలోనే ఉంటోంది. ఈ విషయం పెళ్ళి చేయాలనుకుంటున్న అబ్బాయి, అతని తల్లితండ్రులకు తెలిసింది. అయితే వారికి సర్ది చెప్పాము. వారు కూడ క్షమించి పెళ్ళికి సమ్మతించారు. ఈ దశలో ఆమె మనసు మార్చి పెళ్లికి ఒప్పించే మార్గం చెప్పండి. - ఒక సోదరి, కడప





ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**జవాబు :** అమ్మా అమ్మాయి ప్రేమ పేరుతో వ్యామోహంలో పడింది అనడంలో సందేహం లేదు. అంత మాత్రాన ఇష్టంలేని వ్యక్తితో బలవంతంగా పెళ్ళి చేయడం ఎంత మాత్రం మంచిది కాదు. ఇటీవల ఇష్టంలేని పెళ్ళి చేసుకుని, ప్రియుడితో కలసి భర్తను చంపిన భార్యల సంఘటనలు కొనినన వెలుగు చేశాయి. ఒకామె విహార యాత్రకు తీసుకెళ్ళి కిరాయి గుండాలతో చంపిం చింది. ఒకామె భర్తకు విషయం పెట్టి హతమార్చింది. ఇలాంటి సంఘట నలు చూసిన తరువాత కూడ ఆమెకు బతవంతంగా పెళ్లి చేయడం తగదు. ముందు ఆమెకు అనుభవం ఉన్న సైకాల జిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించండి. డిప్రెషన్ ఎక్కువగా ఉంటే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించండి. ఆమె కోలుకున్న తరువాత తిరిగి కాలేజీకి పంపండి. తన లక్ష్యాన్ని గుర్తుచేసి, సాధస్తే వచ్చే ఫలితాలు వివరించండి. డాక్టరు అయిన తరువాత పెళ్లి చేసు కోమని చెప్పండి. ఆమె ఇప్పుడు వ్యామోహానికి గురై తప్పుడు నిర్ణయం తీసుకున్నది. కొంత వివేకం కలిగిస్తే చదువుపై దృష్టి పెడుతుంది. మెడిసిన్ పూర్తయే నాటికి పిజి చేయలన్న లక్ష్యం ఏర్పాటు చేసుకుం టుంది. కెరీర్ మీద దృష్టి పెట్టడంతో ప్రేమ, పెళ్ళి వ్యవహారాలు పక్కన పెడుతుంది. హోదా పెరిగిన తరు వాత తగిన వ్యక్తిని భర్తగా స్వీకరించా లని లక్ష్యంగా పెట్టుకుంటుంది. తన జీవితాన్ని సాఫీగా గడిపేందుకు ప్రయత్నిస్తుంది. సహజంగా ఆ టీనేజిలో అమ్మాయిలు, అబ్బాయిల్లో హార్మోన్ల ప్రభావం ఉంటుంది. ఎక్కువ అయిన వారు వ్యామోహానికి గురవుతుం టారు. అంత మాత్రాన తప్పు పట్టాల్సిన పనిలేదు. అలాంటి వారికి సరైన మార్గనిర్దేశం చేయడం పెద్దల బాధ్యత అన్న విషయం గుర్తించండి.

# ఉప్పు ఏది వాడుతున్నారు?

ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో అయొడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?



**రాతి ఉప్పు:** హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.

**కోషెర్ సాల్ట్ :** ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లూ, గ్రిల్ వంటకాలకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

**సెల్టిక్ సాల్ట్ :** లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం తక్కువే. రుచినీ పెంచుతుంది.


**నల్లఉప్పు:** దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాల తయారీలో ఎక్కువగా వాడతారు.

**సీ సాల్ట్ :** ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు.

# చోఖామేళా

ఆధ్యాత్మికం

**సాయిబాబా షిరిడీకి వచ్చినప్పుడు** ఖండేరావు గుడిలోనికి పోబోతుంటే, ఆ ఆలయ పూజారి మహల్సాపతి వారించాడు. సాయిబాబా అప్పుడు కోపం తెచ్చుకోకుండా.. నీ అభిమతాన్ని అనుసరించి నేను దూరం నుండే దర్శనం చేసుకుంటాలే! దానికి అభ్యంతరం లేదనుకుటాను. మీ పురాణాలలో ఒక కథ ఉన్నది. పంచముడైన చోఖామేళా పాండురంగనికి ప్రియమైనవాడు. పాండురంగని వద్ద పూజ చేసే పురోహితులకంటే వంద రెట్లు శ్రేష్ఠుడు. శ్రీహరి ద్వారాన్ని చేరుటకు శ్రద్ధతో ప్రయత్నంచేసేవారు తప్ప మిగిలిన అందరూ పంచములే! ఎవరి ఆంతర్యం పరిశుద్ధంగా ఉంటుందో, వాడు సర్వత్ర పరిశుద్ధుడే! అన్నాడు. మహారాష్ట్రలో చోఖామేళాను గూర్చి తెలియని వారుండరు. అతనిని పాండురంగని ఆలయంలోపలకు రానీయలేదు. కానీ అంతటా పాండురంగని చూచి మైమరచిపోయే భక్తుడు. ఒకనాడు ఒక గోడను కడుతూండగా, అది కూలటం వలన చోఖామేళా, మరి కొందరు మరణించారు. శవాలను తీయటానికి చాలా సమయం పట్టింది. సామూహిక దహనం చేశారు. నామదేవునితో పాండురంగడు 'నా భక్తుడు చోఖామేళా అతని సమాధి నా మందిరమునకు ఎదురుగా ఉండాలనే ఒకే ఒక్క కోరికతో జీవించాడు. ఆ కోర్కె తీర్చుట నా లక్ష్యం' అన్నాడు. చోఖామేళా ఎముకలను గుర్తించటం సాధ్యం కాదుకదా? అన్నాడు నామదేవు. పాండురంగడు చోఖామేళుని ఎముకలు సహితం నా నామాన్ని ఉచ్ఛరిస్తాయి అన్నాడు. నాదేవుడు ఆ ఎముకల గుట్ట దగ్గరకు వెళ్లి, ఒకొక్క ఎముకను చెవి దగ్గర పెట్టుకొని, ఏవి



అయితే పాండురంగని నాకు స్మరణ చేసినవో, వాటిని ఏరి తీసుకువచ్చి, పాండురంగని ఆలయమునకు ఎదురుగా చోఖామేళా సమాధిని నిర్మించాడు. చోఖామేళుని ఎముకలు రంగని నామాన్ని ఉచ్ఛరిస్తాయి. చోఖామేళుడు వైశాఖ బహుళ పంచమినాడు (మే నెల) దేహాన్ని త్యజించాడు. సాయిదేహాన్ని త్యజించాడు. మహా సమాధిని నిర్మించాడు. బొంబాయి నివాసియగు శ్రీమతి రుస్తుంజీ బాబా మహా సమాధిపై శిరమునుంచి బాబా నీవు జీవించి ఉన్నప్పుడు నా కష్టాలను కడతేర్చి నన్ను రక్షించినావు, ఇప్పుడు నాకు దిక్కెవ్వరు? అని రోదించగా ఆమెకు సమాధి నుండి రుస్తుంబేటా కబ్ ఆయా? అన్న మాటలు మూడుసార్లు వినిపించినవి. సాయి బాబా అంటారు నా ఎముకలు సహితము భక్తులతో మాట్లాడును.

- యం.పి.సాయినాథ్

# ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్



తెలుగు నట దిగ్గజం ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను దేశ విదేశాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ దిగ్విజయంగా సాగాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్, టీడీపీ పొలిటికల్ సెక్రటరీ టీజీ జనార్ధన్, టీఎఫ్ పీసీ సెక్రటరీ, ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరిరామకృష్ణ మాట్లాడుతూ, తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. సినీ రంగంతో పాటు రాజకీయాల్లోనూ తన ప్రత్యేకత చూపించారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు ఉన్నాయని నిరూపించారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని దేశ దేశాల్లో ఘనంగా నిర్వహించుకున్నాం. ఆ సక్సెస్‌ను పురస్కరించుకుని ఎన్టీఆర్ యూనివర్స్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించుకుంటున్నాం. ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న మా టీడీ జనార్ధన్‌కి ఇతరులకు నా అభినందనలు తెలియజేస్తున్నా. మేము విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి తెలుగు వారు ఎన్టీఆర్ పట్ల చూపించిన అభిమానం మాటల్లో చెప్పలేనంత సంతోషాన్ని కలిగించింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఉన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, ఆయన స్ఫూర్తిని ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింతగా తెలుగు ప్రజలకు చేరువచేయాలి అన్నారు.

ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించాం. మొదటి కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఏఎన్నార్, కృష్ణ, చిరంజీవి, దగ్గుబాటి వారి కుటుంబాల నుంచి అతిథులుగా పాల్గొన్నారు. ఆ తర్వాత అమెరికాలో కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం గురించి తెలిసి దేశ విదేశాల్లోని అన్న అభిమానులు మా దేశంలో నిర్వహిస్తాం అంటూ ముందుకొచ్చారు. అలా దుబాయ్, సింగపూర్, బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి 8 దేశాల్లోని 13 నగరాల్లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం జరిపారు. ఇటీవల ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో జరిగిన కార్యక్రమాల్లో రామకృష్ణ గారు, చంద్రమోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, నారా రోహిత్, బోడె ప్రసాద్ పాల్గొన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఎన్టీఆర్ వంటి గొప్ప నటుడు లేరు. ఆయన గొప్పదనం ఈతరం వారికి తెలిసేలా మొదట్లో ఒక వెబ్ సైట్ లాంచ్ చేశాం. టీఎఫ్ పీసీ సెక్రటరీ, ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం దేశదేశాల్లో ఘనంగా జరగడం సంతోషకరం. నటుడిగా, ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ గురించి ఎన్నేళ్లయినా చెప్పుకోవచ్చు. సినీ రంగంలో హీరోగా వెలుగుతున్నప్పుడు బాలీవుడ్, హాలీవుడ్ నుంచి ఆఫర్స్ వచ్చినా మన తెలుగు సినీ రంగం, తెలుగు ప్రేక్షకులకే నా నటన అంకితమని చెప్పి ఆ అవకాశాలు తిరస్కరించిన ఏకైక నటుడు ఎన్టీఆర్. ఇప్పుడు ఏపీలో చంద్రబాబు ఎన్టీఆర్ జయంతి రోజైన మే 28ని సెలవు దినంగా ప్రకటించారు.

# 'మెగా157' ముస్సోరి షూటింగ్‌లో నయనతార

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మెగా157 చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి సరసన కథానాయికగా నటిస్తున్న నయనతార ముస్సోరీలో షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. కథా పరంగా, తన పాత్రపై ఎంతో ఆనందంగా వున్న నయనతార, సినిమా ప్రమోషన్‌ల్లో చురుకుగా పాల్గొనాలని నిశ్చయించుకున్నారు. ఇటీవలే ఆమె ఒక ప్రత్యేక ప్రమోషనల్ వీడియో చేశారు. దీనికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రాబోయే ప్రచార కార్యక్రమాల్లో నయనతార అదరగొట్టబోతున్నారు. కమర్షియల్ ఫార్మాట్లలో హిలేరియస్ ఎంటర్ టైనర్స్ చిత్రాలను రూపొందించడంలో మాస్టర్ అయిన అనిల్ రావిపూడి ప్రమోషనల్ కంటెంట్‌ను రూపొందించడంలో స్పెషలిస్ట్. ఇప్పటివరకు ప్రతి ప్రమోషనల్ వీడియో మంచి ముద్ర వేసింది. ఇటివలే రిలీజ్ చేసిన వీడియోలో చిరంజీవి వింటేజ్ అవతార్‌లో కనిపించారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. మెగా157 మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం అనిల్ రావిపూడి, నిర్మాతలు: సాహు గారపాటి సుస్మిత కొణిదెల, బ్యానర్లు: షైన్ స్క్రీన్స్: గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ: శ్రీమతి అర్చన సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్: ఎ.ఎస్.ప్రకాష్ ఎడిటర్: తమ్మిరాజు, రచయితలు: ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ కృష్ణ, లైన్ ప్రొడ్యూసర్ నవీన్ గారపాటి అడిషినల్ డైలాగ్స్: అజ్జు మహంకాళి, తిరుమల నాగ్ చీఫ్ కో డైరెక్టర్: సత్యం బెల్లంకొండ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.



# నేడే 'కాంబో క్రేజీ' టైటిల్ గ్లింప్స్ విడుదల

నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హావీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో ఓ క్రేజీ మూవీ రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ ను ఈ నెల 19న రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీకి నిఖిల కోనేరు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఓ డిఫరెంట్



ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా హావీష్, నక్కిన త్రినాథరావు మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతాన్ని అందిస్తుండగా, నిజార్ షఫీ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. నటీనటులు హావీష్, తదితరులు. టెక్నికల్ టీమ్: నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి, ఫైట్స్: రామకృష్ణ, ఎడిటర్: ప్రవీణ్ పూడి, డీవోపీ: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె మేయర్, స్టోరీ, డైలాగ్స్: విక్రాంత్ శ్రీనివాస్,మార్కెటింగ్: క్రేజీ షాట్.

# పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా 'సంయుక్త'

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. హై ఆక్టేన్ కథలకు పాపులరైన పూరి, తన సిగ్నేచర్ మాస్, కమర్షియల్ స్టైల్‌ని విజయ్ సేతుపతి మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో బ్లెండ్ చేసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతున్నారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మిస్తారు. అన్ని ప్రీప్రొడక్షన్ ఫార్మాలిటీలు పూర్తయ్యాయి. ఈ సినిమాలోని కీలక నటీనటులను నిర్మాతలు ఒకరి తర్వాత ఒకరిని అనౌన్స్ చేస్తున్నారు. టబు, దునియా విజయ్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు, టాలీవుడ్ లక్కీ చార్మ్‌గా సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇది రెగ్యులర్ హీరోయిన్ పాత్ర కాదు. సంయుక్త పాత్ర కథనంలో కీలకంగా ఉంటుంది. ఎమోషనల్ డెప్త్, పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ వుండే పాత్రలో కనిపించబోతున్నారు. కథ, ఆమె పాత్రతో సంయుక్త చాలా థ్రిల్ అయ్యింది. షూటింగ్ స్టార్ట్ చేయడానికి ఆసక్తిగా వుంది. ఫస్ట్ షెడ్యూల్ కోసం లొకేషన్లను ఖరారు చేయడానికి టీం ఇటీవల హైదరాబాద్, చెన్నైలలో రెక్కీని పూర్తి చేసింది. జూన్ చివరి వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదలకానుంది. తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, విజయ్ కుమార్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్ నిర్మాతలు: పూరి జగన్నాథ్, చార్మీ కౌర్.





# 'తమ్ముడు' నుంచి 'భూ అంటూ భూతం' సాంగ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న తమ్ముడు సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ భూ అంటూ భూతం.. రిలీజ్ చేశారు. మేనకోడలు బేబి దిత్యకు మేన మామ నితిన్ ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు. భూ అంటూ భూతం.. పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి, అక్షిత పోల ఆకట్టుకునేలా పాడారు. సింహాచలం మన్నేలా లిరిక్స్ రాశారు. భూ అంటూ భూతం.. పాట ఎలా ఉందో చూస్తే భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూమంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి..పుట్టగానే నేరుగా నువు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకేనేర్చావే, భయపడి అడుగు ఆపకే..అంటూ సాగుతుంది పాట. నటీనటులు నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్ దిత్య, తదితరులు.

టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కేవీ గుహన్ ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్.



# '8 వసంతాలు' ప్రి రిలీజ్ ఈవెంట్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమోతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు.అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మైత్రి మూవీ మేకర్స్ నవీన్ గారు, రవి చాలా అద్భుతమైన వ్యక్తులు. చిన్న సినిమా పెద్ద సినిమాని కాదు... మంచి సినిమానా కాదా అనేది చూస్తారు. ఒక మంచి సినిమా వస్తే చేస్తారనే దానికి నేనే నిదర్శనం. మనిషిని మనిషిగా చూడటం చాలా కష్టం. మైత్రి మూవీ మేకర్స్ మనిషిని మనిషిలాగా చూస్తారు. అందుకే ఇండియాలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్‌గా వున్నారు. ఈ సినిమాతో ఒక మంచి నిర్మించారనే పేరు వారికి వస్తుందని ఖచ్చితంగా చెప్పగలను. చాలా మంది కొత్తవారికి ఉనికిని ఇచ్చారు. ఇది డబ్బు కంటే చాలా గొప్ప విషయం. ఈ సందర్భంగా మా టీం తరపున వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మంచి కథ ఉంటే మైత్రిలోకి ఎలాగోలా రావచ్చు. సినిమాకి పని చేసిన నటీనటులకు టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరు నా ధన్యవాదాలు. అనంతిక ఈ సినిమా చేయడానికి డబ్బు కూడా అక్కర్లేదని చెప్పింది. టాలెంట్ కంటే ఇలాంటి పాషన్ ఉండడం చాలా గొప్ప విషయం. ఒక 17 ఏళ్ల అమ్మాయికి డబ్బు సంపాదించుకోవడం తెలుసు, వద్దు అనుకోవడం తెలుసు. ఇది చాలా గొప్ప విషయం. తను చాలా గొప్ప పెర్ఫార్మర్ అవుతుంది. శుద్ధి అయోధ్య పాత్రలో అద్భుతంగా నటించింది. ఈ సినిమా ఓపెన్ సీక్వెన్స్ మిస్ అవ్వొద్దు. సినిమా అంతా రివర్స్‌లో వెళ్తుంది. అందుకే ఓపెనింగ్ సీక్వెన్స్ ఎవరు మిస్ అవ్వద్దు అని కోరుతున్నాను. చాలా మంది కమర్షియల్ సినిమా తీయొచ్చు కదా అంటున్నారు. పెన్ ఓ పదినిమిషాలు పక్కన పెట్టి ఈ ప్రేమ, మనసుకు సంబంధించిన విషయాలు ఎందుకని ఆలోచిస్తే ఎలా ఉంటుందో వారణాసిలో ఫైట్ చూస్తారు. ఇంత బలంగా చెప్పడానికి కారణం ఆలోచన, టీం వర్క్. కమర్షియల్ సినిమా తీయలేక కాదు తీయాలని లేక. నాకు ఆడియన్స్‌పై ఎప్పుడూ నమ్మకం వుంది. తప్పకుండా ఈ ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారు. సినిమా చూసిన తర్వాత ప్రేమ తత్వం బోధపడుతుంది. ప్రేక్షకుడిగా థియేటర్‌కి వెళ్ళిన ప్రేక్షకులు ప్రేమికులిగా తిరిగివస్తారు. జూన్ 20న తప్పకుండా సినిమా థియేటర్స్‌లో చూడాలని కోరుతున్నాను అన్నారు. హీరోయిన్ అనంతిక మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. అయోధ్య లాంటి గొప్ప పాత్రలో నన్ను నమ్మిన ఫణింద్రకి ధన్యవాదాలు. ఇప్పటి వరకు నాలుగైదు సినిమాలు చేశాను. కానీ ఇలాంటి ఎక్స్పీరియన్స్ నా జీవితంలో ఎప్పుడూ లేదు. ఇదంతా ఒక డ్రీమ్ లాగా ఉంది. శుద్ధి లాంటి స్ట్రాంగ్ క్యారెక్టర్ చేస్తానని అని ఎప్పుడూ అనుకోలేదు. ఫణి వల్లే సాధ్యమైయింది. యాక్షన్ ఎమోషన్ లవ్ అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా ఇది. అయోధ్య పాత్రకు చాలా డీప్‌గా కనెక్ట్‌అయ్యాను. ఆడియన్స్ కూడా అలా డీప్‌గా కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను. చాలా స్పెషల్ మూవీ ఇది. మైత్రి లాంటి బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్‌లో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఎంతోమంది హీరోయిన్స్ ఉన్నప్పటికీ ఈ క్యారెక్టర్‌లో నన్ను బిలీవ్‌చేసిన మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. మీ జర్నీలో చాలా సపోర్ట్ చేశారు. విశ్వ చాలా విజువల్స్ ఇచ్చారు. ప్రతి ఫ్రేం ఒక పెయింటింగ్ లాగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.



# 'కుబేర' లాంటి కథ చెప్పడం ఆనందంగా ఉంది

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర, పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లోవున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి శీజుదిలిలిశ్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శేఖర్ కమ్ముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కుబేర తీయడానికి మోటివేషన్ ఏమిటి?** మోటివేషన్ అంటూ ఏం లేదు కానీ ఇది ఒక ఇంట్రెస్టింగ్ లైన్ అనిపించింది. ఒక సూపర్ రిచ్ ప్రపంచం, ఇంకొకటి అట్టడుగున ఉండే ప్రపంచం.. బిలినియర్ వర్సెస్ బెగ్గర్.. అది ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. నిజానికి ఇది కథగా చెప్పడం చాలా కష్టం. చాలా పెద్ద పాయింట్. అది మెల్లగా ఇవాల్వ్ అయిన ఒక ఎమోషనల్ థ్రిల్లర్ తయారయింది. అక్కడ నుంచి డెవలప్ చేయడం జరిగింది. ఈమధ్యకాలంలో చాలా సినిమాలు కథలు వస్తున్నాయి కానీ ఇలాంటి ఒక కథ నేను చెప్పినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కథ డెఫినెట్‌గా చెప్పబడాలి. ఈ కథ అవేర్నెస్‌ని తీసుకొస్తుంది. మంచి థ్రిల్లింగ్ పాయింట్.

**ఈ కథకు నాగర్జున గారే కావాలి మీరు పట్టుపట్టారని తెలిసింది?** కొన్ని షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ నాగార్జున చేస్తే బాగుంటుంది. ఈ క్యారెక్టర్‌కి ఆయన పర్ఫెక్ట్ యాప్ట్. ఆయనని స్క్రీన్ మీద చూసినప్పుడు ఒక వావ్ ఫ్యాక్టర్ ఉంటుంది. అయితే ఇందులో ఆయన్ని ఒక వేరే విధమైన యాక్టింగ్, మేనేజర్స్‌తో క్యారెక్టర్‌కి తగ్గట్టుగా చూపించడం జరిగింది.

**కుబేర పాత్ర కోసం ధనుష్‌ని ఎంపిక చేయడానికి కారణం?** ఈ క్యారెక్టర్‌ని ఆయన తప్పితే ఎవరూ చేయలేరు. సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ ఇదే మాట చెబుతారు. అంతా అద్భుతంగా పెర్ఫాం చేశారు. అవుట్ స్టాండింగ్ పర్ఫామెన్స్ అనేది చిన్న మాట. ఆ క్యారెక్టర్‌లో ఇంకా ఎవరిని ఊహించలేరు.



డైరెక్టర్ శేఖర్ కమ్ముల



19-6pg10.qxd OK:19-6pg10.qxd 1/1/02 6:23 AM Page 1



## ఫీఫా క్లబ్ వరల్డ్ కప్‌లో రివర్ ప్లేట్ విజయం



**న్యూఢిల్లీ:** ఫీఫా క్లబ్ ప్రపంచ కప్‌లో రివర్ ప్లేట్ 3-1 తేడాతో టోర్నమెంట్‌ను విజయంతో ప్రారంభించింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఆతిథ్యం ఇచ్చిన ఫిఫా క్లబ్ ప్రపంచ కప్-2025లో భాగంగా బుధవారం అర్జెంటీనా ప్రతినిధి రివర్ ప్లేట్ మరియు జపాన్ జట్టు ఉరావా రెడ్ డైమండ్స్ సియాటిల్‌లోని లుమెన్ ఫీల్డ్‌లో ఒకదానికొకటి తలపడ్డాయి. 12వ నిమిషంలో ఫకుండో కొలిడియో గోల్ చేయడంతో రివర్ ప్లేట్ 1-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. ఈ ఫలితంతో మొదటి అర్ధభాగం ముగియగా, 48వ నిమిషంలో, ఉరావా రెడ్ డిఫెన్స్‌లో జరిగిన పెద్ద తప్పిదానికి సద్వినియోగం చేసుకున్న సెబాస్టియన్ డ్రూస్సీ, తన తలతో బంతిని నెట్‌లోకి పంపి, తేడాను 2కి పెంచాడు. మ్యాచ్ 58వ నిమిషంలో, యుసుకే మాట్సువో పెనాల్టీ గోల్‌తో స్కోరును 21కి తీసుకువచ్చాడు. 73వ నిమిషంలో, మార్కోస్ అకునా ఉపయోగించిన కార్నర్ కిక్‌లో, మాక్సిమిలియానో మెజా హెడర్‌తో నెట్‌ను కొట్టి అర్జెంటీనా జట్టుకు మళ్లీ 2విభిన్న ఆధిక్యాన్ని అందించాడు. మిగిలిన నిమిషాల్లో ఇతర గోల్స్ లేనప్పటికీ, రివర్ ప్లేట్ 3 పాయింట్లతో టోర్నమెంట్‌ను ప్రారంభించింది.

## మహిళల టి20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల

### 2026 జూన్ 14న భారత్, పాక్ మధ్య హైటెన్షన్ మ్యాచ్



**న్యూఢిల్లీ:** మహిళల టి20 ప్రపంచకప్-2026 షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు దీనికి సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంగ్లండ్ వేదికగా 2026 జూన్ 12వ తేదీన ఈ టోర్నమెంట్ ప్రారంభంకానుంది. తొలిసారిగా ఈ టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్‌లతో పాటు గ్లోబల్ క్వాలిఫయర్స్ ఫలితాల ఆధారంగా మరో నాలుగు జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తాయి. జూన్ 12వ తేదీన తొలి మ్యాచ్ ఆతిథ్య ఇంగ్లండ్, శ్రీలంక మధ్య జరగనుంది. టోర్నమెంట్‌లో గ్రూప్1లో ఇండియా, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, పాకిస్థాన్ ఉన్నాయి. గ్లోబల్ క్వాలిఫయర్‌లో అర్హత సాధించిన జట్లు ఈ గ్రూప్‌లో చోటు దక్కించుకుంటాయి. లీగ్ దశలో జూన్ 14 నుంచి 28 వరకూ ఇండియా ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో తొలి మ్యాచ్‌లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇక టోర్నమెంట్ సెమీఫైనల్స్ జూన్ 30, జూలై 2 తేదీల్లో ఓవెల్ వేదికగా జరుగుతాయి. లార్డ్స్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. టి20 ప్రపంచకప్ 2026లో ఇండియా షెడ్యూల్ చూస్తే జూన్ 14న ఇండియా వర్సెస్ పాకిస్థాన్, 17న ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, 21న ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా, 25న ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, 28న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లు ఉన్నాయి.

## ఆసియా కప్: ఫైనల్స్‌కు భారత్ ఆర్చర్లు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2026లో పురుషుల మరియు మహిళల ఫైనల్స్‌కు భారత కాంపౌండ్ ఆర్చర్లు దూసుకుపోయారు. ఆసియా కప్ లెగ్ 2లో భారత జూనియర్ కాంపౌండ్ ఆర్చరీ జట్టు తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడం కొనసాగిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఈవెంట్‌లో యువ భారత ఆర్చర్ల నైపుణ్యం, స్థిరత్వం మరియు రికార్డు స్థాయి ప్రదర్శనలు కనిపించాయి. కుశాల్ దలాల్ పురుషుల ఫైనల్లోకి దూసుకెళ్లాడు. సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌కు చెందిన హిము బచ్చర్‌పై 147-143 తేడాతో విజయం సాధించి టాప్ సీడ్ కుశాల్ దలాల్ పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్‌లో స్థానం సంపాదించాడు. ఈ రౌండ్లలో అతని స్థిరమైన షూటింగ్ ఇప్పటికే పురుషుల విభాగంలో







భారత్‌కు కనీసం రజత పతకాన్ని ఖాయం చేసింది. మరో సెమీఫైనల్‌లో, 10వ సీడ్‌గా ఎలిమినేషన్ రౌండ్లలోకి ప్రవేశించిన భారత్‌కే చెందిన సచిన్ చెచీ, ఆస్ట్రేలియాకు చెందిన జాషువా మాచన్ చేతిలో ఓడిపోయాడు. చెచీ ఇప్పుడు కాంస్య పతకం కోసం బంగ్లాదేశ్‌కు చెందిన బచ్చర్‌తో పోటీ పడనున్నాడు. ఇక మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో ఆల్ ఇండియన్ ఫైనల్ మహిళల కాంపౌండ్ ఆర్చరీలో భారత్ యొక్క బలమైన స్థానం షణ్ముఖి బుద్దే మరియు తేజల్ సాల్వే ఫైనల్‌కు చేరుకుని, ఈ విభాగంలో భారతదేశానికి స్వర్ణం మరియు రజతం రెండూ లభించేలా చేశారు. 706 అర్హత స్కోరుతో టాప్ సీడ్ షణ్ముఖి, సెమీఫైనల్లో ఇండోనేషియాకు చెందిన యురికె నినా బోనిటా పెరీరాను 145-139 తేడాతో ఓడించింది. అలాగే క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 700 పాయింట్లు సాధించిన రెండవ సీడ్ తేజల్ సాల్వే, మలేషియాకు చెందిన ఫాతిన్ నూర్ఫతేహా మట్ సల్లెహ్‌ను 147-142 తేడాతో ఓడించి ఫైనల్ లైనప్‌ను పూర్తి చేశాడు. ఈటోర్నమెంట్ ప్రారంభంలో, భారత జట్టు జూనియర్ కాంపౌండ్ విభాగంలో రెండు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టింది. షణ్ముఖి, తేజల్ మరియు తనిష్క తోకల్‌లతో కూడిన మహిళల కాంపౌండ్ జట్టు మొత్తం 2101 పాయింట్లతో కొత్త ప్రపంచ రికార్డును నమోదు చేసింది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో, కుశాల్, షణ్ముఖి అర్హతలో 1420 పాయింట్లతో మరో ప్రపంచ రికార్డును సృష్టించడం ద్వారా భారత్ కీర్తికి జోడించారు.



ఆట

## ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో.. భారత్ స్టార్లకు రికార్డుల ఛాన్స్

### శుభ్‌మన్ కెప్టెన్సీపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. తొలి టెస్టు మ్యాచ్ 20 నుంచి 24 వరకు లీడ్స్‌లో జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇంగ్లాండ్ చేరుకున్న టీమ్‌ఇండియా ఆటగాళ్లు ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన తరువాత భారత జట్టు ఆడనున్న తొలి సిరీస్ ఇదే. ఈ క్రమంలో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు ఎలా రాణిస్తుందోనన్న అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, సిరాజ్‌లు పలు రికార్డులు అందుకునే అవకాశం ఉంది. టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్టుల్లో 2వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు మరో 107 పరుగులు అవసరం. ఇప్పటి వరకు గిల్ 32 మ్యాచ్‌ల్లో 35.05 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఇంగ్లాండ్‌లో గిల్ రికార్డు ఏమంత గొప్పగా లేదు. 6 ఇన్నింగ్స్‌ల్లో 88 పరుగులు మాత్రమే చేశాడు. ఇక టీమ్‌ఇండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ టెస్టుల్లో 2వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు మరో 202 పరుగులు అవసరం. ఇప్పటి వరకు యశస్వి 19 టెస్టుల్లో 52.88 సగటుతో 1798 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు శతకాలు, 10 అర్ధశతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో 9వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు కేఎల్ రాహుల్ దగ్గరగా ఉన్నాడు. ఇప్పటి వరకు రాహుల్ 215 మ్యాచ్‌ల్లో 8565 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీమ్‌ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ టెస్టుల్లో 3వేల పరుగులు పూర్తి చేసేందుకు మరో 52 పరుగులు అవసరం. ఇప్పటి వరకు పంత్ 47 టెస్టుల్లో 42.1 సగటుతో 2948 పరుగులు చేశాడు. ఇందులో 6 శతకాలు, 15 అర్ధశతకాలు ఉన్నాయి. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఓ ప్రత్యేక మైలురాయిని చేరుకోవాలని చూస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 7వేల పరుగుల మైలురాయిని చేరుకునేందుకు జడేజాకు ఇంకా 309 పరుగులు అవసరం. అలాగే పేసర్ సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల క్లబ్‌లో చేరేందుకు కేవలం 15 వికెట్ల దూరంలో ఉన్నాడు. వీరంతా రాణిస్తే ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అవార్డుల పంట పండించే ఛాన్స్ కలుగుతుంది.

## మహిళల వన్ డే సిరీస్ దక్షిణాఫ్రికాదే

### వెస్టిండీస్‌పై 166 పరుగుల భారీ విజయం

**న్యూఢిల్లీ:** మహిళల వన్ డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బార్బడోస్‌లోని కేవ్ హిల్‌లో నిర్ణయాత్మక మ్యాచ్‌లో వర్ష ప్రభావంతో దక్షిణాఫ్రికా మహిళలు వెస్టిండీస్ మహిళలపై డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 166 పరుగుల భారీ విజయాన్ని సాధించి సిరీస్‌ను గెలుచుకుంది. బుధవారం టాస్ ఓడి దక్షిణాఫ్రికాను బ్యాటింగ్‌కు ఆహ్వానించి ంది. కానీ లారా వోల్వార్డ్ మరియు టాజ్మిన్ బ్రిట్స్ మధ్య మొదటి వికెట్‌కు 184 పరుగుల ఆధిపత్య భాగస్వామ్యంతో పరిస్థితిని తలకిందులు చేశారు. జైదా జేమ్స్‌పై బౌండరీలు సాధించి, జానిలియా గ్లాస్గో బౌలింగ్‌లో ఒక సిక్స్ మరియు ఫోర్ బాదిన బ్రిట్స్ జట్టు ఈ చొరవను ఆరంభంలోనే అందిపుచ్చుకుంది.




బ్రిట్స్, వోల్వార్డ్ అర్ధ సెంచరీలు చేశారు. ఇద్దరూ కలిసి 100 పరుగుల భాగస్వామ్యాన్ని 13వ ఓవర్‌కు పెంచారు. బ్రిట్స్ 89 బంతుల్లో సెంచరీతో రాణించి, 91 బంతుల్లో 101 పరుగుల వద్ద అఫీ ఫ్లెచర్ చేతిలో, వోల్వార్డ్ 75 పరుగుల వద్ద ఔటయ్యారు. ఫ్లెచర్ కూడా 53 పరుగులకు 3 వికెట్లు పడగొట్టింది. దక్షిణాఫ్రికా తడబడినప్పుడు ఇన్నింగ్స్ మధ్యలో 200 పరుగులకే 1 వికెట్ నష్టానికి 6 వికెట్లకు 264 పరుగులు చేసినప్పటికీ, మారి జాన్ కాప్ దానిని సమర్థంగా ఎదుర్కొంది. ఆమె అజేయంగా 34 పరుగులు చేయడం తో దక్షిణాఫ్రికా 45.5 ఓవర్లలో 6 వికెట్లకు 278 పరుగుల వద్ద నిలిచింది, వర్షంతో ఇన్నింగ్స్‌ను ముందుగానే ముగించింది. డిఎల్ఎస్ ప్రకారం 288 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్టిండీస్ జట్టు కష్టాల్లో పడింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ హేలీ మాథ్యూస్ 8 పరుగులకే ఔటైంది. మసాబాట క్లాస్ తొలి దశలోనే బౌలింగ్ ప్రారంభించి మొదటి రెండు ఓవర్లలోనే మూడు వికెట్లు పడగొట్టింది, దానికి నోన్కులులెకో మ్లాబా మరో రెండు వికెట్లు జోడించడంతో వెస్టిండీస్ 6 వికెట్లకు 40 పరుగులు చేసింది. ఏడో వికెట్‌కు 65 పరుగులు అందించిన ఆలియా అల్లీన్ (34) మరియు జహ్జారా క్లాక్సన్ కొద్దిసేపు పోరాడారు. కానీ క్లాస్ అసోసియేషన్‌ను దెబ్బతీసి 21 పరుగులకు 4 వికెట్లు పడగొట్టింది. వెస్టిండీస్‌ను 27.5 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌట్ చేయడం ద్వారా సిరీస్ విజయాన్ని సాధించాడు.

## వాణిజ్యం


## అత్యంత సంపన్న కుటుంబాల్లో అంబానీయే టాప్!

**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోఅత్యంత ధనవంతులుగా అంబానీ కుటుంబం నిలిచింది. అంబానీ కుమారులు ఆకాష్, అనంత్ అంబానీలు ఒక్కొక్కరు రూ. 3.6లక్షల కోట్ల నికరవిలువతో భారతదేశంలో అత్యంత ధనవంతులుగా నిలిచారు. క్రిసిల్ సహకారంతో దేశంలోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న అత్యంత సంపన్నుల జాబితాను 360 వన్ వెల్త్ తయారు చేసింది. ఈ జాబితాలో అంబానీ కుటుంబమే అగ్రస్థానంలో నిలిచింది మన దేశంలో ఈ నివేదికలో 2,013 మంది భారతీయ సంపద సృష్టికర్తల గురించి వివరించారు. వీరి మొత్తం నికరవిలువ సుమారు రూ.100 లక్షల కోట్లుగా ఉంది. ఈ నివేదిక కనీసం రూ.5 బిలియన్ల నికర విలువ కలిగిన ధనవంతులను పరిగణలోకి తీసుకుంది. వీరిలో వ్యవస్థాపకులు, నిపుణులు, పెట్టుబడిదారులు, టాప్ కంపెనీల వారసులు ఉన్నారు. వీరి సగటు నికర విలువ రూ.14.2 బిలియన్లు. ట్రాక్ చేయబడిన సంపదలో భారతదేశంలోని టాప్50 వ్యాపార సంస్థలు 59శాతం వాటా కలిగి ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్ ప్రైజెస్ మాత్రమే 12 శాతం నియంత్రణలో ఉన్నాయి. ఈ అధ్యయనం ప్రకారం సమగ్ర జాబితాలో కనీసం రూ.500 కోట్ల నికర విలువ కలిగిన 2,013 మంది ధనవంతులు ఉన్నారు. వీరి సంపద దాదాపు రూ.100 లక్షల కోట్లుగా ఉందని వెల్త్ నివేదిక తెలిపింది. దేశంలో 161 మంది వ్యక్తులు రూ.10,000 కోట్లకు మించి ఆస్తులను కలిగి ఉండగా, 169 మంది వ్యక్తులు రూ.5,000 రూ.10,000 కోట్ల మధ్య సంపద కలిగి ఉన్నారని ఈ తాజా అధ్యయనం తెలిపింది. దేశంలోని తిరుగులేని ఆర్థిక కేంద్రంగా దేశ ఆర్థిక రాజధాని ముంబై అవతరించింది. ముంబైలో దేశంలోనే మొత్తం సంపదలో 40శాతం వాటాను కలిగి ఉంది. ఆర్థిక రాజధానిలో 577 మంది సంపద సృష్టికర్తలు ఉన్నారు. ముంబై తర్వాత న్యూఢిల్లీ, బెంగళూరు వరుసగా 17శాతం, 8శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. బ్యాంకింగ్, టెలికాం, విమానయాన రంగాలు సగటు వ్యక్తిగత సంపదలో అగ్రస్థానంలో ఉన్నాయి. ఇవి రూ.7,900 కోట్ల నుండి రూ.8,500 కోట్ల వరకు ఉన్నాయి. ఫార్మా స్యూటికల్స్ రంగం ముందంజలోఉంది. దీని తరువాత ఆర్థికపరమైన సేవలు, ఐటీ రంగం ఉన్నాయి. మహిళలు ముందంజలో ఉన్నారు.



## మెటా భారీ ఆఫర్లకు ఓపెన్‌ఏఐ గట్టి షాక్ !

**వాషింగ్టన్, జూన్ 18:** ప్రముఖ టెక్ సంస్థ మెటాపై ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్‌ఆల్ట్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ సంస్థలోని ఏఐ నిపుణులను ఆకర్షించేందుకు మెటా భారీ ఆఫర్లు ప్రకటించిందన్నారు. అత్యధిక వార్షిక ప్యాకేజీతో పాటు, 100 మిలియన్ డాలర్ల వరకు సైన్‌ఆన్ బోనస్‌లను ఆశజూపినట్లు తెలిపారు. తాజాగా తన సోదరుడు జాక్ ఆల్ట్‌మన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెటా తమను పోటీదారుగా భావిస్తోందని శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. అందుకే నిపుణులైన ఇంజినీర్లను ఆకర్షించడానికి 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ.864 కోట్లు) ఇచ్చేందుకు సిద్ధమైందని వెల్లడించారు. అయితే తమ సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు అందిస్తోందని తెలిపారు. దీంతో ఒక్క ఉద్యోగి కూడా మెటా ఆఫర్‌ను స్వీకరించలేదని వివరించారు. భారీ వేతనంతో ఉద్యోగులను ఆకర్షించే మెటా వ్యూహం దీర్ఘకాలికంగా కొనసాగలేదని, డబ్బు మాత్రమే ఏఐ రేసులో విజయాన్ని తెచ్చిపెట్టదన్నారు. మెటా తన ఏఐ లక్ష్యాలను సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇటీవల స్కేల్



ఏఐ మాజీ సీఈఓ అలెగ్జాండర్ వాంగ్ నేతృత్వంలో సూపర్ ఇంటెలిజెన్స్ బృందాన్ని ఏర్పాటు చేసింది. అంతే కాదు ఏఐ కోసం 14 బిలియన్ డాలర్లపైగా పెట్టుబడి పెట్టింది. మరోవైపు.. ఓపెన్‌ఏఐ, గూగుల్‌డీప్‌మైండ్ నుంచి ప్రతిభావంతుల్ని ఆకర్షించేందుకు మెటా అత్యధిక వేతన ఆఫర్లను అందిస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

## 'ఇవి' కారు వాడే వారికి అలర్ట్..

**ముంబై, జూన్ 18:** ఎండలు అధికంగా ఉన్న సమయంలో మీ ఎలక్ట్రిక్ కారును ఫుల్ కండిషన్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా బ్యాటరీ సామర్థ్యం తగ్గే అవకాశం ఉంది. వేసవిలో 'ఇవి' పరిధిని పెంచడానికి నిపుణులు చెప్పే సులభమైన చిట్కాల గురించి మరిన్ని విషయాలను తెలుసుకుందాం. వేసవిలో ఏసీ వాడడం వల్ల బ్యాటరీ వినియోగం పెరుగుతుంది. దూరం ఆదా చేయడానికి, కారును నీడలో పార్క్ చేసి, కారు ఛార్జింగ్‌లో ఉన్నప్పుడు ప్రీకూలింగ్ ఫీచర్‌ను ఉపయోగించండి. ఏసీను తక్కువ ఉష్ణోగ్రతకు సెట్ చేయాలి లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫ్యాన్‌ను మాత్రమే ఉపయోగించాలి. ఎండలు అధికంగా ఉంటే టైర్ ప్రెజర్ పెరుగుతుంది. ఇది రోలింగ్ నిరోధకతను ప్రభావితం చేస్తుంది. కాబట్టి మీ కారు కంపెనీ సిఫార్సు చేసిన విధంగా టైర్ ప్రెజర్ ఉందని నిర్ధారించుకోవాలి. సరైన టైర్ ప్రెజర్ మైలేజ్‌ను 5 నుండి 10 శాతం పెంచుతుంది. స్పీడ్ డ్రైవింగ్, ఆకస్మిక బ్రేకింగ్ బ్యాటరీని డ్రెయిన్ చేస్తాయి. కాబట్టి కారు వేగాన్ని స్థిరంగా ఉంచాలి. అలాగే పునరుత్పత్తి బ్రేకింగ్‌ను గరిష్టంగా ఉపయోగించుకోవాలి. ఇది బ్యాటరీకి కొంత శక్తిని తిరిగి ఇస్తుంది. క్రూయిజ్ కంట్రోల్‌ని ఉపయోగించడం వల్ల కూడా పరిధి మెరుగుపడుతుంది. బ్యాటరీ టెంపరేచర్ అధిక ఉష్ణోగ్రతలు బ్యాటరీ జీవితకాలం, పరిధిని తగ్గిస్తాయి. కాబట్టి మీ కారు నీడలో లేదా గ్యారేజీలో పార్క్ చేయడం మంచిది.



వాహనంలో బ్యాటరీ థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఉంటే దానిని యాక్టివ్‌గా ఉంచాలి. ఛార్జింగ్ సమయంలో బ్యాటరీని 80కి పరిమితం చేయండి. ఎందుకంటే పూర్తిగా ఛార్జ్ చేయడం వల్ల వచ్చే వేడి బ్యాటరీపై ఒత్తిడి పెంచుతుంది. పైకప్పు రాక్‌లు లేదా అదనపు సామగ్రి గాలి నిరోధకతను పెంచుతాయి. ఇలా జరగడం వల్ల మైలేజ్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. వాహనం నుంచి అనవసరమైన బరువును తొలగించడంతో పాటు ఏరోడైనమిక్స్‌ను మెరుగుపరచడం ద్వారా ఈవీ పరిధిని పెంచవచ్చు. వేసవిలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నప్పుడు రాత్రిపూట లేదా తెల్లవారుజామున ఛార్జ్ చేయాలి. బ్యాటరీ వేడెక్కుతుంది కాబట్టి ఫాస్ట్ ఛార్జింగ్‌ను తక్కువగా ఉపయోగించండి. మీ ట్రిప్‌ను ప్లాన్ చేసుకునే ముందు ఛార్జింగ్ స్టేషన్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవాలని సూచిస్తున్నారు.

## కొత్త ఫాస్టాగ్ వార్షిక పాస్ తెచ్చిన కేంద్రం

**న్యూఢిల్లీ, జూన్ 18:** జాతీయ రహదారులపై ప్రయాణం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకొచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15 నుంచి ఈ యాన్యువల్ పాస్ అందుబాటులోకి రానుంది. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతుందని పేర్కొన్నారు. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ వాహనాలకు ఇది వర్తిస్తుందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై ఇది పనిచేస్తుందని నితిన్ గడ్కరీ తెలిపారు. దీని యాక్టివేషన్ కోసం త్వరలోనే ఓ లింక్‌ను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాజ్‌మార్గ్ యాప్‌లో ఈ లింక్ అందుబాటులోకి వస్తుందన్నారు. వార్షిక పాస్ తీసుకురావాలన్న



ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ పాస్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని, వివాదాలు తగ్గించేందుకు ఇది ఉపకరిస్తుందని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఫైనాన్షియల్, ఆటో స్టాక్స్ రాణించడం సూచీలకు కొంతమేర కలిసొచ్చింది. మరోవైపు అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం వెలువనుండడంతో మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. రూపాయి మారకం విలువ బంగారం ధర సెన్సెక్స్ ఉదయం 81,314.62 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,583.30) నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చినప్పటికీ ఎంతో సేపు నిలవలేదు. ఇంట్రాడేలో 81,237.01 81,858.97 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 138 పాయింట్ల నష్టంతో 81,444.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 41 పాయింట్లు కోల్పోయి 24,812.05 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.48గా ఉంది. టీసీఎస్, అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3397 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయం వెలువడనుంది. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల విషయంలో స్పష్టత కోసం ఇన్వెస్టర్లు వేచి చూస్తున్నారు. ఫలితంగా కమోడిటీ మార్కెట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో తక్కువ ట్రేడింగ్ కనిపించింది. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, అంత



ర్జాతీయ వడ్డీ రేట్లు, రూపాయి బలహీనత వంటి అంశాలు దగ్గరగా గమనించాల్సిన అంశాలు. ఇన్వెస్టర్లు తక్కువ మౌలికత కలిగిన స్టాక్స్‌కు దూరంగా ఉండడం మంచిదని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## 16శాతం తగ్గిన రత్నాభరణాల ఎగుమతులు

**ముంబై, జూన్ 18:** మనదేశం నుంచి రత్నాభరనాల ఎగుమతులు ఈ యేడాది మే నెలలో 2,263.42 మిలియన్ డాలర్ల అంటే రూ.19,260.81 కోట్లకు పరిమితమయ్యాయని రత్నాభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి వెల్లడించింది. గతేడాది ఇదే నెలలో ఎగుమతులు 2688.38 మిలియన్ల అంటే రూ.22,414.02 కోట్లతో పోలిస్తే 15.81శాతం పడిపోయాయి. ఇదే నెలలో మన దేశంలోకి రూ.14,393.12 కోట్ల విలువైన రత్నాభరణాలు దిగుమతి అయ్యాయి. గతేడాది ఇదే నెలలో వచ్చిన రూ.16,184.80 కోట్ల కంటే 12.96 శాతం తగ్గాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్ కారణంగా అంతర్జాతీయ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చితి వల్ల డిమాండ్ బలహీనపడిందని, దీనికి తోడు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరింత ఒత్తిడిని



పెంచాయని కూడా అభిప్రాయపడింది. సమీక్షించిన నెలలో కట్ అండ్ పాలిషన వజ్రాల ఎగుమతులు 35.49 శాతం పడిపోయాయి. ప్రధాన మార్కెట్లు అయిన అమెరికా, చైనాలలో డిమాండ్ తగ్గడంతో వీటి ఎగుమతుల విలువ రూ.12,272 కోట్ల నుంచి రూ.8,889.81 కోట్లకు తగ్గాయి. ఇదే నెలలో కట్ అండ్ పాలిషన చేసిన వజ్రాల దిగుమతులు 38.76శాతం పడిపోయాయి. ముడి వజ్రాల దిగుమతులు 5.46 శాతం తక్కువగా రూ.19,949.36 కోట్ల విలువైన దిగుమతులు జరిగాయి. అమెరికా, చైనా మార్కెట్ల ప్రభావంతో పాటు ధరలు తగ్గిపోవడం, సరఫరా దెబ్బతినడం వంటి అంశాలు వ్యాపారులకు ఇబ్బందిగా పరిణమించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.